**ఇంటర్‌నెట్‌లో 'ఇంద్రప్రభ'**

www.indraprabha.com

వెబ్‌సైట్ ద్వారా చూడవచ్చు. ఆన్‌లైన్ ద్వారా ప్రకటనలను ఇచ్చేందుకు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్ 73864 93385

email :indraprabhaknr@gmail.com

నవతరం తెలుగు దినపత్రిక

# ఇంద్రప్రభ

నిజం మా ఆయుధం



**విలేకరులు కావలెను**

ఇంద్రప్రభ దినపత్రిక తెలుగు రాష్ట్రాలల్లో, జిల్లాల్లో, మండలాల వారిగా, విలేకరులు కావలెను. ఆసక్తి గల అభ్యర్థులు, తెలుగు భాషా పరిజ్ఞానం కల్గి ఉండి, సామాజిక పరిసర ప్రాంతాలపై అవగాహన కల్గి ఉండి వాక్‌చాతుర్యం గల అభ్యర్థులకు విలేకరులుగా పనిచేయుటకు అవకాశం కల్పిస్తున్నాం

ఎడిటర్: బోనాల తిరుమల్ 73864 93385



: Published at karimnagar, Circulated in: Telangana    బుధవారం 29-04-2026 సంపుటి : 15, సంచిక :305    పేజీలు. 8, వెల రూ. 3


## భట్టి శిబిరంలో
# ఊహించని ఘటనలు..!!

తెలంగాణ ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వ్యక్తిగత మరియు రాజకీయ వర్గాల్లో వరుస విషాదాలు తీవ్ర దిగ్భ్రాంతిని కలిగిస్తున్నాయి. అత్యంత నమ్మకస్తులు, వెన్నంటి ఉండే కీలక నేతలు ఒకరి తర్వాత ఒకరు తనువు చాలించడంతో భట్టి శిబిరంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు అత్యంత సన్నిహితంగా ఉంటూ, ఆయన రాజకీయ ప్రస్థానంలో కీలక పాత్ర పోషించిన వ్యక్తులు వరుసగా కన్నుమూయడం ఆయన అనుచరులను కలిచివేస్తోంది. గతేడాది భట్టి వద్ద సుదీర్ఘకాలం పాటు పిఏ (గ్రాూ)గా పనిచేసిన తక్కెళ్లపల్లి శ్రీనివాస్ అకాల గుండెపోటుతో మరణించారు. ఆయన మరణం నుండి కోలుకోకముందే, భట్టికి కుడిభుజంలా ఉంటూ పార్టీ కార్యకలాపాల్లో చురుగ్గా పాల్గొనే ప్రముఖ నేత జావేద్ ఈ నెల 15న జరిగిన రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయారు. ఈ రెండు ఘటనలు భట్టి వ్యక్తిగత సిబ్బందిని మరియు అభిమానులను తీవ్ర ఆవేదనకు గురిచేశాయి.

తాజాగా భట్టి విక్రమార్క శిబిరంలో మరో ఊహించని విషాదం చోటుచేసుకుంది. ఆయన వద్ద చీఫ్ పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ (బ్రూాా)గా పనిచేస్తున్న మధుసూదన్ నిన్న గుండెపోటుతో హఠాన్మరణం చెందారు. నిన్నటి వరకు విధుల్లో చురుగ్గా ఉండి, అందరితో కలివిడిగా ఉండే మధుసూదన్ ఇలా అకస్మాత్తుగా మరణించడంతో తోటి సిబ్బంది దిగ్భ్రాంతికి లోనయ్యారు. మీడియా వ్యవహారాలను చక్కదిద్దడంలో మరియు ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో మధుసూదన్ కీలక పాత్ర పోషించేవారు. ఆయన మరణం భట్టి విక్రమార్కకు వ్యక్తిగతంగా తీరని లోటుగా మిగిలిపోయింది. శిబిరంలో మూగబోయిన సందడికేవలం ఏడాది కాలంలోనే ముగ్గురు అత్యంత నమ్మకస్తులైన వ్యక్తులు దూరం కావడంతో భట్టి విక్రమార్క అనుచర వర్గం శోకసంద్రంలో మునిగిపోయింది. శ్రీనివాస్, జావేద్, మరియు మధుసూదన్.. ఈ



ముగ్గురూ భట్టి విక్రమార్క ఆశయాల కోసం, ఆయన ఎదుగుదల కోసం అంకితభావంతో పనిచేసిన వారే. ముఖ్యంగా సంక్షోభ సమయాల్లో ఆయనకు వెన్నుదన్నుగా నిలిచిన ఇలాంటి కీలక వ్యక్తులు ఒకరి తర్వాత ఒకరు మరణించడం యాదృచ్ఛికమే అయినప్పటికీ, అది భట్టి శిబిరంలో పెను విషాదాన్ని నింపింది. ఈ విషాద వార్తలు తెలుసుకున్న పలువురు రాజకీయ ప్రముఖులు మృతుల కుటుంబాలకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నారు.

## వల్లంపల్లి గ్రామంలో సీసీటీవీ కెమెరాలను ప్రారంభించిన
### సిఐ లక్ష్మీనారాయణ




ఇంద్రప్రభ న్యూస్ ఏప్రిల్ 27 జగిత్యాల జిల్లా మేడిపల్లి మండలం వల్లంపల్లి గ్రామంలోని గ్రామ పంచాయతీ దగ్గర 8 సీసీటీవీ కెమెరాలను కోరుట్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కె.లక్ష్మీనారాయణ, ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు సీసీ కెమెరాల యొక్క ప్రాముఖ్యతను తెలుపుతూ సీసీటీవీ కెమెరాను అలసట లేని, విశ్రాంతి తీసుకొని పోలీస్ గా అభివర్ణించారు. సీసీ కెమెరాలు ఏర్పాటుకు సహకరించిన బెహరాన్ మిత్ర బృందాన్ని సిఐ ఆభినందిస్తూ, సీఐగా చార్జ్ తీసుకున్న తర్వాత మొదటి కార్యక్రమంగా వల్లంపల్లికి రావడం, సీసీటీవీ కెమెరాలు ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో భాగంగా అరైవ్ అలైవ్ ప్రోగ్రాం- రోడ్డు భద్రత నియమాలు, మత్తు పదార్థాల వినియోగం, సైబర్ నేరాలు మొదలైన వాటి గురించి వివరించడం జరిగింది. ఈకార్యక్రమంలో మేడిపల్లి మండల ఎస్సై శ్రీధర్ రెడ్డి, వల్లంపల్లి గ్రామ సర్పంచ్ భూమేష్, ఉప సర్పంచ్ రమ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రమేష్ రెడ్డి, మన ఊరు ఫౌండేషన్ చైర్మన్ వెల్మ నవీన్ రెడ్డి, గ్రామ పాలకవర్గం, పంచాయతీ కార్యదర్శి, జిపిఓ మహిళలు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఆదిలాబాద్ లో ఘనంగా మాజీ ఎంపీ
## సోయం బాపురావు జన్మదిన వేడుకలు.




ఆదిలాబాద్ - ఇంద్రప్రభ ప్రతినిధి : ఆదిలాబాద్లో ఘనంగా మాజీ ఎంపీ సోయం బాపురావు జన్మదిన వేడుకలు ఆయన స్వగృహంలో మంగళవారం రోజు జరుపుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ చైర్మన్ మల్లెపుల నర్సయ్య, మాజీ నెట్‌క్యాప్ డైరెక్టర్ చిలుకూరి భూమన్న, కాంగ్రెస్ మండల కన్వీనర్ జల్కే పాండురంగ్, సల్మాన్, చిలుకూరి నరేందర్ పలువురు కాంగ్రెస్ నాయకులు, సోయం బాపురావ్ మిత్రులు, శ్రేయోభిలాషులు,తదితరులు జన్మదిన వేడుకలకు హాజరై పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.శాలువాను కప్పి సత్కరించారు.అనంతరం కేక్ కట్ చేసి ఆనందాన్ని పంచుకున్నారు. నాయకులు ఆయనకు దీర్ఘాయుష్షును ఆ దేవుడు ప్రసాధించాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో సల్మాన్, చిలుకూరి నరేందర్ పాల్గొన్నారు.

## నూతన మీడియా అక్రిడిటేషన్ కమిటీసభ్యులతో....
### సమావేశమైన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్




రాజన్నసిరిసిల్ల జిల్లా, ఏప్రిల్ 28,ఇంద్రప్రభ : నూతన మీడియా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులతో...జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సోమవారం రోజున సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన డిస్ట్రిక్ట్ మీడియా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులకు జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. అర్హులైన వారికి అక్రిడిటేషన్ కార్డులు జారీ చేయాలని, 252 జీఓ కు అనుగుణంగా నియమ, నిబంధనలు పాటించాలని ఆదేశాలు జారీ చేశారు.మీడియా ప్రతినిధులు ప్రజలకు ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల సమాచారం సరిగ్గా చేరవేయడంలో కీలక పాత్ర పోషిస్తారని తెలిపారు.అక్రిడిటేషన్ ప్రక్రియ సజావుగా జరిగేలా చూడాలని నియమ నిబంధనలు పాటించాలని, ఎప్పటికప్పుడు కమిటీ సభ్యులతో అన్ని విషయాలు చర్చించి, ముందుకు వెళ్లాలని సూచించారు. అనంతరం కమిటీ సభ్యులు జిల్లా కలెక్టర్ కు శాలువా కప్పి, పుష్పగుచ్ఛంతో ఘనంగా సన్మానించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, డీపీఆర్ఓ ఏడుకొండలు, సీపీఓ శ్రీనివాసాచారి, డిస్ట్రిక్ట్ మీడియా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు... దండి సంతోష్ కుమార్, సయ్యద్ లాయక్ పాషా, హింగే శ్రీనివాస్, టీవీ నారాయణ, సయ్యద్ ఆసిఫ్ అలీ సదత్, దాసరి దేవేందర్, కాంబోజు ముత్తయ్య, ఏదుల తిరుపతి, మ్యాన శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# గింజ కటింగ్ లేకుండా కొనుగోలు
### జరిపే నియోజకవర్గం పెద్దపల్లి...

పెద్దపల్లి క్రైమ్ రిపోర్టర్,ఏప్రిల్ -28, ఇంద్రప్రభ దినపత్రిక .

**:అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు...రైతు సమస్యలపై రాజీ పడే ప్రసక్తి లేదు...**

**ప్రతి గింజ కొనుగోలు చేస్తాం...**


**కొనుగోలు జరిపిన వెంటనే ఖాతాలోకి డబ్బులు జమ...గౌరవ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు శ్రీ. చింతకుంట విజయ రమణారావు గారు...**

పెద్దపల్లి మండలంలోని బ్రాహ్మణపల్లి, రాగినేడు,కూరమపల్లి, అందుగులపల్లి, దేవునిపల్లి, రంగాపూర్, గౌరెడ్డిపేట,ముత్తారం, హన్మంతునిపేట, చీకురాయి మరియు సుల్తానాబాద్ మండలం, కట్నపల్లి గ్రామాల్లో మంగళవారం రోజున సింగిల్ విండో ఛ నాూజూూ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు సెంటర్లను ప్రారంభించిన గౌరవ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ పెద్దపల్లి శాసనసభ్యులు శ్రీ.చింతకుంట విజయరమణ రావు గారు...పెద్దపల్లి మండలం,రంగాపల్లి గ్రామంలో 30 మంది అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాలను స్థానిక నాయకులతో కలిసి అందజేసిన గౌరవ పెద్దపల్లి శాసనసభ్యులు శ్రీ. చింతకుంట విజయరమణ రావు గారు.. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే విజయరమణ రావు గారు మాట్లాడుతూ...గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రైతుల నుండి కటింగుల పేరిట కొనుగోలు సెంటర్లలో ధాన్యంను నిలువు దోపిడి చేశారని అన్నారు. ఆరుగాలం కష్టపడి రక్తాన్ని చెమటగా మార్చి రైతులు పండించిన పంటలను కటింగుల పేరిట బిఆర్ఎస్ పెద్దలు దోచుకు తిన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతు సమస్యల విషయంలో తాను ఏనాడు రాజీ పడేది లేదని ఆయన స్పష్టం చేశారు. ఈ విషయంలో రైతులకు కూడా సంపూర్ణ మైన నమ్మకం



విశ్వాసం తనపై ఉందన్నారు. పెద్దపల్లి నియోజకవర్గంలోని ప్రతి ఒక్క రైతు కూడా తనను రైతుబిడ్డగా చూడటం సంతోషంగా ఉందన్నారు. రైతుల విశ్వాసం పూర్తిగా చూరగొనడం తన అదృష్టమన్నారు. అయితే రైతు సమస్యలను పరిష్కరించడంలో తన కష్టాన్ని కూడా గుర్తించాలని ఆయన ప్రజలను కోరారు. కొనుగోళ్ల విషయంలో రైస్ మిల్లర్ నుండి ఎలాంటి సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకురావాలని కోరారు. సన్న వడ్లకు బోనస్ అందించిన చరిత్ర కాంగ్రెస్ ప్రభుత్వానికే

## పవిత్ర వనాలు -- ఆధ్యాత్మికతతో కూడిన
### జీవ వైవిధ్య పరిరక్షణపై జాతీయ వెబినార్ విజయవంతం




ఇంద్ర ప్రభ రాయికల్ ఏప్రిల్ 28 కరీంనగర్ లోని ఎస్.ఆర్.ఆర్ ప్రభుత్వ ఆర్ట్స్ ఒ సైన్స్ కళాశాల (స్వయం ప్రతిపత్తి), కరీంనగర్ వృక్ష శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో, ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళిక (100 రోజుల కార్యక్రమం) సందర్భంగా "పవిత్ర వనాలు (ఘుఏతీవం +తీశీజవం) -- గ్రీన్ శాంక్చురీస్: ఆధ్యాత్మిక మరియు జీవ వైవిధ్య పరిరక్షణ" అనే అంశంపై ఒక రోజు జాతీయ వెబినార్ ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ ప్రొ. కె. రామకృష్ణ గారు ప్రధాన ప్యాట్రన్‌గా వ్యవహరించి, పవిత్ర వనాలు జీవ వైవిధ్య పరిరక్షణలో ముఖ్య పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. అలాగే, ప్రొ. టి. శ్రీలక్ష్మి, ప్రిన్సిపాల్, న్యూ గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ ఫర్ ఉమెన్, గోల్కొండ, హైదరాబాద్ మరియు ఉస్మానియా యూనివర్సిటీ ఈసీ సభ్యురాలు, సంప్రదాయాలు మరియు సంస్కృతి ద్వారా ప్రకృతి పరిరక్షణ సాధ్యమని వివరించారు. ఈ వెబినార్‌కు ముఖ్య వక్తగా హాజరైన డా. శంకర రావు ముదెడ్ల, సైంటిస్ట్--ఇ, బోటానికల్ సర్వే ఆఫ్ ఇండియా , డెక్కన్ రీజినల్ సెంటర్, హైదరాబాద్ గారు పవిత్ర వనాల ప్రాముఖ్యతను విశదీకరించారు. ఆయన ప్రసంగంలో ముఖ్యంగా:ఇటీవల బయోడైవర్సిటీ వెబ్‌సైట్లలో గుర్తించబడిన పవిత్ర వనాల సంఖ్య పెరుగుతున్న విషయం (50కి పైగా కొత్త నమోదు) గురించి వివరించారు.గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు ఈ వనాలను దేవతల నివాసంగా భావించి పవిత్రంగా కాపాడుతున్నారని చెప్పారు.

పవిత్ర వనాలు శతాబ్దాలుగా స్థానిక సమాజాలచే సాంప్రదాయ నిబంధనలు, నమ్మకాల ద్వారా రక్షించబడుతున్నాయని వివరించారు. భారత రాజ్యాంగం మరియు వన్యప్రాణి సంరక్షణ చట్టం (2002 సవరణ)లోని కమ్యూనిటీ రిజర్వ్ విధానం ద్వారా పవిత్ర వనాలకు చట్టపరమైన రక్షణ కల్పించవచ్చని వివరించారు. పవిత్ర వనాలకు సంబంధించిన పాటలు, ప్రధానమంత్రి మన్ కీ బాత్లో గిరిజన పవిత్ర వనాల ప్రస్తావనలు, అలాగే సమ్మక్క--సరలమ్మకు సంబంధించిన పవిత్ర మొక్కల ప్రాముఖ్యతను ఉదాహరణలతో వివరించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.కార్యక్రమానికి కన్వీనర్‌గా వ్యవహరించిన ప్రొ. తిరుకొవెల శ్రీనివాస్, హెడ్, వృక్ష శాస్త్ర విభాగం మరియు కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్, ఎస్.ఆర్.ఆర్ జీఏఎస్‌సీ, కరీంనగర్ గారు సమగ్ర ప్రణాళికతో కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఆర్గనైజింగ్ సెక్రటరీగా వ్యవహరించిన డా. పడాల తిరుపతి, అసిస్టెంట్ ప్రొఫెసర్, వృక్ష శాస్త్ర విభాగం గారు సమన్వయం చేసి కార్యక్రమాన్ని సజావుగా నిర్వహించారు.ఈ వెబినార్‌లో వివిధ కళాశాలల నుండి ఫ్యాకల్టీ సభ్యులు, రీసెర్చ్ స్కాలర్స్, యూజీ పీజీ విద్యార్థులు, మరియు డాక్టర్ రుక్మిణిదేవి, డాక్టర్ విజయ లక్ష్మి, డాక్టర్ ఆర్ రాధాకృష్ణ, డాక్టర్ మహమ్మద్ తాహెర్ హుస్సేన్, శ్రీమతి కే కళాజ్యోతి, డాక్టర్ బుంగ తిరుపతి, శ్రీమతి స్వరూప రాణి ఉత్సాహంగా చర్చల్లో పాల్గొన్నారు.మొత్తంగా, ఈ వెబినార్ పవిత్ర వనాల పరిరక్షణపై అవగాహన పెంపొందించడంలో, సంప్రదాయాలు మరియు శాస్త్రీయ దృక్పథం మధ్య సమన్వయం కల్పించడంలో తన లక్ష్యాలను విజయవంతంగా సాధించింది.



## సిరిసిల్ల కొత్త బస్టాండ్ లో..
## గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

రాజన్నసిరిసిల్ల జిల్లా, ఏప్రిల్ 28,ఇంద్రప్రభ : సిరిసిల్ల కొత్త బస్టాండ్ వద్ద మంగళవారం రోజు ఉదయం సుమారు 9 గంటల సమయంలో... ఒక గుర్తుతెలియని మగ వ్యక్తి మృతదేహం లభ్యమైంది. మృతుడు సుమారు 40 నుండి 45 ఏళ్ల వయస్సు కలిగి, 5.6 అడుగుల ఎత్తు, గుండ్రటి ముఖం మరియు చామనచాయ రంగులో ఉన్నాడు. మరణించిన వ్యక్తి ఎరుపు రంగు చొక్కా గ్రీన్ రంగు ప్యాంటు ధరించి ఉన్నాడు. అతని ఎడమ చేతిపై సుజాత అని, కుడి చేతిపై ఎస్.ఎస్ అని పచ్చబొట్లు ఉన్నాయి. మృతదేహాన్ని సిరిసిల్ల ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీలో భద్రపరిచారు. ఈ వ్యక్తికి సంబంధించిన ఆచూకీ తెలిసిన వారు ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ 8712656366 లేదా సబ్ ఇన్‌స్పెక్టర్ శ్రీకాంత్ 8712656368 నంబర్లకు సమాచారం అందించాలని పోలీసులు కోరారు.

# సంపాదకీయం

## అరుంధతీరాయ్ నోరు నొక్కే చర్యలు!

ప్రముఖ రచయిత్రి, బుకర్ ప్రైజ్ అవార్డు గ్రహీత అరుంధతీరాయ్ జర్మనీ వెళ్ళడానికి భారత ప్రభుత్వం అనుమతి నిరాకరించింది. జర్మనీలో ఈ నెల 15వ తేదీ నుంచి డిసెంబర్ 3వ తేదీ వరకు జరిగే 'మ్యూనిచ్ లిటరరీ ఫెస్టివల్' లో ఆమె పాల్గొనవలసి ఉంది. ఈ లిటరరీ ఫెస్టివల్‌లో తొలిరోజు అరుంధతీరాయ్ ప్రారంభోపన్యాసంతో పాటు, మర్నాడు జరిగే చర్చా గోష్ఠిలో ఆమె పాల్గొనవలసి ఉంది. పదమూడేళ్ళ క్రితం వచ్చిన ఫిర్యాదును ఆధారం చేసుకుని గత నెలలో అరుంధతీరాయ్‌పై కేసు నమోదు చేసి ఆమె విదేశీయానాన్ని కేంద్ర ప్రభుత్వం అడ్డుకుంది. బ్యాంకులకు లక్షల కోట్ల రూపాయలు ఎగవేసిన వారు విదేశాలకు పారిపోకుండా ఈ ప్రభుత్వం ఎందుకు అడ్డుకోలేకపోయిందనే ప్రశ్న ఈ సందర్భంగా ఉదయిస్తోంది. 'రిపోర్టర్స్ విథౌట్ బార్డర్స్ ప్రెస్ ఫ్రీడం' ఇండెక్స్‌లోని 180 దేశాల్లో భారత దేశం 161వ స్థానానికి చేరడం మన దేశంలో జర్నలిస్టులు, రచయితల భావ ప్రకటనా స్వేచ్ఛ ఏ స్థాయిలో ఉందో తెలియచేస్తోంది. అరుంధతీరాయ్‌పై పదమూడేళ్ళ నాటి ఫిర్యాదుననుసరించి ఇప్పుడే ఎందుకు కేసు పెట్టారు? అన్నది చర్చనీయాంశమైంది. కశ్మీర్ సమస్యపై అరుంధతీరాయ్ చేసిన ప్రసంగంపై అభ్యంతరం తెలుపుతూ సుషీల్ పండిట్ అనే కశ్మీరి పండిట్ 2010లో పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ ఫిర్యాదు చేసిన పదమూడేళ్ళ తరువాత ఇప్పుడు ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వినయ్ కుమార్ సక్సేనా ఇచ్చిన ఆదేశాల మేరకు గత నెలలో ఆమెపై కేసు నమోదైంది. 'అరుంధతీరాయ్ రెచ్చగొట్టే విధంగా ఉపన్యసించి, భిన్నవర్గాల మధ్య శత్రుభావాన్ని పెంచార'ని ఆమెపై 153ఎ, 153బి సెక్షన్ల కింద ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఈ కేసు రుజువైనట్టయితే గరిష్ఠంగా ఏడేళ్ళు శిక్షపడే అవకాశం ఉంది.

అరుంధతీరాయ్ కశ్మీర్‌పై మాట్లాడినందుకు 2010లో ప్రభుత్వం తొలిసారిగా ఆమెను అప్పుడే అరెస్టు చేసింది. పదమూడేళ్ళ క్రితం వచ్చిన ఫిర్యాదుపై ఆమెను విచారించాలన్న భారత ప్రభుత్వ నిర్ణయాన్ని ఈ ఏడాది జరిగిన ఫ్రాంక్‌ఫర్ట్ బుక్ పెయిర్‌లో ప్రముఖ రచయిత సల్మాన్ రష్దీ తీవ్ర స్థాయిలో విమర్శించారు. కశ్మీర్‌కు చెందిన సనాఇర్షాద్ మట్టూ అనే ఫోటో జర్నలిస్టు గత ఏడాది పులిట్జర్ అవార్డుకు ఎంపికైంది. కోవిడ్ 19 రెండవ దశలో ఆక్సిజన్ అందక, ఆస్పత్రులలో బెడ్లు లేక ప్రజలు ఎదుర్కొంటున్న తీవ్ర సమస్యలపై, కనీస సదుపాయాలందక అనేక మంది మృతి చెందడంపై అమిత్ దేవ్, అడ్‌సన్ అబిది, డానిష్ సిద్ధికితో కలిసి ఫోటో ఫీచర్ రంగంలో ఆమె చేసిన కృషికిగాను ఈ అవార్డుకు ఆమెను ఎంపిక చేశారు. ఈ అవార్డు తీసుకోవడానికి అమెరికా వెళ్ళడానికి సిద్ధమవగా న్యూఢిల్లీ ఎయిర్ పోర్టులో ఇమిగ్రేషన్ అధికారులు ఆమెను నిలిపివేశారు. ఏ కారణం చేత ఆమె విదేశాలకు వెళ్ళకుండా నిలిపివేస్తున్నదీ చెప్పకుండా ఆమె ఎయిర్‌లైన్ టికెట్టు పైన స్టాంప్ వేసేసి వెనక్కి పంపించేశారు. కోవిడ్ రెండవ దశలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వెలికితీసినందుకే ఈ అవార్డు అందుకోనీయకుండా ప్రభుత్వం అడ్డుకుందని స్పష్టమవుతోంది. భారత ప్రభుత్వ చర్యను తీవ్రంగా ఖండించిన ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ అనేక మంది కశ్మీరీ ప్రముఖులను కూడా విదేశాలకు వెళ్ళకుండా ఇలాగే అడ్డుకుందని ఆరోపించింది. అరుంధతీరాయ్ 1997లో రాసిన 'ద గాడ్ ఆఫ్ స్మాల్ థింగ్స్' అన్న నవలకు ప్రతిష్ఠాత్మకమైన బుకర్ ప్రైజ్ రావడంతో అంతర్జాతీయంగా ఆమెకు పేరు ప్రఖ్యాతులు వచ్చాయి.

ఈశాన్య ప్రాంతంలోని షిల్లాంగ్‌లో జన్మించిన అరుంధతీరాయ్ తల్లి కేరళకు చెందిన క్రిస్టియన్, తండ్రి బెంగాల్‌కు చెందిన హిందువు. వారిరువురూ విడిపోవడంతో తల్లితోపాటు ఆమె కేరళకు వచ్చేశారు. ఢిల్లీలో ఆర్కిటెక్చర్ చదివారు. సామాజిక, రాజకీయ అంశాలపై నిర్మొహమాటంగా తన అభిప్రాయాలను వ్యక్తం చేయడమే కాకుండా, అనేక రచనలు చేస్తున్నారు. అవి ప్రవాహంలా వచ్చి దేశవిదేశీ పాఠకులను విశేషంగా ఆకర్షిస్తున్నాయి. నర్మదా బచావ్ వంటి సామాజిక ఉద్యమంలో మేధాపట్కర్‌తో కలిసి పాల్గొన్నారు. ఆ ఉద్యమ సమయంలోనే మేధాపట్కర్ గుజరాత్‌లోని సబర్మతి ఆశ్రమం వద్ద వున్నప్పుడు బిజెపి నేత, ప్రస్తుత ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వినయ్ కుమార్ సక్సేనా ఆమెపై చేయి చేసుకున్నారని మేధాపట్కర్ ఆయనపై కేసు పెట్టారు. సక్సేనా హైకోర్టుకు కెళ్ళి ఆ కేసుపై స్టే తెచ్చుకున్నారు. సక్సేనా ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్‌గా నియమితులైనప్పుడు మేధాపట్కర్‌పై ఆయన చేసిన దాడి కేసు గురించి పలువురు ప్రస్తావించారు. మేధాపట్కర్‌తో కలిసి నర్మదా బచోవో ఆందోళనలోను, పత్రికా స్వేచ్ఛపై జరిగిన దాడులకు, అరెస్టులకు నిరసనగా చేపట్టిన ఆందోళనల్లోనూ, ముఖ్యంగా న్యూస్‌క్లిక్ ఎడిటర్ ప్రబీర్ పురకాయస్థ, దాని హెచ్‌ఆర్ డైరెక్టర్ చక్రవర్తిలను అరెస్టు చేసినప్పుడు, దానికి నిరసనగా చేపట్టిన ఆందోళనలోనూ పాలు పంచుకోవడం కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానికి, ఢిల్లీ లెఫ్టి నెంట్ గవర్నర్‌కు మింగుడుపడలేదు. న్యూస్‌క్లిక్‌పై దాడి చేసిన వారం రోజుల కల్లా అరుంధతీరాయ్‌పై కేసు నమోదైంది.

నరేంద్ర మోడీ నాయకత్వంలో కేంద్రంలో బిజెపి పాలన సాగుతున్న సమయంలోనే అనేక మంది వేల కోట్ల రూపాయలు బ్యాంకు రుణాలను ఎగవేసి విదేశాలకు పారిపోయారు. ఇలా పారిపోయిన ఎగవేతదారుల్లో నీరవ్ మోడీ, నీషల్ మోడీ, లలిత్ మోడీ, విజయ్ మాల్యా, మెహుల్ చోక్స్ తదితరులున్నారు. ఇలా 33 మంది ఎగవేతదారులు విదేశాల్లో తలదాచుకుంటున్నట్టు కేంద్ర ప్రభుత్వమే పార్లమెంటులో ప్రకటించింది. వీరిపైన సిబిఐ కేసులు నమోదు చేసింది. ఈ ఎగవేతదారుల్లో ఇరవై మంది ప్రధాని మోడీకి సన్నిహితులు. ఈ తొమ్మిదేళ్ళ బిజెపి పాలనలో ఎగవేత వల్ల బ్యాంకులకు పన్నెండున్నర లక్షల కోట్ల రూపాయలు నష్టం వాటిల్లినట్టు పార్లమెంటులో ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ స్వయంగా ప్రకటించారు.

బ్యాంకుల నుంచి ఒక్కొక్కరూ వందల, వేల కోట్ల రూపాయల రుణాలు తీసుకున్న ఈ ఎగవేతదారులు విదేశాలకు పారిపోతే, వారిపైన కేసులున్నా అడ్డుకోని ప్రభుత్వం, ఒక రచయిత్రిపైన కేసును చూపించి విదేశాలకు వెళ్ళకుండా అడ్డుకోవడమేమిటని, ఏ కేసు లేకున్నా ఒకఫోటో జర్నలిస్టు అవార్డు తీసుకోవడానికి అమెరికా వెళ్లకుండా అడ్డుకోవడమేమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఎగవేతదారుల్లో కొందరు అధికార పార్టీలో చేరిపోతే, వారిపైన వున్న కేసులు అంగుళం కూడా ముందుకు ఎందుకు కదలవో నిజంగానే అంతుపట్టని ప్రశ్న. జర్మనీలో జరుగుతున్న మ్యూనిచ్ లిటరరీ ఫెస్టివల్‌కు వెళ్ళకుండా అరుంధతీరాయ్‌ను అడ్డుకోగలిగిన కేంద్ర ప్రభుత్వం ఆమె గొంతును అడ్డుకోలేకపోయారు. మ్యూనిచ్ లిటరరీ ఫెస్టివల్‌కు ఆన్‌లైన్‌లో ఆమె చేసిన ప్రసంగం 'స్క్రోల్.ఇన్' సౌజన్యంతో ఈ విధంగా ఉంది. "ప్రజా వేదికపై నుంచి నేను కనిపించలేను. జర్మనీలోనే కాదు, నిజానికి నావైన అభిప్రాయాలను నిషేధించారు. యూదులు, ముస్లింలు, క్రిస్టియన్లు, హిందువులు, కమ్యూనిస్టులు, నాస్తికులు, నిరీశ్వరవాదులు కలిసి, గాజాపై కాల్పుల విరమణ పాటించాలని నా గొంతు కలపకుండానే ప్రపంచ వ్యాప్తంగా వీధుల్లో ప్రదర్శన చేస్తూ నినదించారు.

మన వ్యక్తిగత జీవితంలో విశ్రాంతి తీసుకుంటున్నప్పుడు, ఈ నిర్లజ్జ హత్యాకాండ దృశ్యాలు ప్రత్యక్షమైతే, మనకు చాలా ఇబ్బందిగా ఉంటుంది. మన నైతికతలో ఎంతో కొంత శాశ్వత మార్పు చోటు చేసుకుంటుంది. ఆస్పత్రులపైన బాంబులు వేస్తుంటే, లక్షలాది మంది ప్రజలు నివాసాలు కోల్పోయి తరలిపోతుంటే, శిథిలాల కిందపడి మరణించిన వేలాది మంది పిల్లల శవాలను బైటిక తీస్తుంటే అలా చూస్తూ ఉండిపోతామా? వాళ్ళ మరణాలు ఒక సమస్యే కాదని, మనుషులంతా మానవత్వాన్ని కోల్పోతుంటే మరొకసారి మనం మౌనంగా ఉండిపోతామా? ఇజ్రాయిల్ వెస్ట్ బ్యాంక్‌ను ఆక్రమించి, గాజాను ముట్టడించడం నిజంగా మానవత్వాన్ని మంటగలిపే నేరం. ఈ దురాక్రమణకు ఆర్థిక సహాయం చేస్తున్న అమెరికా, ఇతర దేశాలు ఈ నేరంలో భాగస్వాములే. హమాస్ లాగనే ఇజ్రాయిల్ కూడా ఏ మాత్రం స్పృహ లేకుండా గాజాను ముట్టడించి, దాన్ని అక్రమించే పరిణామాల్లో భాగంగానే ఇదంతా జరుగుతోంది. ఈ దారుణాలకు మనం సాక్షీభూతంగా నిలిచాం. ఈ కరత్వంపైన ఏ స్థాయిలో వ్యాఖ్యానించినా, రెండు వైపులా చేస్తున్న దారుణాలను ఎంత ఖండించినా, ఈ అరాచకాల స్థాయికి సమానమైనది ఏదీ కూడా పరిష్కారం కాదు. క్రూరత్వాన్ని పెంచి పోషించడం ఒక వృత్తిగా తయారైంది. ఇది హింసకు, ఇరువైపులా బాధితులను, నేరస్థులను తయారు చేయడానికి ఉపయోగపడుతుంది. బాధితులు మరణించారు. నేరస్థులు తాము చేసిన దారుణాలతో బతకబోతున్నారు. దీనికి మిలిటరీ చర్యలు పరిష్కారం కాదు. పాలస్తీనా వాసులు, ఇజ్రాయిల్ వాసులు రాజకీయంగా పక్కపక్కనే కలిసి, సమాన హక్కులతో హుందాగా జీవించడం ఒక్కటే పరిష్కారం.

ప్రపంచ దేశాలు దీనిలో జోక్యం చేసుకోవాలి. దురాక్రమణ ఆగిపోవాలి. పాలస్తీనావాసులకు తమదైన అనుకూల మాతృభూమి కావాలి. అలా జరగకపోతే, పశ్చిమ దేశాల ఉదారవాదపు నైతిక వాస్తు నిర్మాణం మనుగడ కోసం నిలపాల్సిందే. అదంతా ఒక కపటత్వం అనేది మనకు తెలుసు. అయినప్పటికీ కనీసం అది ఒక రకమైన తలదాచుకునే సదుపాయమే. ఆ సదుపాయం కూడా మన కళ్ళ ముందే అదృశ్యమైపోతోంది. దయచేసి పాలస్తీనా, ఇజ్రాయిల్ కోసం మరణించిన వారి పేరునైనా జీవించడానికి, హమాస్ చేతిలో బందీలుగా ఉన్న వారి కోసం, ఇజ్రాయిల్ చేతిలో బందీలుగా ఉన్న పాలస్తీనియన్ల కోసం, మానవత్వం కోసమైనా సరే కాల్పుల విరమణ పాటించండి".

## డ్రగ్స్ తో కలిగే దుష్ప్రభావాలపై విస్తృత ప్రచారం చేయాలి

### అదనపు కలెక్టర్ గడ్డం నగేష్

### మాదక ద్రవ్యాల నియంత్రణకు చేపట్టాల్సిన చర్యలపై అదనపు కలెక్టర్, అదనపు ఎస్పీ చంద్రయ్య, వివిధ శాఖల అధికారులతో సమీక్ష







రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ -28, ఇంద్రప్రభ : జిల్లాలో డ్రగ్స్, మాదక ద్రవ్యాల వినియోగంతో దుష్ప్రభావాలపై విస్తృత ప్రచారం చేయాలని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ ఆదేశించారు. జిల్లాలో మాదక ద్రవ్యాలు, డ్రగ్స్ నియంత్రణ కోసం చేపట్టిన చర్యలపై అదనపు ఎస్పీ చంద్రయ్యతో కలిసి సంబంధిత అధికారులతో జిల్లాస్థాయి నార్కోటిక్ కంట్రోల్ సమావేశాన్ని జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో మంగళవారం నిర్వహించారు. జిల్లా నార్కోటిక్ కంట్రోల్ సమావేశంలో జిల్లాలో నమోదవుతున్న ఎన్డీపీఎస్ కేసులు, గంజాయి సాగు నివారణ చర్యలు, మాదక ద్రవ్యాల వాడకం నియంత్రణ చర్యలు, మాదక ద్రవ్యాల నివారణ కోసం శాఖల వారీగా చేపట్టాల్సిన కార్యక్రమాలు, డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే నష్టాలపై ప్రచారంలాంటి పలు అంశాలపై చర్చించారు. అనంతరం అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ మాట్లాడుతూ.. మాదక ద్రవ్యాల రవాణా, సాగు, వినియోగం నివారణపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. మాదక ద్రవ్యాలకు బానిసైన వారిని గుర్తించి అవసరమైన చికిత్స, కౌన్సిలింగ్ అందించే విధంగా చర్యలు తీసుకోవాలనీ వైద్యారోగ్య శాఖ అధికారులను ఆదేశించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో డీ అడిక్షన్ కౌన్సెలింగ్ కేంద్రం ప్రారంభించామని, డ్రగ్స్ బాధితులకు చికిత్స, కౌన్సెలింగ్ పూర్తి స్థాయిలో అందిస్తున్నామని వైద్య ఆరోగ్యశాఖ అధికారులు తెలిపారు. అదనపు ఎస్పీ చంద్రయ్య మాట్లాడుతూ.. గంజాయి అరికట్టేందుకు విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తు న్నామని, అదే సమయంలో డ్రగ్స్, గంజాయి వల్ల కలిగే నష్టాలపై పోలీస్, ఎక్సైజ్, విద్యాశాఖ, వైద్య శాఖ ఆధ్వర్యంలో ప్రచారం చేస్తున్నామన్నారు. వివిధ షాపులలో నిరంతరం ఆకస్మిక తనిఖీలు చేస్తున్నామని ఫుడ్ ఇన్స్పెక్టర్ అనూష పేర్కొన్నారు. సమావేశంలో సిరిసిల్ల ఆర్డీఓ వెంకటేశ్వర్లు, ఎక్సైజ్ అధికారి శ్రీనివాసరావు, సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ కమిషనర్లు ఖదీర్ పాషా, సంపత్ కుమార్, జిల్లా వైద్యాధికారి రజిత, జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, కార్మిక శాఖ అధికారి నజీర్ అహ్మద్, ఫుడ్ ఇన్స్పెక్టర్ అనూష, కలెక్టరేట్ పర్యవేక్షకులు ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## పరీక్షల్లో అనుత్తీర్ణులు అయిన విద్యార్థులు నిరాశ చెందకూడదు

### జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా.



ఆదిలాబాద్ - ఇంద్రప్రభ ప్రతినిధి :ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నిర్మల్ జిల్లా ఇంటర్మీడియట్ పరీక్షల్లో అనుత్తీర్ణులు అయిన విద్యార్థులు ఎట్టి పరిస్థితుల్లోనూ నిరాశ చెందకూడదని నిర్మల్ జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అన్నారు. మంగళవారం సోఫీనగర్ కేజీబీవీలో ఇంటర్ పరీక్షల్లో అనుత్తీర్ణులు అయిన విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక శిబిరాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లా డిన ఆయన, పరీక్షల్లో ఫెయిల్ కావడం జీవితంలో అంతిమం కాదని, భయాన్ని విడనాడి ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని సూచించారు. విద్యార్థులంతా ఉన్న సమయాన్ని సద్వినియోగం చేసుకుని పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించాలని తెలిపారు. ముఖ్యంగా బాలికలు ఉన్నతవిద్యనుఅభ్యసించి,సమాజంలో ఉన్న ఉద్యోగ, ఉపాధిఅవకాశాలను వినియోగించుకోవాలని ప్రోత్సహించారు. పలు సబ్జెక్టులకు సంబంధించిన మెలుకువలను విద్యార్థులకు వివరించిన కలెక్టర్, ఏవైనా సందేహాలు ఉంటే ఉపాధ్యాయులను అడిగి నివృత్తి చేసుకోవాలని సూచించారు. ఉపాధ్యాయులు ఆచరణాత్మక బోధన అందిస్తే విద్యార్థుల్లో విషయ అవగాహన మరింత పెరుగుతుందన్నారు. ప్రతి విద్యార్థి ఉత్తీర్ణత సాధించేలా ఉపా ధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రాజు, మండల విద్యాధికారి సిద్ది పద్మ, కేజీబివి ప్రత్యేక అధికారి సుజాత, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్డు దాటుతుండగా మృత్యువు కౌగిలి

### : బైక్ ఢీకొని కిష్టాపూర్ గృహిణి అక్కడికక్కడే మృతి



చేగుంట ఏప్రిల్ 28 (ఇంద్రప్రభ ) మెదక్ జిల్లా, చేగుంట మండల పరిధిలోని కిష్టాపూర్ గ్రామంలో నిన్న రాత్రి జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో గట్టు శ్రీదేవి (58) అనే గృహిణి దుర్మరణం పాలయ్యారు. తన గ్రామ పరిధిలోని కిరాణా షాపుకు వెళ్లి సామాగ్రి కొనుగోలు చేసిన అనంతరం, ఇంటికి తిరిగి వెళ్లే క్రమంలో రామాయంపేట-గజ్వేల్ ప్రధాన రహదారిని దాటుతుండగా ఈ విషాదం చోటుచేసుకుంది. రాయపోలు వైపు నుండి రామాయంపేట వైపు వెళ్తున్న ఒక మోటార్ సైకిల్ వాహనదారుడు తన బైకును అతివేగంగా, అజాగ్రత్తగా నడిపి రోడ్డు దాటుతున్న శ్రీదేవిని బలంగా ఢీకొట్టడంతో, ఆమె తలకు తీవ్రమైన రక్త గాయాలై అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. నిండు ప్రాణం బలి కావడంతో గ్రామంలో విషాద ఛాయలు అలముకోగా, మృతురాలి భర్త గట్టు శ్రీనివాసచార్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు.

## చేగుంటలో 'బాల్య వివాహాల'పై గర్జించిన మానవహారం: 1098కి ఫోన్ చేయాలని ఎంపీడీవో పిలుపు



చేగుంట, ఏప్రిల్ 28 (ఇంద్రప్రభ) మెదక్ జిల్లా చేగుంట మండల కేంద్రంలోని గాంధీ చౌరస్తా వేదికగా సోమవారం 'బాల్య వివాహాల నిర్మూలన', బాలల సంరక్షణ లక్ష్యంగా భారీ మానవహారం నిర్వహించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఎంపీడీవో టి. చిన్నారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో చేగుంట పాలకవర్గం, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు,కిశోర బాలికలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో టి. చిన్నారెడ్డి అందరితో ప్రతిజ్ఞ చేయించారు. 18 ఏళ్ల లోపు బాలికలకు, 21 ఏళ్ల లోపు బాలురకు వివాహాలు చేయడం చట్టరీత్యా నేరమని, ఇది బాలల సంరక్షణ చట్టాలకు విరుద్ధమని ఆయన స్పష్టం చేశారు. ఎక్కడైనా బాల్య వివాహాలు జరుగుతున్నట్లు తెలిసినా, లేదా బాలలు ఇబ్బందుల్లో ఉన్నట్లు గమనించినా వెంటనే 1098 అనే టోల్ ఫ్రీ నంబర్‌కు సమాచారం అందించాలని సూచించారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ప్రతి గ్రామంలో బాలల హక్కులను కాపాడటం మనందరి బాధ్యత అని పిలుపునిచ్చారు. సర్పంచ్ సంద్రుగు స్రవంతి సతీష్ మాట్లాడుతూ.. బాల్య వివాహాల వల్ల మహిళలు అనేక ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటారని, ఇది బాలికల ఎదుగుదలకు ఆటంకమని ఆవేదన వ్యక్తం చేశారు. ఏపీవో దుర్గయ్య మాట్లాడుతూ.. బాలల సంరక్షణలో భాగంగా పిల్లలను బడికి పంపాలని, వారు విద్యకు దూరమైతే వారి భవిష్యత్తు అంధకారమవుతుందని పేర్కొన్నారు. ఉప సర్పంచ్ మొహమ్మద్ రఫీ మాట్లాడుతూ.. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని కోరారు.?చివరగా ఎంపీడీఓ మాట్లాడుతూ.. బాల్య వివాహాలతో పాటు గంజాయి వంటి మత్తు పదార్థాల వల్ల జరుగుతున్న అనర్థాలపై అవగాహన కల్పించారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక లక్ష్యాలకు అనుగుణంగా, బాలల సంరక్షణను ప్రాధాన్యతగా తీసుకుని గ్రామాలను అభివృద్ధి పథంలో నడిపించాలని, తల్లిదండ్రులు తమ పిల్లల కదలికలపై నిఘా ఉంచాలని సూచించారు.

## బి. ఆర్.ఎస్ పార్టీ 26వ ఆవిర్భవ దినోత్సవం సందర్భంగా

### మర్రిపల్లిగూడెం గ్రామంలో బి. ఆర్.ఎస్ పార్టీ గ్రామ శాఖ

### అధ్యక్షుడు వంగ రమేష్ యాదవ్ జెండా ఆవిష్కరణ



హుజురాబాద్ ఏప్రిల్ 27 ఇంద్రప్రభ: పార్టీ 26వ ఆవిర్భవ దినోత్సవం సందర్భంగా మర్రిపల్లిగూడెం గ్రామంలో బి. ఆర్.ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు వంగ రమేష్ యాదవ్ జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ శాఖ అధ్యక్షుడు వంగరమేష్ మాట్లాడుతూ తెలంగాణ సాధించుకోను లో కీలక ప్రాంతం ప్రదర్శించిన కెసిఆర్ కు కృతజ్ఞతలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కదురు కవిత తిరుపతి, ఉప సర్పంచ్ తాళం రాజేంద్ర, వార్డు మెంబర్స్ ఎన్నికల లతా కృష్ణ, చనిమల్ల సాంబరాజు బత్తిని రవి, వినయ్, మాజీ సర్పంచులు ఎలిమి కుమారస్వామి, ఇనుగల కిరణ్మయి విజయ్, పోరండ్ల రజినీ రమేష్ మరియు మాజీ ఉప సర్పంచ్ సోగల రాజు అలాగే గ్రామ సీనియర్ నాయకులు రావుల సమ్మయ్య, కసూరి రామ్మూర్తి, సిందే ఆనందరావు, ఇనుగల రాము, ×అస్త్రవ వీరన్న, బండారి తిరుపతి, ఇనుగల సుమంత్, దీ అశోక్, తిరుమల్ రావు, దీ రాజేందర్, గట్టు తిరుపతి, ముప్పు రాజేష్, తాడేం రాజేష్, జు చరణ్, జు ప్రశాంత్, జు వెంకటేష్, పవన్, శివ, వంశీ, కిరణ్, భిక్షపతి, రాములు, ఖషేతీ అభిమానులు పాల్గొన్నారు.

## కేంద్రం కొత్త రూల్స్..

### రూ.50 వేల లావాదేవీలపై పాన్ కార్డ్ తప్పనిసరి





ఆదిలాబాద్ - ఇంద్రప్రభ ప్రతినిధి : ఆర్థిక లావాదేవీలలో పారదర్శకత కోసం కేంద్ర ప్రభుత్వంపాన్ కార్డ్ నిబంధనలలో భారీ మార్పులు చేసింది. ఇకపై రూపాయలు.50 వేలు దాటిన అన్ని లావాదేవీలకు పాన్ కార్డ్ తప్పనిసరి చేసింది.కారు, బైక్, బంగారం, భూమి, ఇల్లు కొనుగోలు, డీమ్యాట్ ఖాతాతెరవడం, మ్యూచువల్ ఫండ్స్,బాండ్లు,డిబెంచర్లలోపెట్టుబడులు, రూ.10 లక్షలకు మించిన నగదుడిపాజిట్లు,విత్డ్రాలు,రూపాయలు .లక్ష దాటి చేసే సెక్యూరిటీ కొనుగోళ్లకు పాన్ తప్పనిసరి. ఏప్రిల్ 1 నుంచి ఈ కొత్త నిబంధనలు అమల్లోకి వచ్చాయి. ఫామ్ 60, 61 స్థానంలో ఫామ్ 97, 98 తీసుకొచ్చారు.

## చిట్టోజిపల్లిలో విషాదం

### : నీటి కుంటలో మునిగి యువకుడి మృతి





చేగుంట ఏప్రిల్ 28 (ఇంద్రప్రభ) మెదక్ జిల్లా, చేగుంట మండల పరిధిలోని చిట్టోజిపల్లి గ్రామంలో విషాదం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన చాకలి రమేష్ (19) అనే యువకుడు ప్రమాదవశాత్తు నీటి కుంటలో మునిగి మృతి చెందాడు.? వివరాల్లోకి వెళ్తే..గ్రామానికి చెందిన చాకలి స్వామి కుమారుడైన రమేష్ వృత్తిరీత్యా కూలి పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. నిన్న సాయంత్రం నాలుగు గంటల సమయంలో తన బంధువులతో కలిసి గ్రామ శివారులోని కిష్టశామల వ్యవసాయ భూమిలో గల నీటి స్టోరేజ్ గుంత (ఫామ్ పాండ్) వద్దకు స్నానం చేయడానికి వెళ్ళాడు. స్నానం చేస్తుండగా ప్రమాదవశాత్తు నీటిలో మునిగిపోయాడు. గమనించిన వారు కాపాడే ప్రయత్నం చేసినప్పటికీ అప్పటికే రమేష్ మృతి చెందాడు.?కుటుంబానికి ఆసరాగా ఉంటాడనుకున్న కుమారుడు కళ్ల ముందే విగతజీవిగా పడి ఉండటంతో తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. మృతుని తల్లి చాకలి నరసవ్వ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. 19 ఏళ్ల వయసులోనే యువకుడు మృత్యువాత పడటంతో గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి.

# కొబ్బరి పువ్వును ఎప్పుడైనా తిన్నారా?

మీరు ఇంట్లో కొబ్బరికాయను పగులగొట్టినప్పుడు కొన్నిసార్లు కొబ్బరికాయ లోపల మొగ్గ వంటి లేత భాగం కనిపిస్తుంది. అది చూసినప్పుడు, మొగ్గ భాగాన్ని తినగలరా, కొబ్బరికాయను తిరిగి ఉపయోగించవచ్చా అని మీ మనస్సులో చాలా ప్రశ్నలు తలెత్తుతాయి. మళ్ళీ, కొబ్బరికాయలో ఆ మొగ్గ దొరికితే, దానిని విసిరేయకుండా తినండి. ఎందుకంటే దీనిని కొబ్బరి పువ్వు అంటారు. ఈ కొబ్బరి పువ్వులో చాలా పోషకాలు ఉన్నాయి మరియు శరీరానికి అనేక ప్రయోజనాలను అందిస్తుంది. ప్రస్తుతం ఈ రకం కొబ్బరి పువ్వులు మార్కెట్లలో అమ్ముడవుతున్నాయి. మీలో చాలా మంది దీనిని చూసారు. కానీ మీరు గమనించి వుండరు. అయితే మీరు మీ ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవడంపై ఎక్కువ దృష్టి పెట్టినట్లయితే, మీరు ఈ కొబ్బరి పువ్వును తినాలి. సరే, కొబ్బరి పువ్వు శరీరానికి ఎలాంటి ప్రయోజనాలను అందిస్తుందో ఈ కథనంలో వివరంగా చూద్దాం.

1. రోగనిరోధక శక్తిని పెంచుతుంది

కొబ్బరి పువ్వులో పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఇది శరీరంపై దాడి చేసే వివిధ రకాల వ్యాధికారక క్రిములతో పోరాడటానికి అవసరమైన శక్తిని రోగనిరోధక వ్యవస్థకు అందిస్తుంది. ముఖ్యంగా ఇందులోని యాంటీ మైక్రోబియల్, యాంటీ వైరల్, యాంటీ-పారాసిటిక్ మరియు యాంటీ బ్యాక్టీరియల్ లక్షణాలు హానికరమైన వ్యాధులను నివారించడం ద్వారా శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచుతాయి.

2. బరువు తగ్గడంలో సహాయపడుతుంది

మీరు బరువు తగ్గాలని ప్రయత్నిస్తున్నట్లయితే, కొబ్బరి పువ్వు మీకు చాలా మంచిది. ఇందులో పీచుపదార్థం ఎక్కువగా ఉండటం వల్ల ఆకలిని ఎక్కువసేపు అరికడుతుంది. మరియు ఇందులో కేలరీలు చాలా తక్కువగా ఉండటం వల్ల బరువు పెరగకుండా నిరోధిస్తుంది. కాబట్టి బరువు తగ్గాలనుకునే వారికి ఇది చక్కటి ఆహార పదార్థం.

3. మధుమేహాన్ని నియంత్రిస్తుంది

మధుమేహ వ్యాధిగ్రస్తులు కొబ్బరి పువ్వును నిర్భయంగా తినవచ్చు. మరో మాటలో చెప్పాలంటే, దీనిని మధుమేహ వ్యాధిగ్రస్తులకు స్నేహితుడు అని పిలుస్తారు. ఎందుకంటే ఇది శరీరంలో అధిక ఇన్సులిన్‌ను ఉత్పత్తి చేయడానికి సహాయపడుతుంది మరియు మధుమేహం యొక్క ప్రమాదకరమైన దుష్ప్రభావాలను తగ్గిస్తుంది. అది కూడా బ్లడ్ షుగర్ లెవల్స్ లో హెచ్చుతగ్గులు ఉంటే ఈ కొబ్బరి పువ్వు తింటే వెంటనే కంట్రోల్ లోకి వస్తుంది.

4. జీవక్రియను మెరుగుపరుస్తుంది

కొబ్బరి పువ్వు జీర్ణవ్యవస్థకు చాలా మేలు చేస్తుంది మరియు ఇది శరీరంలోని జీవక్రియను పెంచుతుంది మరియు బరువు తగ్గడానికి సహాయపడుతుంది. ఎందుకంటే ఇందులో పీచు ఎక్కువగా ఉంటుంది. కాబట్టి జీర్ణ సమస్యలు ఉన్నవారు దీనిని తినవచ్చు, ఇది జీర్ణక్రియ మరియు ప్రేగుల ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది మరియు మలబద్ధకం నుండి ఉపశమనం పొందుతుంది.

5. క్యాన్సర్ నుండి రక్షణను అందిస్తుంది

మీకు క్యాన్సర్ రాకూడదా? అప్పుడు కొబ్బరి పువ్వు తినండి. ఎందుకంటే ఇది క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గిస్తుంది. ఎందుకంటే ఇది ఫ్రీ రాడికల్స్ వల్ల కలిగే నష్టాన్ని సమర్థవంతంగా నివారిస్తుంది. ఇందులో పోషకాలు పుష్కలంగా ఉన్నందున, ఇది క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గిస్తుంది మరియు ఇన్సులిన్ నిరోధకతతో సంబంధం ఉన్న క్యాన్సర్‌ను నివారిస్తుంది.

# మోకాళ్ల నొప్పులతో సతమతమవుతున్నారా?

ప్రస్తుత కాలంలో చిన్నవారి నుంచి పెద్దవారు వరకు చాలామంది మోకాళ్ల సమస్యతో బాధపడుతున్నారు. అంతేకాకుండా ఇది చాలా మందికి ప్రధాన సమస్యగా మారిపోయింది.ఇదివరకు రోజుల్లో కేవలం వయసు మీద పడిన వారికి మాత్రమే ఈ మోకాళ్ల నొప్పులు వచ్చేవి. కానీ రాను రాను చిన్న వయసు వారు కూడా ఈ మోకాళ్ళ నొప్పులతో బాధపడుతున్నారు. అయితే మోకాళ్ళ నొప్పులు రావడానికి మనం తీసుకునే ఆహారం కూడా ప్రధాన కారణాలలో ఒకటిగా నేను తీసుకునే ఆహారంలో సరైన పోషకాలు లేకపోతే మోకాళ్ల నొప్పు సమస్యలు తలెత్తుతూ ఉంటాయి. చెప్పుకోవచ్చు. సాధారణంగా మోకాలు నొప్పులు శరీరంలో క్యాల్షియం లేదంటే ప్రోటీన్ లోపిస్తే నొప్పులు వస్తూ ఉంటాయి. చాలామందికి మోకాలి నొప్పి వచ్చిన సమయంలో వాపు కూడా వస్తూ ఉంటుంది. అయితే కొన్ని రకాల ఆహారాలు తీసుకోవడం వల్ల మోకాళ్ళ నొప్పుల నుంచి ఉపశమనం పొందవచ్చు. అందులో భాగంగానే ఆకుకూరలను ప్రతిరోజు మన ఆహారంలో భాగంగా చేసుకోవడం వల్ల శరీరంలో నొప్పిని కలిగించే ఎంజైములను తగ్గిస్తాయి. మోకాళ్ళ నొప్పుతో బాధపడే వారు తరచుగా ఆకుకూరలను తినడం వల్ల మంచి ఫలితాలు కనిపిస్తాయి. అంతేకాకుండా ఎముకలు కూడా బలంగా తయారవుతాయి. అలాగే గింజలు తినడం వల్ల కూడా అవి ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. వాటిలో ఉండే ప్రోటీన్స్ విటమిన్స్ శరీరానికి అందుతాయి.గింజలను క్రమం తప్పకుండా తినడం వల్ల అవి శరీరానికి కావాల్సిన శక్తిని అందించి ఎముకలను దృఢంగా చేసి మోకాళ్ళ నొప్పులను తగ్గిస్తాయి. అల్లం పసుపులో యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు ఉంటాయి. మోకాళ్ల నొప్పి సమస్యతో బాధపడేవారు అల్లం పసుపును రోజూ వారి ఆహారంలో బాగా వీటిని చేర్చుకోవడం వల్ల మోకాళ్ల నొప్పి సమస్యలు తగ్గుముఖం పడతాయి. అలాగే అల్లం, పసుపు కలిపిన కషాయాన్ని తాగినా కూడా మంచి ఫలితం కనిపిస్తుంది. అదేవిధంగా కొన్ని రకాల పండ్లు మోకాళ్ళ నొప్పులను తగ్గించడంలో ఎంతో బాగా ఉపయోగపడతాయి. మరి ముఖ్యంగా నారింజ, స్ట్రాబెర్రీలు, చెర్రీలు మోకాలి నొప్పిలను తగ్గించడంలో ఎంతో బాగా పనిచేస్తాయి. ఈ పండ్లలో విటమిన్ సి, లైకోపీన్ వంటి పోషకాలు పుష్కలంగా లభిస్తాయి. ఇవి ఎముకల నొప్పిని తగ్గిస్తాయి. అలాగే ఎముకల నొప్పితో బాధపడేవారు పాలు పాల ఉత్పత్తులను తీసుకోవడం ఎంతో మంచిది. పాలలో విటమిన్ డి, కాల్షియం పుష్కలంగా లభిస్తుంది. ఇవి ఎముకలను బలంగా తయారు చేయడంలో ఎంతో బాగా ఉపయోగపడతాయి. అలాగే కొవ్వు లేని పాలను తీసుకోవడం ఇంకా మంచిది.

# ఖర్జూరాలతో మధుమేహానికి చెక్..!

ఇప్పుడున్న జీవన శైలి కారణంగా చాలామంది మధుమేహానికి గురి అవుతున్నారు.దానికోసం ఎన్నో ఇంగ్లిష్ మందులు వాడి విసుగు చెందుతున్నారు. కానీ కొన్ని రకాల పండ్లను తీసుకోవడం వల్ల మధుమేహం కంట్రోల్ చేయనుకోవచ్చు.అలాంటి పండ్లలో ఖర్జూరాలు ఒకటి. ఇందులో శరీరానికి కావాల్సిన అన్ని రకాల పోషకాలు పుష్కళంగా ఉంటాయి. వీటిని తరుచుగా తీసుకుంటే మంచి ఫలితాలు పొందుతారని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. ఖర్జూరాలను చాలా మంది ఎక్కువగా శీతాకాలంలో తింటే చాలా మంచిది. ఎందుకంటే ఇది శరీరంలో వేడిని పెంచి అనేక ఆరోగ్య సమస్యల నుంచి శరీరాన్ని కాపాడుతుంది. అయితే మధుమేహంతో బాధపడుతున్నవారు సాధారణంగా వీటిని తినడానికి సందేహిస్తుంటారు. కానీ వీటిని క్రమం తప్పకుండా తీసుకుంటే మంచి ఫలితాలు కలుగుతాయని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. ఇందులో శరీరానికి కావాల్సిన ఫైబర్ పుష్కళంగా లభిస్తుంది.కావున తీవ్ర అనారోగ్య సమస్యలతో బాధపడేవారు తప్పకుండా తీసుకోవడం చాలామంచిది. ఖర్జూరంలో డైటరీ ఫైబర్, విటమిన్ ఎ,, బి 2, సి కాపర్, మెగ్నీషియం, మాంగనీస్, నియాసిన్, ఐరన్, పొటాషియం వంటి పోషకాలు అధికంగా ఉంటాయి.

మధుమేహం ఉన్నవారికి..: ఖర్జూరలో ఉండే సులువుగా జీర్ణం అయే పీచు పదార్థం అధికంగా ఉండటం వల్ల రక్తంలో చక్కెర అబసార్బ్ చేసుకోవడాన్ని తగ్గిస్తుంది. కాబట్టి ఇది మధుమేహాన్ని తగ్గించడానికి ఉపయోగపడుతుంది.వీటిని ఇతర డ్రై ఫ్రూట్స్‌తో కలిపి తింటే గుండెసంబంధిత రోగాలు దూరం అవుతాయి. ఖర్జూరాల్లో గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా లభించడం వల్ల రక్తంలో షుగర్ లెవెల్స్ ని కంట్రోల్ చేస్తుంది.మధుమేహంతో బాధపడేవారు ఒక రోజులో 2 ఖర్జూరాలను తీసుకోవచ్చని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు.కానీ అధిక మధుమేహంతో ఇబ్బంది పడేవారువీటిని తీసుకోకుండా ఉంటే మంచిది.



# గ్రంథాలయ స్థాపకులు రావిచెట్టు




నిజాం రాజ్యంలో తొలి తెలుగు గ్రంథాలయం స్థాపన ఎప్పుడు ఎక్కడ జరిగిందో చాలా మందికి తెలియదు. అప్పటి రాంకోఠిలోగల రావిచెట్టు రంగారావు బంగాళాలో స్థాపించడం జరిగింది. నాటి వ్యవస్థాపక సమావేశానికి పాల్వంచ, భద్రాచలం సంస్థానా ధిపతి రాజా పార్థసారథి అప్పా రావు అధ్యక్షత వహించారు. ఆ గ్రంథాలయం తొలి అధ్యక్షుడుగా రాజానాయని వెంకట రంగారావు బహదూర్, కార్యదర్శిగా రావిచెట్టు రంగారావు ఎన్నికయ్యారు. మరు నాటి నుంచే రంగారావు తెలుగు గ్రంథాలయ ఆవశ్యకతను తెలుగు ప్రజానీకానికి వివరించి చెబుతూ, మంచి గ్రంథాల సేకరణకు ఉపక్రమించారు. కొందరు మరాఠీ మిత్రుల సహ కారంతో చతుర్వేదములు, దశోపనిషత్తులు, అష్టాదశ పురాణములు, కావ్యాలు, నాటకాలు, ఇతర సంస్కృత గ్రంథాలతో కూడిన 'శ్రీ శంకర భగవద్ పూజ్య పాద గీర్వాణ మంజూష' అనే గ్రంథాలయాన్ని తమ ఇంటిలోనే నిర్వహించేవాడు. తొలుత కొంతకాలం తమ బంగళా లోనే నిర్వహించబడ్డ భాషా నిలయానికి రావిచెట్టు సహధర్మచారిణి లక్ష్మీ నరసమ్మ సేవలను అందించేది. ఆమెనే శ్రీకృష్ణ దేవరాయ ఆంధ్రభాషా నిలయముకి అవసరమైన ఇల్లు కొనడానికి 3,000 రూపాయలు విరాళ మివ్వగా, ఆ డబ్బుతో ఇప్పుడు సుల్తాన్ బజార్ లో భాషా నిలయం భవనం ఉన్న చోటనే 1910లో ఒక పెంకుటిల్లు కొని, కొన్ని మార్పులు చేసి అందులో గ్రంథాలయం నెలకొల్పడం విశేషం.

రావిచెట్టు రంగారావు (డిసెంబర్ 10, 1877 – జూలై 3, 1910) తెలంగాణలో విద్యావ్యాప్తికి విశేష కృషి చేసిన ప్రముఖులు. రంగారావు 1877, డిసెంబర్ 10 న నరసింహా రావు, వేంకమాంబ దంపతులకు నల్లగొండ జిల్లా, దండంపల్లి గ్రామంలో జన్మించారు.తల్లిదండ్రులు చిన్నతనంలోనే మరణించారు. ఆయన వివాహం 13వ యేట లక్ష్మీ నరసమ్మతో జరిగింది. తల్లిదండ్రుల ఆస్తిపాస్తులు మొత్తం రంగారావుకు సంక్రమించగా, తండ్రి నుంచి సంక్రమించిన 'మున్సబుగిరి' స్వీకరించి 'మున్సబుదారు' అయ్యారు. తెలుగుతో పాటు హిందీ, మరాఠీ, ఇంగ్లీషు, సంస్కృతం భాషలు నేర్చుకున్నారు. తెలుగంటే వారికి వల్లమాలిన అభిమానం. మత, సాంఘిక, రాజకీయాల్లోనూ వారికి సరైన అవగాహన ఉండేది. రంగారావు, కొమర్రాజు లక్ష్మణరావుతో కలసి శ్రీ కృష్ణదేవరాయ ఆంధ్రభాషా నిలయం, పిమ్మట విజ్ఞాన చంద్రికా గ్రంథమండలిని స్థాపించారు. సంస్కృత భాషపై ఆయనకు ఎనలేని గౌరవం. ఒక సంస్కృత గ్రంథాలయాన్ని స్థాపించి, దాని అభివృద్ధికి తోడ్పడి "శ్రీ శంకర భగవత్పూజ్యపాద గీర్వాణరత్న మంజూష" అన్న పేరుతో సంస్కృత గ్రంథాలయాన్ని ఆ గ్రంథాలయంలో కలిపారు. అందులో చతుర్వేదాలు, దశోపనిషత్తులు, అష్టాదశ పురా ణాలు, కావ్యాలు, నాటకాలు ఇత్యాది సంస్కృత ప్రబంధాలెన్నో కొనుగోలు చేసి సేకరించి పాఠకుల సౌకర్యార్థం ఉంచారు. ఆ గ్రంథా లయం తాలూకు రెండువేల రూపాయల విలువపై వచ్చే వడ్డీతో ప్రతియేట కొత్తగా వచ్చే సంస్కృత గ్రంథాలు కొనుగోలు చేసేవారు. అలా గ్రంథాలయం మొదట రంగారావు ఇంట్లోనే స్థాపించ బడింది. దాదాపు ఐదేండ్లపాటు కార్యదర్శిగా ఉన్నారు. ఎందరో దాతలవద్దకు వెళ్ళి చందాలు వసూలు చేసి, ఆరువందల రూపాయలు నిలువ చేశారు.

హైదరాబాద్ లో శ్రీకృష్ణదేవరాయల పేరిట గ్రంథాలయం స్థాపించినట్టే, 1904 జనవరి 26న రాజా నాయిని వెంకటరంగారావు బహద్దూర్ సహకారంతో హనుమకొండ లో 'రాజరాజ నరేంద్ర' గ్రంథాలయాన్ని 1904 లో స్థాపించారు. ఆ గ్రంథా లయం కోసం అనేక ముద్రణా లయాలకు, గ్రంథ విక్రయ శాలలకు లేఖలు వ్రాసి అనేక గ్రంథాలు ఉచితంగా, కొన్ని సగం ధరకు, మరికొన్ని పాతికశాతం ధరకు తెప్పించి ఇచ్చారు. హనుమ కొండలో బ్రిటిష్ పోస్టాఫీసు లేనందున గ్రంథాలను, పత్రికలను తమ పేరున హైదరాబాద్‌కు తెప్పించి హనుమకొండకు పంపేవారు. అంతే కాకుండా భాషా నిలయానికి స్వంత గృహవసతి కల్పించడానికి కూడా రంగారావు చాలా కృషి చేశారు.మునగాల రాజు, కొమర్రాజు లక్ష్మణరావుల సహచర్యంతో రంగారావు మద్రాసుకు తరచూ వెళ్ళేవారు. అక్కడ 1905 లో విజ్ఞాన చంద్రికా గ్రంథ మండలి స్థాపించి పుస్తక ప్రచురణలు ప్రారంభించాలని నిర్ణయించారు. ముద్రణ మద్రాసులో లక్ష్మణరావు పర్యవేక్షణలో ఉండగా పుస్తకాలను చందాదారులకు చేర్చడం, వ్యాపార, రవాణా కార్యక్రమాలను రంగారావు హైదరాబాద్ నుండి స్వయంగా చేపట్టారు. కుటుంబ మంతా మద్రాసుకు తరలి వెళ్లి ఆర్నెల్లపాటు అక్కడే నివసిస్తూ గ్రంథ మండలిని అభివృద్ధికి కృషి చేశారు. రావిచెట్టు స్వదేశీ ఉద్యమాన్ని బలపరిచి, స్వదేశంలో తయారైన వస్తువుల ప్రచారానికి దృఢ సంకల్పంతో పనిచేశారు.

భాషా నిలయానికి పత్రికలు, కొత్త గ్రంథాలు తెప్పించినంత మాత్రాన మాతృభాషాభివృద్ధి జరుగదని భావించి, భాషా నిలయానికి అనుబంధంగా ఒక పాఠశాలను నెలకొల్పి కొత్త పద్ధతిలో చరిత్ర, భూగోళం, గణితం మొదలైనవి తెలుగులోనే బోధించాలని ఆలోచన చేశారు. దానితో పది, పన్నెండు వేలమంది విద్యార్థులతో ఒక పాఠశాల ప్రారంభించారు. కానీ సభ్యులు చేసిన వాగ్దానాలు ఆచరణకు నోచుకోలేదు. రంగారావు చొరవ తీసుకుని, చందాల కోసం తిరుగలవలసి వచ్చింది. విద్యార్థులకు పలకలు, బలపాలు, పుస్తకాలు కొనిచ్చారు. ఫలితం లేక ఆ పాఠశాల మూత పడి పోయింది. లక్ష్మీ నరసమ్మ కూడా విద్యా వికాసానికి, సాంఘిక కార్యక్రమాలతో భర్తతో పాటు పాల్గొనేవారు. స్త్రీ విద్యకై ఇద్దరూ పాటుపడ్డారు. స్త్రీలకు కుట్టు పనులు మొదలయినవి నేర్పించి వారిలో నైపుణ్యాన్ని పెంచాలనీ విద్యాభివృద్ధి చేయూత లక్ష్యంతో 'ఆంధ్రమహిళా సంఘాన్ని స్థాపించి లక్ష్మీనరసమ్మనే దాని మొదటి అధ్యక్షురాలుగా బాధ్యతల్ని చేపట్టారు. ప్రతి శు క్రవారం వారి ఇంట్లోనే స్త్రీ విద్య, శిశుపోషణ, గృహ నిర్వహణ, పాతివ్రత్యము, ఐకమత్యము మొదలయిన అంశాలపై ఉపన్యాస కార్య క్రమాలు నిర్వహించే వారు.

1908 సంవత్సరంలో మూసీనదికి భయంకరమైన వరదలు వచ్చి హైదరాబాదు నగరాన్ని ముంచి వేయగా, ఎంతో ధన, ప్రాణనష్టం జరిగింది. ఆపద కాలంలో రంగారావు హైదరాబాద్ నగర ప్రజలకు సహాయపడి, నిరాశ్ర యులైన వారికి, వసతి సౌకర్యాలు కల్పించారు. వీరు ఎంతోమంది పేద విద్యార్థులను తన ఇంట్లో వుంచు కొని ఉన్నత చదువులు చెప్పిం చారు. అలా వారి సహాయంతో పైకివచ్చిన వారిలో ఆదిరాజు వీరభద్రరావు లాంటి వారు ఉన్నారు. రావిచెట్టు రంగారావు జీవిత చరిత్రను ఆదిరాజు వీరభద్రరావు 1910 లో 'జీవిత చరితావళి' అనే గ్రంథంలో నిక్షిప్తం చేశారు. ఇది విజ్ఞాన చంద్రికా గ్రంథమండలి పక్షాన 1911 లో ప్రచురితమైంది.

మాతృభాష, గ్రంథాలయాల అభివృద్ధి కోసం, సర్వస్వము ధారపోసిన రంగారావు తన ముప్ఫై మూడో ఏటనే 1910 జూలై 3వ తేదీన ఆకస్మికంగా కన్నుమూశారు.

# కాకరకాయ జ్యూస్ ఆరోగ్య ప్రయోజనాలు

ఈ చలికాలంలో ఎన్నో రకాల వ్యాధులు ఇబ్బంది పెడతాయి. జలుబు, గొంతు నొప్పి, ముక్కు దిబ్బడ ..ఇలా ఎన్నో సమస్యలు ప్రతి ఒక్కరినీ చాలా ఇబ్బంది పెడతాయి.అందుకే చలికాలంలో ఆహారం ఇంకా పానీయాలపై ఎక్కువ శ్రద్ధ పెట్టాలి.ముఖ్యంగా ఈ సీజన్‌లో తినడానికి పోషకవిలువలున్న పండ్లు ఇంకా కూరగాయలను డైట్‌లోకి తీసుకోవాలంటారు. ఇక చలికాలంలో వచ్చే ఆరోగ్య సమస్యలు ఇంకా ఇన్ఫెక్షన్‌లను ఎదుర్కోవటానికి కాకర కాయ చాలా మంచిదంటున్నారు ఆరోగ్య నిపుణులు. అయితే కాకరకాయకున్న చేదు రుచి కారణంగా చాలా మంది కూడా అసలు తినరు. అయితే ఈ చేదే జలుబు, ఇతర ఆరోగ్య సమస్యలను ఎదుర్కోవడంలో సహాయపడుతుంది. దీని వల్ల కలిగే ప్రయోజనాల గురించి తెలుసుకుంటే కచ్చితంగా దీన్ని మీ డైట్‌లో చేర్చుకోకుండా ఉండలేరు. మరి ఆ ప్రయోజనాలేంటో తెలుసుకుందాం.అయితే ఈ చేదే జలుబు ఇంకా ఇతర ఆరోగ్య సమస్యలను ఎదుర్కోవడంలో చాలా బాగా సహాయపడుతుంది. ఇక కాకరకాయ రసం చలికాలంలో చాలా మేలు చేస్తుంది. దీన్ని తయారు చేయడానికి మీరు కష్టపడాల్సిన పని లేదు. ఇంట్లో వుండే పదార్థాలతోనే సులభంగా ఈ జ్యూస్‌ను తయారుచేసుకోవచ్చు. దీనికోసం ముందుగా కొన్ని కాకరకాయ ముక్కలు, పచ్చిమిర్చి, కొద్దిగా అల్లం, ఎండుమిర్చి, పసుపు ఇంకా అలాగే నల్ల ఉప్పును తీసి బ్లెండర్‌లో మిక్స్ చేయండి. అంతే కాకర కాయ జ్యూస్ రెడీ అయిపోతుంది. ఇంకా ఇలాగే కాకుండా ఇతర మార్గాల్లో కూడా ఈ హెల్దీ జ్యూస్‌ను తయారు చేసుకోవచ్చు.మీ ముఖం మిలామిలా మెరిసేందుకు పొద్దున పూట ఖాళీ కడుపుతో కాకరకాయ రసాన్ని తాగితే, అది శరీరం నుండి ఈజీగా విషాన్ని బయటకు పంపుతుంది. పైగా పొద్దున పూట తాగడం వల్ల పొట్ట కూడా పూర్తిగా శుభ్రపడుతుంది.అలాగే దీన్ని రోజూ తాగడం ప్రారంభిస్తే, ఇది రక్తాన్ని కూడా బాగా శుభ్రపరుస్తుంది. అందువల్ల మీరు చర్మ సంబంధిత సమస్యలను ఎదుర్కోవాల్సిన పని లేదు. మీ ఫేస్ కూడా మిలమిలా మెరిసిపోతుంది.

# చెవి నొప్పి తగ్గించే చిట్కాలు


చెవి నొప్పి చాలా బాధని కలిగిస్తుంది. ఈ చలికాలంలో చెవి నొప్పి అందరిని కూడా ఎక్కువగా వేధిస్తుంటుంది. చెవి నొప్పి రావడానికి ఎన్నో రకాల కారణాలు ఉన్నాయి.చెవిలో ఇన్ఫెక్షన్ లు ఉన్నప్పుడు చెవి నొప్పి బాగా బాధిస్తుంది.జలుబు, గొంతు నొప్పి ఇంకా దగ్గు ఎక్కువగా ఉన్నప్పుడు కూడా చెవి నొప్పికి దారి తీస్తుంది. వర్షంలో తడటం వల్ల కూడా తీవ్రమైన చెవి నొప్పి సమస్యలు చాలా ఈజీగా వస్తాయి. ఇలాంటి సహజ కారణల వల్ల వచ్చే చెవినొప్పిని తగ్గించుకోవటానికి ఖచ్చితంగా కొన్ని హోం రెమెడిస్ అనేవి చాలా ఎఫెక్టివ్ గా పనిచేస్తాయి. చెవి నొప్పి ఉన్నప్పుడు పాటించవలసిన కొన్ని నియమాలు ఇంకా చిట్కాలు గురించి ఇప్పుడు మనం తెలుసుకుందాం.చెవి నొప్పి తగ్గించడానికి ఆలివ్ ఆయిల్ మంచి దివ్య ఔషధంగా పనిచేస్తుంది. మీకు చెవి నొప్పి బాగా ఉన్నప్పుడు ఆలివ్ ఆయిల్ ను వేడిచేసి గోరు వెచ్చగా కలుగుతుంది.చెవి నొప్పి ఇంకా వాపు మిమ్మల్ని బాధిస్తూ ఉంటే దీని నుండి ఉపశమనం కలగడానికి ఉల్లిపాయ చాలా బాగా పనిచేస్తుంది. దీని కోసం ముందుగా ఒక ఉల్లిపాయను తీసుకొని దానిని కట్ చేసి పేస్ట్ చేసుకోవాలి. ఇంకా ఈ పేస్ట్ ను వాపు ఉన్న ప్రదేశంలో రాయాలి. చెవిని పట్టి లాగడం ఇంకా అటు ఇటు చేత్తో కలపడం ద్వారా కొంచెం రిలీఫ్ ఉంటుంది.చెవి నొప్పిని తగ్గించడంలో ఉప్పు కూడా బాగా ఉపయోగపడుతుంది.ఇక ఒక గిన్నెలో ఉప్పు వేసి గోరువెచ్చగా వేయించి దానిని ఒక మెత్తటి కర్చీఫ్ లాంటి బట్టలో వేసి మూటకట్టుకోవాలి. ఇప్పుడు ఈ ఉప్పు మూటతో నొప్పి ఉన్న చెవి చుట్టూ కాపడం చెవిలో వేస్తే క్షణాల్లో నొప్పి నుంచి మీరు ఉపశమనం పొందుతారు.చెవుల్లో ఎప్పుడూ కూడా ఇయర్‌ఫోన్‌లు పెట్టుకోవడం మంచిది కాదు..ఇంకా అలాగే ఇతరులు ఉపయోగించే ఇయర్‌ఫోన్‌లను మీరు ఉపయోగించకుండా ఉంటే మంచిది..అందుకే ఇయర్ బడ్స్ వాడటం మానేయాలి.ఇయర్ బడ్స్ చెవిలో ఈజీగా ఇన్ ఫెక్షన్ని పెంచుతాయి.ఇన్‌ఫెక్షన్ రాకుండా ఉండాలంటే ఇయర్‌ఫోన్‌లను ఎప్పటికప్పుడు కూడా బాగా శుభ్రంగా ఉంచుకోవాలి.

# ఈ ఆహారాలు పిల్లలకి పెట్టవద్దు

పిల్లల డైట్ విషయంలో పెద్దలు ఖచ్చితంగా ఆరోగ్య నిపుణులు సలహా కూడా తీసుకోవడం చాలా మంచిది. సాధారణంగా ప్రతి తల్లిదండ్రులు కూడా పిల్లల మానసిక అభివృద్ధికి అవసరమైన అన్ని పనులు చేస్తారు. అయితే పిల్లల పట్ల తల్లిదండ్రులు ఖచ్చితంగా చాలా జాగ్రత్తగా ఉండాలి. ఆహారం, స్నానం, నిద్ర ఇంకా ఏడుపు కారణాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి. అయినప్పటికీ కూడా కొన్నిసార్లు తల్లిదండ్రులు ఖచ్చితంగా తప్పులు చేస్తారు. వీటివల్ల పిల్లలకు హాని కలుగుతుంది. కొంతమంది తల్లులు అయితే పసిపిల్లలకి కొన్ని ఆహారాలని తినిపిస్తారు. ఇది వారి ఆరోగ్యానికి అస్సలు మంచిది కాదు. అలాంటి కొన్ని ఆహారాల గురించి ఇప్పుడు మనం తెలుసుకుందాం.తీపి పదార్థాలు ఇంకా అలాగే పంచదారతో తయారు చేసిన ఆహారాలని పిల్లలకు ఎక్కువగా తినిపించకూడదు. ఇంకా అలాగే ప్రస్తుత కాలంలో పసిపిల్లలకి తల్లిదండ్రులు ఎక్కువగా చాక్లెట్లని కూడా అలవాటు చేస్తున్నారు. ఈ చాక్లెట్లు చాలా అద్భుతమైన రుచిని కలిగి ఉంటాయి. కానీ వీటిలో ఉండే రసాయనాలు పిల్లలకి అనారోగ్యం కలిగిస్తాయి. తీపి పదార్థాలు పిల్లల శారీరక అభివృద్ధిపై మాత్రమే కాకుండా మానసిక అభివృద్ధిపై కూడా ఖచ్చితంగా చెడు ప్రభావాన్ని చూపుతాయి. వేరుశెనగ వెన్నలో ఒలేయిక్ యాసిడ్ ఉంటుంది. ఇది ఖచ్చితంగా మంచి కొలెస్ట్రాల్‌ని పెంచుతుంది. అయినప్పటికీ ఇది పిల్లలకు అస్సలు మంచిది కాదు. దీన్ని ఎక్కువగా తీసుకోవడం వల్ల బిడ్డకు ఖచ్చితంగా అలర్జీ సమస్యలు వస్తాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.దాని కారణంగా పిల్లలకు వేరుశెనగ వెన్న తినిపించవద్దని ఆరోగ్య నిపుణులు సలహా ఇస్తారు.అలాగే పిల్లలు రొయ్యలు, ఎండ్రకాయలు వంటి సముద్రపు ఆహారాన్ని అస్సలు తినకూడదు. నిజానికి చేపల ఆహారంలో ప్రోటీన్ ఇంకా ఒమేగా -3 కొవ్వు ఆమ్లాలు చాలా పుష్కలంగా ఉంటాయని చెబుతారు. కానీ ఈ మధ్య చేపల్లో పాదరసం ఉన్నట్లు కనుగొన్నారు. కాబట్టి పిల్లలకు ఇలాంటి ఆహారం ఇవ్వడం మంచిది కాదు.ఇంకా అలాగే కాల్చిన మాంసం చిన్నపిల్లలకి అస్సలు తినిపించకూడదు. చిన్నపిల్లలే కాదు వృద్ధులు కూడా వీటిని తినకూడదని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. అలాగే కొన్నిసార్లు తల్లిదండ్రులు పిల్లలకు ఇలాంటి మాంసాన్ని తినిపిస్తారు. ఇది వారి ఆరోగ్యానికి అస్సలు మంచిది కాదు. ఇక మీరు కావాలంటే ఉడికించిన మాంసాన్ని పిల్లలకి తినిపించవచ్చు.



# అవగాహనతోనే క్యాన్సర్‌కు అడ్డుకట్ట



కాన్సర్ గురించి అవగాహన పెంపొందించడానికి, దాని నివారణ, గుర్తింపును, చికిత్సను ప్రోత్సహించేందుకు సెప్టెంబర్ 22 న ప్రపంచ క్యాన్సర్ రోగుల సంక్షేమ దినంగా జరుపుకుంటారు.'ఇంటర్నేషనల్ యూనియన్ ఎగెనెస్ట్ క్యాన్సర్ సంస్థ ప్రజలలోకి క్యాన్సర్ అవగాహనను తీసుకెళ్లేందుకు కృషి ప్రారంభించింది. ఆ సంస్థలో మొత్తం 100 దేశాలు, క్యాన్సర్ వ్యాధి మీద యుద్ధం చేస్తున్న 350 సంస్థలు సభ్యత్వం కలిగి ఉన్నాయి. వీరందరూ మీడియా ద్వారా క్యాన్సర్ వ్యాధి ప్రమాదాన్ని ప్రచారం చేయాలని పాలనా విధానాలలో క్యాన్సర్ వ్యతిరేక చర్యలు చేపట్టేల ప్రభుత్వాల మీద ఒత్తిడి తేవటం కూడా వారు చేస్తున్న పని.

అసలు క్యాన్సర్ అంటే ఏమిటి సాధారణంగా మన శరీరంలో కణ విభజనలు ఒక క్రమ పద్ధతిలో నియంత్రించ బడతాయి. కొన్ని సందర్భాలలో కణాల పెరుగుదలలో నియంత్రణ లేనందువల్ల కణాలు చాలా వేగంగా అస్తవ్యస్తంగా విభజన చెంది కణ సమూహాలను ఏర్పరుస్తాయి. ఈ కణ సమూహాలను 'కంతి' అంటారు. అటువంటి కొన్ని ప్రమాదకరమైన వాటిని కేన్సర్ అని వ్యవహరిస్తారు. ఈ రకమైన పెరుగుదలకు ఒక స్పష్టమైన విధి ఉండదు. కేన్సర్ గురించి అధ్యయనం చేసే శాస్త్రాన్ని 'ఆంకాలజీ' అంటారు. క్యాన్సర్ ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన వ్యాధి. క్యాన్సర్ మహమ్మారి ఏటా రూ.41, 17,000 కోట్లు హరిస్తూ ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతోంది. మూడింట రెండొంతుల క్యాన్సర్ మరణాలు పేద, మధ్యతరగతి దేశాల్లోనే సంభవిస్తున్నాయి. అందులో ఎక్కువ భాగం ముందుగా గుర్తించి చికిత్స అందించడం ద్వారా నయంచేయొచ్చని డబ్ల్యూహెచ్ఓ వెల్లడించింది. క్యాన్సర్ అనేది ఏ వయస్సు వారికైనా రావచ్చును. ఆడవారికి మగవారికి కూడ రావచ్చును. శరీరములో నోరు, గొంతు, ఎముకలు, రొమ్ము, చర్మము మున్నగు ఏ భాగానికి అయినా రావచ్చును.

శరీరంలో ఏదైనా అవయవానికి కేన్సర్ సోకితే తొలిదశలో లక్షణాలు అంతగా కనిపించవు. వ్యాధి సోకిన అవయవాన్ని బట్టి దీని నిర్ధరణ పరీక్షలు కూడా వేర్వేరుగా ఉంటాయి. కొన్ని రకాల క్యాన్సర్లనూ ఒకే విధమైన పరీక్షతో తెలుసు కోవడం సాధ్యం కాదు. క్యాన్సర్ అంటువ్యాధి కాదు. అలాగే వంశపారం పర్యంగా వచ్చే అవకాశం కూడా తక్కువే. అయితే, రొమ్ము, థైరాయిడ్, పెద్దపేగు, పాంక్రియాస్ క్యాన్సర్లు జన్యు పరంగా సంక్రమిస్తాయి. కుటుంబంలో ఎవరికైనా ఈ క్యాన్సర్లు వస్తే వచ్చే ప్రమాదం ఉంది. క్యాన్సర్‌ను తొలి దశలో గుర్తించక పోతే ఇతర భాగాలకూ వ్యాపించి, చికిత్సకు సైతం ఏమాత్రం తగ్గుముఖం పట్టవు. కాబట్టి దీనిపై అవగాహనతో ఎదుర్కొవాలి. కేన్సర్‌కు కారణాల్లో ఆధునిక జీవన శైలి ప్రధానమైంది. మద్యం, పొగతాగడం, ఆహార పదార్థాల్లో రంగులు వినియోగం, రసాయనాలు వాడటం, హార్మోన్లు అధికంగా వాడటం, అధిక బరువు, కాలుష్యం, క్రిమిసంహారకాలు, చికిత్సలో భాగంగా లేదా ప్రమాద వశాత్తు రేడియేషన్‌కు గురికావడం, తరచూ వేధించే ఇన్ఫెక్షన్లు.. ఇవన్నీ క్యాన్సర్‌కు కారకాలు. కొన్ని రకాల కేన్సర్లను రాకుండా వ్యాక్సిన్ వేసుకోవచ్చు. వాటిలో గర్భాశయ ముఖద్వార క్యాన్సర్‌కు ప్రధాన కారణం హెచ్‌పీవీ వైరస్. కాబట్టి దీనికి వ్యాక్సిన్ వేసుకుని నివారించ వచ్చు. 9 ఏళ్లు పైబడిన బాలికల నుంచి 40 ఏళ్ల మహిళల వరకు ఈ వ్యాక్సిన్ వేయించు కోవచ్చు. అలాగే అండాశయం, గొంతు క్యాన్సర్ రాకుండా కూడా ఇది అడ్డుకుంటుంది.

క్యాన్సర్ కణం ఒక్కొక్కరిలో ఒక్కోలా ఉంటుంది. కేన్సర్‌ను తొలి దశలోనే గుర్తించడం, దానికి ఇతర అవయవాలకు విస్తరించే గుణం ఉందా అనే అంశాలపై ఆధారపడి ఉంటుంది. సర్జరీ, మందులు, థెరపీలు కూడా దీనిపైనే ఆధారపడి ఉంటాయి. క్యాన్సర్‌ను జయించడం, త్వరగా గుర్తించడంతో పాటు ఆ కణితులు పరిమాణం, దశ, గ్రేడింగ్ కూడా చాలా ముఖ్యం. కాన్సర్‌కు వయసుతో సంబంధం లేదు. అన్ని వయసుల వారూ దీని బారిన పడే అవకాశాలు మెండుగా ఉంటాయి. కానీ చిన్నపిల్లల్లో వచ్చే క్యాన్సర్లను చాలా వరకు పూర్తిగా నయం చేయ గలిగినవే. అయితే, వయస్సు పెరిగేకొద్దీ కేన్సర్స్ వచ్చే ముప్పు ఎక్కువ. ఈ సమయంలో వచ్చే కేన్సర్ల తీవ్రత చాలా ఎక్కువగా ఉంటుంది. అందుకే కేన్సర్ చికిత్సను కూడా వయస్సును బట్టి నిర్ధరిస్తారు. క్యాన్సర్ కణాలను నిర్వీర్యం చేయడానికి కీమోథెరఫీ, రేడియో థెరఫీలతో పాటు ల్యాప్రోస్కోపిక్ పద్ధతిలో చేసే కీహోల్ సర్జరీలు కూడా నేడు అందుబాటులో ఉన్నాయి. సర్జరీ తర్వాత రేడియో, కీమో, హార్మోన్ థెరఫీ లాంటివి చేసినా, లేక థెరఫీల తర్వాత సర్జరీ చేసినా చికిత్స అంతటితో అయి పోయిందని భావించరాదు. క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించు కోవాలి.

క్యాన్సర్ కణం శరీరంలో ఎక్కడుందనే విషయం తెలుసు కోవడం కష్టం. ఏ అవయవానికి సోకిందనే అనుమానం ఉంటే దానికి సంబంధించిన పరీక్షలు వేర్వేరుగా ఉంటాయి. వీటిలో బయాప్సీ, యఫ్‌యన్‌ఏ టెస్ట్, బ్లడ్ మార్కర్స్, ఎక్స్-రే, సీటీ స్కాన్, యంఆర్ఐ, పీఈటీ స్కాన్ వంటివి అవసరాన్ని బట్టి చేస్తారు. అయితే సర్వైకల్ క్యాన్సర్‌ను పాప్‌స్మియర్ ద్వారా ముందుగా గుర్తించవచ్చు.

ప్రభుత్వాలు చర్యలలో భాగంగా పొగాకు వాడకంపై యుద్ధం ప్రకటించడం, సిగరెట్ తయారీ కంపెనీలు వ్యాపార ప్రకటనలు ఇవ్వటాన్ని నిషేధించాయి. అదే విధంగా బీడీ కట్టల మీద పుర్రె గుర్తు ముద్రణతో క్యాన్సర్ భయాన్ని ప్రజలలోకి తీసుకువెళ్ళ గలిగారు. మత్తు పానీయ ప్రకటనల మీద నిషేధం తీసుకు వచ్చారు. మన దేశంలో నోటి క్యాన్సర్ కేసులు అధికంగా నమోదవటానికి కారణం గుట్కా వాడకమే. భారత దేశంలో 80 శాతం మందికి క్యాన్సర్ ముందుగా గుర్తు పట్టలేక పోతున్నారు. క్యాన్సర్ పై అవగాహన పెరగాలి. లేటు వయస్సు వారికి ఎక్కువగా క్యాన్సర్ వస్తున్నది. నేడు లైఫ్ స్టైల్ మారింది. పొగాకు సంబంధిత వస్తువులు వాడటం వల్ల 40శాతం మందికి క్యాన్సర్ వస్తున్నదని తెలుస్తున్నది.

చికిత్సకు సంబంధించి నిర్ణయాలు మూడు విషయాలపై ఆధారపడి వుంటాయి. శరీర సాధారణ స్థితి, ఇతర జబ్బులు, కాన్సరు దశ, రోగి కోరిక, సమ్మతి. తొలిదశలో వున్న కాన్సర్లలో 70 నుంచి 90 శాతం కేసుల్లో నయం అయ్యే అవకాశం వుంది. కాన్సరు చికిత్సలో 19వ శతాబ్దం చివరిదశలో కాన్సరుకు శస్త్ర చికిత్స ప్రారంభమైంది. అయితే కాన్సరుకు శస్త్ర చికిత్స రానురాను వయస్సు పెరిగిన కొద్దీ తగ్గిపోతున్నది. రేడియేషన్ చికిత్స ఎక్రేను కనుగొన్న 1895 నుండి జరుప బడుతున్నది. వృద్ధుల్లో కాన్సరు జబ్బుకు రేడియేషన్ చికిత్సను ఎక్కువగా ఉపయోగిస్తున్నారు. కాన్సరుకు మందులతో చికిత్స 1950 నుండి ప్రారంభమైంది. వృద్ధుల్లో కాన్సరు చికిత్సకు మందులను ఎక్కువగా ఉపయోగిస్తున్నారు.క్యాన్సర్ కష్ట నష్టాల గురించి ప్రజలకు తెలియజేసి అవగాహన కల్పించాలి , కాన్సర్ వ్యాధిని నయం చేయడానికి శస్త్ర చకిత్స, రేడియేషన్, కీమోథెరపీ అవసరం. ఆరోగ్యపు అలవాట్లను, ఆహారపు అలవాట్లను 30 నుంచి 40 ఏళ్ల వయస్సు నుంచే ప్రారంభించాలి. తొలిదశలోనే కాన్సరును గుర్తించి చికిత్స పొందాలి. ధూమపానం, సురాపానం, గుల్కా, జర్దాకిల్లీలు మానాలి. పండ్లు, కూరగాయలు పీచు పదార్థం ఎక్కువగానూ, కొవ్వు తక్కువగానూ వుండే ఆహారాన్ని తీసుకోవాలి. కాన్సరు బారినుండి శరీరాన్ని రక్షించు కోవాలి. దీనికి స్క్రీనింగ్ పరీక్షలు జరపాలి.

# జుట్టు ఒత్తుగా పెరగాలంటే...

ఇటీవలలో వయసు తరహా లేకుండా ఆడవారిలో, మగవారిలో కూడా జుట్టు రాలే సమస్యలు విపరీతంగా పెరిగిపోతున్నాయి.. దీన్ని తగ్గించుకోవడం కోసం ఎన్నో కెమికల్స్ ఉన్న ప్రొడక్ట్స్ ని, హెయిర్ ఆయిల్స్ ,రకరకాల షాంపులు లను వాడుతూ ఉంటారు. అయితే వాటిలో ఎన్నో సైడ్ ఎఫెక్ట్స్ ఉంటాయి. అయితే ఈ సమస్య నుంచి బయట పడాలంటే మన వంట గదిలోనే ఉండే పదార్థాలతోనే ఈ టానిక్ తయారు చేసుకోవచ్చు.. దీనిని పది రోజులు వాడినట్లయితే జుట్టు రాలే సమస్య సులభంగా తగ్గిపోతుంది. ఈ చిట్కా కోసం మొదటగా రెండు చెంచాల బియ్యం ని తీసుకోవాలి. అయితే ఈ బియ్యం అన్ పాలీష్ అయితే మంచి ఫలితం ఉంటుంది. అలాగే బియ్యం నానబెట్టిన నీటిని కూడా వినియోగించడం వలన జుట్టు రాలడం సులభంగా తగ్గుతుంది. ఈ నీటిలో ఎన్నో పోషకాలు ఉంటాయి.అలర్జీలు, సైనస్ ఇన్ఫెక్షన్, ముక్కులోపలి భాగం వాచిపోవడం, అడినాయిడ్స్ అన్నీ కూడా శ్వాస మార్గానికి అడ్డంకులే కారణమంటున్నారు. మధ్య వయసు, ఆపై వయసుకు వచ్చిన తర్వాత గొంతు భాగం సన్నబడుతుంది. దీనివల్ల గురక రావడానికి అవకాశం ఉంటుంది. అలాగే మహిళలతో పోలిస్తే పురుషుల్లో గురక సమస్య ఎక్కువగా వస్తుంది. వాయు నాళాలు తక్కువ వ్యాకోచంతో ఉంటాయి. అధిక బరువు ఉండడం వల్ల మెడ, గొంతు భాగంలో అధిక బరువు పడినా గురకకు దారితీస్తుంది. సైనస్ సమస్యలో ముక్కు నాసికా కుహరములు జామ్ అవుతాయి. దీంతో గాలి కష్టంగా వెళ్లాల్సి వచ్చి శబ్దం బయటకు వస్తుంది. మద్యం, పొగతాగడం, ట్రాంక్విలైజర్ ఔషధాలైన లోరజ్ పామ్, డైజిపామ్ కండరాలకు పూర్తి విశ్రాంతిని కలిగిస్తాయి. దానివల్ల కూడా గురక రావచ్చు. ముఖ్యంగా కార్పొరేట్ ఉద్యోగుల్లో ఎక్కువమంది ఇలా గురక సమస్యతో బాధపడుతుంటారట. దీనికి కారణం పని ఒత్తిడే.

కావున ఇది జుట్టుకి చాలా బాగా ఉపయోగపడుతుంది. తరువాత రెండు చెంచాల మెంతులను వేసుకోవాలి. ఈ మెంతులు జుట్టు పొడిబారకుండా చేసి జుట్టు రాలే సమస్యను తగ్గిస్తుంది. అలాగే జుట్టుకి కావలసిన పోషకాలను కూడా అందిస్తుంది. అదేవిధంగా జుట్టుకి మార్చరైజర్ గా కూడా సహాయపడుతుంది. తరువాత రెండు చెంచాల లవంగాలు కూడా తీసుకోవాలి. ఈ లవంగాలు జుట్టు పొడవుగా ఒత్తుగా పెరగడమే కాకుండా ఈ సమస్యని శాశ్వతంగా పరిష్కరిస్తుంది. ఒక గిన్నె తీసుకొని దాన్ని స్టవ్ పైన పెట్టి ఒక కప్పు నీళ్లు పోసుకోవాలి. వాటిలో మనం ముందుగా తీసుకున్న లవంగాలు, మెంతులు, బియ్యం వేసుకోవాలి. వేసుకొని వాటిని బాగా మరిగించుకోవాలి. ఒక గ్లాసు నీళ్లు అర గ్లాస్ అయ్యేవరకు మరిగించి పసుపు కలర్ లో వచ్చిన తర్వాత స్టవ్ ఆపుకోవాలి. తదుపరి ఈ నీటిని వడకట్టుకొని చల్లార్చుకోవాలి. తర్వాత దీనిని స్ప్రే బాటిల్ లో పోసుకొని. జుట్టు మొత్తానికి స్ప్రే చేసుకోవాలి. అయితే దీనిని తప్పక చల్లారిన తర్వాతనే స్ప్రే చేయాలి. ఈ టానిక్ జుట్టుకి చాలా బాగా సహాయపడుతుంది.

ఈ టానిక్ ను నిత్యము జుట్టుకి స్ప్రే చేసుకోవచ్చు.. ఇలా చేసిన పది నిమిషాల పాటు మసాజ్ చేసుకోవాలి. తరువాత ఈ విధంగా పది రోజుల వరకు వాడుకోవడం వలన జుట్టు రాలే సమస్య తగ్గిపోయి జుట్టు పొడవుగా ఒత్తుగా పెరుగుతుంది. అదేవిధంగా ఇన్ఫెక్షన్స్ దురద చుండ్రు లాంటి ఇబ్బందులు కూడా దూరం అవుతాయి. మా జుట్టు బాగా రాలిపోతుంది. అనుకున్న వారు ఈ టానిక్ ని ఒకసారి వాడి చూడండి.. మీ జుట్టు చాలా బాగా పెరుగుతుంది. ఈ టానిక్ వాడడం వల్ల ఎటువంటి సైడ్ ఎఫెక్ట్స్ ఉండవు. ఎందుకంటే దీనిలో ఎటువంటి కెమికల్స్ ఉండవు. ఈ టానిక్ ని చిన్న వయసు నుండి పెద్ద వయసు వారి వరకు అలాగే పురుషులు కూడా దీనిని చాలా బాగా వాడుకోవచ్చు.. దీనిని వాడడం వలన జుట్టు ఎంత పల్చగా ఉన్న కూడా జుట్టు ఒత్తుగా పెరుగుతుంది.కావున ఈ జుట్టు రాలే సమస్య ఉన్నవారు దీన్ని తప్పక వాడండి.

# మెడపై నలుపును అందంగా మార్చే టిప్స్

చాలా మంది చూడటానికి చాలా అందంగా వుంటారు. వారి ముఖం కాంతివంతంగా ఉంటుంది. కానీ వారి మెడ మాత్రం చాలా నల్లగా ఉంటుంది. అలా ఉంటే చూపరులను సరిగ్గా ఆకట్టుకోలేరు.ముఖం తెల్లగా ఇంకా అందంగా ఉండి మెడ నల్లగా ఉన్న తర్వాత చూడటానికి చాలా విచిత్రంగా అందవిహీనంగా కనిపిస్తారు.చాలా ప్రయత్నాలు చేసిన తర్వాత కూడా ఆ నలుపు అస్సలు వదిలించుకోవడం చాలా కష్టం. మీరు కూడా ఇలాంటి నల్లని మచ్చతో ఇబ్బంది పడుతుంటే.. కొన్ని హోం రెమెడీస్‌తో పరిష్కరించుకోవచ్చు. వీటిని పాటించడం ద్వారా మీరు కొన్ని రోజుల్లో నల్లని మెడను వదిలించుకోవచ్చు. మీరు నల్లటి మెడపై మచ్చను తొలిగించుకునేందుకు.. పటిక, బేకింగ్ సోడా, రోజ్ వాటర్ మిశ్రమాన్ని కూడా ఉపయోగించవచ్చు. ఇది మెడలోని నలుపును సులభంగా పోగొట్టడానికి కూడా సహాయపడుతుంది.మెడ నలుపును పోగొట్టడానికి (క్లీన్ డార్క్ నెక్) ఒక చెంచా పటిక పొడిని తీసుకుని అందులో సమాన పరిమాణంలో ముల్తానీ మిట్టి కలపాలి. దీని తరువాత, 1 టీస్పూన్ రోజ్ వాటర్, 1-2 టీస్పూన్ నిమ్మరసం మిక్స్ చేసి పేస్ట్ సిద్ధం చేయండి. దీని తరువాత, ఈ పేస్ట్‌ను నల్ల మెడ, శరీరంలోని ఇతర భాగాలపై బాగా రాయండి. పేస్ట్ అప్లై చేసిన తర్వాత 15-20 నిమిషాల పాటు అలాగే ఉంచి బాగా ఆరనివ్వాలి.

పటిక, ముల్తానీ మిట్టి పేస్ట్ అప్లై చేసిన 20 నిమిషాల తర్వాత శుభ్రమైన నీటితో శుభ్రం చేసుకోండి. అయితే, ఈ సమయంలో సబ్బును అస్సలు ఉపయోగించకూడదని గుర్తుంచుకోండి. మెడ కడగడానికి నీటిని మాత్రమే ఉపయోగించాలి. ఎలాంటి క్రీములు, రసాయనాలు, పౌండర్లు వాడకూడదు.మెడ నలుపును తొలగించడానికి.. మీరు ఈ రెమెడీని వారానికి 3-4 సార్లు క్రమం తప్పకుండా చేయాలి. అయితే మరింత అద్భుతమైన ఫలితాల కోసం నిద్రపోయే ముందు దీన్ని ఉపయోగించండి. దీంతో మెడలోని నలుపు త్వరగా తొలగిపోతుంది.

# సమంత ఆరోగ్యంపై వదంతులు..

సెలబ్రెటీల విషయంలో చీమకుట్టినా వార్త అయిపోతుంది. అలాంటి వారిపై గాలివార్తలు కూడా వైరల్ అవుతుంటాయి. అలా వదంతులను ఎదుర్కొంటున్న వారిలో నటి సమంత ఒకరు. ఈమె షూటింగ్‌లో పాల్గొన్నా లేకపోయినా వార్తే. మనస్పర్థల కారణంగా టాలీవుడ్ నటుడు నాగచైతన్య నుంచి విడిపోయిన తర్వాత సమంత గురించి రకరకాల ప్రచారం ట్రోలింగ్ అవుతుందనే చెప్పాలి. ఆమె అందాలారబోత దృశ్యాలను సామాజిక మాధ్యమాల్లో తరచూ విడుదల చేయడం కూడా ఇందుకు ఒక కారణం కావచ్చు. ఆ మధ్య కాస్త విరామం తీసుకున్న సమంత తన స్నేహితురాలితో కలిసి విదేశాలు చుట్టి వచ్చింది. ఆ సమయంలో ఆమె స్కిన్ సమస్యతో బాధపడుతోందనే ప్రచారం హోరెత్తింది. దీంతో ఆమె మేనేజర్ స్పందిస్తూ సమంత సంపూర్ణ ఆరోగ్యంతో ఉన్నారని స్పష్టం చేశారు. అలాంటిది ఈ బ్యూటీ గురించి ఇప్పుడు మరోసారి అలాంటి వార్త నెట్టింట్లో హల్ చల్ చేస్తోంది. పాలీమర్ ఫోర్స్ లైట్ ఎరప్షన్ అనే స్కిన్‌కు సంబంధించిన వ్యాధితో బాధపడుతోందని, దీంతో మరోసారి షూటింగ్‌లకు బ్రేక్ ఇచ్చి చికిత్స కోసం అమెరికాకు వెళ్లడానికి సిద్ధమవుతుందని ప్రచారం జరుగుతోంది. ఈ కారణంగా ఆమె విజయ్ దేవరకొండతో నటిస్తున్న ఖుషి చిత్ర షూటింగ్‌లో బాధింపునకు గురైందని సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతోంది. కాగా సమంత ప్రధాన పాత్రలో నటించిన శాకుంతల చిత్రం షూటింగ్ పూర్తి చేసుకుని ప్రస్తుతం గ్రాఫిక్స్ వర్క్‌ను జరుపుకుంటోంది. అదేవిధంగా యశోద చిత్రం కూడా నిర్మాణాంత కార్యక్రమాల దశలో ఉంది. సమంత అమెరికా నుంచి తిరిగి వచ్చిన తర్వాత ఖుషి చిత్రంలో పాల్గొంటుందనే వార్త సామాజిక మాధ్యమాల్లో హల్‌చల్ చేస్తోంది. అయితే ఇందులో నిజం ఎంత అన్నది తెలియాల్సి ఉంది.

# నయా సినిమా షూటింగ్ షురూ..

అక్కినేని నాగ చైతన్య, వెంకట్ ప్రభు వంటి క్రేజీ కాంబినేషన్‌లో సినిమా ప్రకటన వెలువడినప్పటి నుంచే క్యూరియాసిటీని పెంచింది. ఈ చిత్రానికి ఎన్‌సి 22 అనే వర్కింగ్ టైటిల్ పెట్టారు. నాగచైతన్య తొలి తెలుగు-తమిళ ద్విభాషా చిత్రమిది కావడం విశేషం. అలాగే డైరెక్టర్ వెంకట్ ప్రభుకి కూడా ఇది తొలి తెలుగు సినిమా కూడా మరో విశేషం. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ ఇటీవల పూజా కార్యక్రమంతో ప్రారంభమైంది. ఈ చిత్రంలో నాగ చైతన్యకు జోడీగా కృతి శెట్టి నటిస్తోంది. ఈ చిత్రానికి సంగీత దర్శకులైన తండ్రీ కొడుకులు మాస్ట్రో ఇళయరాజా, యువన్ శంకర్ రాజా సంయుక్తంగా సంగీతం అందించడం ఈ చిత్రానికి ఉన్న మరో ప్రత్యేకత. అలాగే వీళ్ళిద్దరూ కలసి చేస్తున్న మొదటి సినిమా కావడంతో ఈ కాంబినేషన్‌లో చార్ట్‌బస్టర్ ఆల్బమ్ ఖాయమనే ధీమాతో మేకర్స్ ఉన్నారు. నాగ చైతన్య అభిమానులు, ప్రేక్షకులు ఈ సినిమా అప్‌డేట్ కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ నేపథ్యంలో దీనికి సంబంధించి అదిరిపోయే అప్డేట్ వచ్చింది.'అక్కినేని నాగేశ్వరరావు గారి దివ్య ఆశీస్సులతో.. అప్‌డేట్‌ను ప్రకటిస్తున్నాం. నేటి (బుధవారం) నుండి ఎన్‌సి 22 యాక్షన్ బిగిన్స్' అని ప్రకటించారు మేకర్స్. ఈ సందర్భంగా నాగ చైతన్యకి సంబంధించిన ఓ ఆసక్తికర పోస్టర్‌ను కూడా రిలీజ్ చేశారు. ఇది అందరినీ సర్ ప్రైజ్ చేయడంతో పాటు మరింత ఆసక్తిని పెంచింది.నాగ చైతన్య అప్పిరియన్స్, లుక్ రివీల్ చేయకుండా పోస్టర్ డిజైన్ చేశారు. పోస్టర్‌లో నాగ చైతన్యపై కొన్ని టార్గెట్‌లు ఉండటం గమనించవచ్చు. పోస్టర్ రెడ్ అండ్ బ్లాక్ కలర్స్‌లో పవర్ ఫుల్ వైబ్స్‌ని కలిగి ఉంది.ఇంకా టైటిల్ నిర్ణయించని ఈ చిత్రాన్ని శ్రీనివాస సిల్వర్ స్క్రీన్‌పై శ్రీనివాస చిట్టూరి నిర్మిస్తున్నారు.

# నీతోనే నీతోనే.. నేనెపుడు

దర్శకుడు తేజ ప్రస్తుతం 'అహింస' అనే యూత్‌ఫుల్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌ను రూపొందిస్తున్నారు. ఇందులో నూతన నటీనటులు ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. ఇప్పటికే చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ సినిమా ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుపుకుంటోంది. ఈ సినిమా ప్రొమోషన్స్‌ని చాలా వినూత్నంగా చేస్తున్నారు.

# హీరో యశ్ ఇకనైనా స్పందించేనా..?

కేజిఎఫ్ సినిమాతో ఓవర్ నైట్ కి స్టార్ హీరోగా మారిపోయారు హీరో యశ్. ప్రస్తుతం తన చేస్తున్న సినిమా ఏంటి ఎక్కడున్నాడు అనే విషయం పై అభిమానులు చాలా ఆత్రుతగా ఎదురుచూస్తున్నారు. అయితే ఇప్పటివరకు ఈ హీరో గురించి ఎక్కడ ఎలాంటి ఊసే కనిపించలేదు.. ఎందుచేత అంటే ఇప్పటివరకు అతడు తన తదుపరి సినిమాల ప్రసక్తి తీసుకురాలేదు. ప్రభాస్ బాహుబలి సినిమా తర్వాత వరుసగా సినిమాలు చేస్తూ పాన్ ఇండియా హీరోగా పేరుపొందారు. కానీ హీరో యశ్ మాత్రం ఆ విషయంలో ప్లానింగ్ లేకుండా వ్యవహరిస్తున్నారని ఆయన అభిమానుల సైతం ఆవేదనని వ్యక్తం చేస్తున్నారు. కే జి ఎఫ్-2 సినిమా విడుదలై చాలా నెలలు కావస్తున్నప్పటికీ కూడా ఇప్పటివరకు తన తదుపరి సినిమా గురించి ఎలాంటి అప్డేట్ ప్రకటించలేదు హీరో యశ్. ఇక శంకర్ డైరెక్షన్ లో భారీ బడ్జెట్ సినిమా ఉంటుంది అని ఇటీవల వార్తలు వినిపించాయి కానీ అందులో ఎలాంటి నిజం లేదని కన్నడ మీడియా వర్గాలనుంచి సమాచారం తెలుస్తున్నది.. కన్నడలో ఒక ప్రముఖ డైరెక్టర్ 100 కోట్లు బడ్జెట్ సినిమాని చేసేందుకు ముందుకు వచ్చినట్లుగా వార్తలు వినిపించాయి కానీ ఈ హీరో యశ్ మాత్రం చాలా సంతృప్తిగా లేకుండా ఆ సినిమాను ఓకే చెప్పడానికి సందేహిస్తున్నట్లుగా సమాచారం. అయితే మరికొన్ని రోజులు ఈ హీరో అభిమానులు వెయిట్ చేయాల్సిందే అన్నట్లుగా వార్తలు వినిపిస్తూ ఉన్నాయి.ఎందుకు హీరోలను చూసి హీరో యశ్ తన ప్లానింగ్ ను మార్చుకోవాలని ఆయన అభిమానుల సైతం కోరుకుంటూ ఉన్నారు ఇప్పటికే తన కెరియర్ చాలా నష్టపోయారని ఇప్పుడు వచ్చిన స్టార్డంతో నైనా మంచి సినిమాలను చేసుకుంటే తప్ప పాపులారిటీ అలాగే కొనసాగదని తెలియజేస్తున్నారు అభిమానులు. ఇక పలు సందర్భాలలో హీరో ఎస్ఐ కూడా కన్నడ మీడియాలో తీవ్రమైన విమర్శలు కూడా వినిపించాయి.. అయినా కూడా ఈ విషయాలపై ఏ విధంగా స్పందించలేదు హీరో యశ్.

# విజయ్ దేవరకొండ ఇంట్రెస్టింగ్ కామెంట్?

తెలుగు సినీ ఇండస్ట్రీ లో మొదట చిన్న చిన్న పాత్రల లో నటిస్తూ ఆ తర్వాత హీరోగా ఎదిగిన వారిలో హీరోవిజయ్ దేవరకొండ కూడా ఒకరిని చెప్పవచ్చు..ఆ తరువాత పెళ్లి చూపులు సినిమాతో మంచి ఇమేజ్ ని ఏర్పరచుకున్నారు విజయ్ దేవరకొండ. ఆ వెంటనే అర్జున్ రెడ్డి, గీతా గోవిందం, టాక్సీవాలా వంటి సినిమాలతో మంచి విజయం సాధించారు. ఇక తర్వాత వచ్చిన ఏ సినిమా కూడా అంతగా సక్సెస్ అందుకోలేకపోయాయి. కానీ వరుస అవకాశాలు మాత్రం వెళ్ళబడుతూనే ఉన్నాయి ఈ హీరోకి. ఆగస్టు 25వ తేదీన ప్రపంచవ్యాప్తంగా లైగర్ సినిమాని విడుదల చేయగా ఈ సినిమా భారీ డిజాస్టర్ ను చవి చూసింది. ఇందులో బాలీవుడ్ హీరోయిన్ అనన్య పాండే ,మైక్ టైసన్, రమ్యకృష్ణ కూడా నటించారు. అయితే ఈ సినిమా విడుదలైన తరువాత విజయ్ దేవరకొండ సోషల్ మీడియాకు కాస్త దూరంగా ఉన్నారు. అయితే ఇన్ని రోజులకు తాజాగా ఒక వీడియోను షేర్ చేస్తూ సినిమా కోసం పడిన కష్టాన్ని వర్కౌట్ రూపంలో చేసిన వీడియోను చేత షేర్ చేస్తూ.. కష్టపడి పనిచేయడం మిమ్మల్ని మీరు ప్రోత్సహించుకోండి అంటే ఇలాంటి వాటితోనే కొత్త నైపుణ్యాలు నేర్చుకోండి అంటే తప్పులను సరి చేసుకోండి అన్నట్టుగా క్యాప్షన్ ని తెలియజేసినట్లుగా తెలుస్తోంది. లైగర్ సినిమా కోసం విజయ్ దేవరకొండ పడిన కష్టాన్ని ఈ విడియో చూస్తే ఎంత కష్టపడ్డాడోని చెప్పవచ్చు. ముఖ్యంగా తనను అథ్లెట్ గా కనిపించడం కోసం తనను తాను మార్చుకున్నాడు. ఈ చిత్రాన్ని ధర్మ ప్రొడక్షన్ పై ఛార్మి, పూరి జగన్నా కరణ్ జోహార్ సంయుక్తంగా నిర్మించడం జరిగింది. ప్రస్తుతం విజయ్ దేవరకొండ సమంత తో కలిసి ఖుషి సినిమాలో నటిస్తున్నారు. విజయ్ దేవరకొండ షేర్ చేసిన ఈ వీడియో కాస్త వైరల్ గా మారుతోంది. తాజాగా మ్యూజికల్ ప్రమోషన్స్‌లో భాగంగా ఫస్ట్ సింగిల్ 'నీతోనే నీతోనే'ని విడుదల చేశారు. ఆర్‌పి పట్నాయక్ ఈ పాటని మనసుని హత్తుకునే మెలోడిగా కంపోజ్ చేశారు. సిద్ శ్రీరామ్ తన బ్రిలియంట్ వాయిస్‌తో మెస్మరైజ్ చేయగా, సత్య యామిని వాయిస్ పాటకు మరింత మాధుర్యాన్ని ఇచ్చింది.'కలలో అయినా..కలయికలో అయినా..కలిసుండని కాలాలైనా..నీతోనే నీతోనే.. నేనెపుడు..నాతోనే నాతోనే నువ్వేపుడు'..

# జమ్మూ- కాశ్మీర్‌లో చూడాల్సిన ప్రదేశాలు

జమ్మూ-కాశ్మీర్‌లోని వైష్ణో దేవి దర్శనం కోసం వెళుతున్నట్లయితే, అక్కడికి సమీపంలో ఉన్న కొన్ని అద్భుతమైన ప్రదేశాలను కూడా సందర్శించవచ్చు.హిందూ మతంలో వైష్ణో దేవి యాత్రకు చాలా ప్రాముఖ్యత ఉంది. ఇక్కడ చాలా మంది భక్తుల కోరికలు నెరవేరుతాయని విశ్వసిస్తారు. అందుకే వైష్ణో దేవి దర్శనం కోసం ప్రతి సంవత్సరం లక్షలాది మంది భక్తులు దేశనలుమూలల నుంచి ఇక్కడికి వస్తుంటారు. ముఖ్యంగా నవరాత్రుల రోజుల్లో ఎక్కువ మంది సందర్శకులు ఇక్కడికి చేరుకుంటారు. ఈ సంవత్సరం నవరాత్రులు సెప్టెంబర్ 26 నుండి అక్టోబర్ 4 వరకు మరియు దసరా అక్టోబర్ 5 న జరుపుకుంటోన్న సందర్భంగా ఇక్కడికి దగ్గరలో ఉన్న కొన్ని పర్యాటక అందాలను పలకరిద్దాం.

పట్నీతోప్: వైష్ణో దేవాలయం ఆధ్యాత్మికతకు కేంద్రంగా గుర్తింపు పొందితే, ఇక్కడికి దగ్గరలో ఉన్న పట్నీతోప్ పర్యాటక ప్రదేశంగా ప్రసిద్ధి పొందింది. ఈ ప్రాంతమంతా సహజ సిద్దమైన ప్రకృతి సంపదతో నిండి ఉంటుంది. హిమాలయాల ఒడిలో ఉన్న దట్టమైన దేవదారు మరియు ఎత్తైన పర్వతాల మధ్య దాగిన పట్నీతోప్ అందాలు మాటల్లో చెప్పలేం. ఇక్కడికి వచ్చే పర్యాటకులు పారాగ్లైడింగ్, రాక్ క్లైంబింగ్, ట్రెక్కింగ్ మొదలైన అనేక సాహస క్రీడలను మనసారా ఆస్వాదించవచ్చు. చలికాలంలో ఇక్కడికి వెళితే మంచు కురుస్తుంది. నవరాత్రి రోజుల్లో, వైష్ణో మాత సందర్శించడానికి వచ్చే భక్తులతోపాటు దాదాపు అన్ని రకాల పర్యాటకులు ఖచ్చితంగా ఇక్కడ సందర్శనకు చేరుకుంటారు. కత్రా నుండి పట్నీతోప్‌కి సుమారు గంట ప్రయాణం చేస్తే సరిపోతుంది.

సనాసర్: వైష్ణో దేవి ఆలయం సందర్శించిన తర్వాత కుటుంబసమేతంగా ఏదైనా హిల్ స్టేషన్‌ని సందర్శించాలనుకుంటే మాత్రం నేరుగా సనాసర్ చేరుకోవాలి. ఈ అందమైన ప్రదేశాన్ని మనసారా ఆస్వాదించేందుకు చాలా ప్రకృతి అందాలు మిమ్మల్ని ఆహ్వానిస్తాయి. ఇక్కడి పారాగ్లైడింగ్, బోట్ రైడ్ మరియు రాక్ క్లైంబింగ్ వంటి అనేక ఇతర సాహస క్రీడలను ఆస్వాదించవచ్చు. అంతేకాదు, ఇక్కడి కాశ్మీరీ సంస్కృతిని దగ్గరగా చూసేందుకు ఈ ప్రదేశం సరైన ఎంపిక. కత్రా నుండి దాదాపు రెండు గంటలు ప్రయాణం చేయడం ద్వారా సనాసర్ చేరుకోవచ్చు.బాటోట్: బాటోట్ చాలా అందమైన మరియు ప్రసిద్ధ హిల్ స్టేషన్. చీనాబ్ నది ఒడ్డున ఉన్న ఈ ప్రదేశానికి సుదూర ప్రాంతాల నుండి పర్యాటకులు వస్తుంటారు. ఇక్కడ అనుభవించే విశ్రాంతి క్షణాలు జీవితంలో మర్చిపోలేని అనుభూతులను అందిస్తాయి. ఎత్తుపల్లాల పచ్చిక మైదానాల్లో తిరగడంతో పాటు ఇక్కడి అటవీప్రాంతంలో క్యాంపింగ్ అదనపు ఆకర్షణగా చెప్పొచ్చు. ఇది కాకుండా, ఇక్కడ ట్రెక్కింగ్ కూడా ఆనందించవచ్చు. కత్రా నుండి బాటోట్‌కు 81 కిలోమీటర్లు. అలాగే, పట్నీతోప్ నుండి 12 కిలోమీటర్ల దూరంలో బాటోట్ ఉంటుంది.ఝజ్జర్ కోట్లి: ఝజ్జర్ కోట్లి వైష్ణో దేవాలయం చుట్టుపక్కల చూడవలసిన ఉత్తమమైన మరియు అందమైన ప్రదేశాలలో ఒకటి. ఇక్కడి ప్రకృతి అందాలు సందర్శకులను మంత్రముగ్ధులను చేస్తాయి. అందుకే ఈ ప్రాంతం కుటుంబసమేతంగా గడిపేందుకు అనువైన పిక్నిక్ స్పాట్‌గా ప్రసిద్ధి పొందింది. మీరు ఇక్కడ అడ్వెంచర్ గేమ్‌లను కూడా ఆస్వాదించవచ్చు. వైష్ణో దేవాలయం నుండి ఝజ్జర్ కోట్లి దాదాపు 31 కిలోమీటర్లు ఉంటుంది.

# జర్నలిస్టులకు ఆదర్శం విద్వాన్ విశ్వం



రాజకీయం, సాహిత్యం, పత్రికా రచనల మూర్తిమంతం విద్వాన్ విశ్వం. తరిమెల నాగిరెడ్డి, నీలం రాజశేఖరరెడ్డి వంటి వామపక్ష రాజకీయ వాదుల సాహచర్యంతో కమ్యూనిస్టుగా తన రాజకీయ జీవితం ఆరంభించిన స్వాతంత్ర్య సమరయోధుడు విశ్వం. సంస్కృతం, ఆంగ్లం, తెలుగు భాషల్లో పండితులు. చిలుకూరి నారాయణరావు వంటి భాషా శాస్త్రజ్ఞుల శిష్యులుగా మద్రాసులో విద్వాన్ విశ్వం అయ్యారు. ఉన్నత విద్యాభ్యాసం కోసం బెనారస్ వెళ్ళిన విశ్వానికి మదన మోహన మాలవ్యా లాంటి ప్రముఖుల ప్రశంసలకు పాత్రుడైనాడు. ఓ బళ్ళారిలో "ఆకాశవాణి" రహస్య పత్రికను నడిపినందుకు జైలు శిక్ష అనుభవించారు. మీజాన్, ప్రజాశక్తి, ఆంధ్రప్రభ, ఆంధ్రజ్యోతి పత్రికల్లో వివిధ హోదాల్లో పనిచేశాడు. విద్వాన్ విశ్వం (అక్టోబర్ 21, 1915 – అక్టోబర్ 19, 1987) 1915, అక్టోబర్ 21న అనంతపురం జిల్లాలో తరిమెల గ్రామంలో ఒక విశ్వ బ్రాహ్మణ కుటుంబంలో జన్మించాడు. ఆయన పూర్తి పేరు మీసరగండ విశ్వరూపాచారి. విశ్వం స్వగ్రామంలో చిన్నతనంలో రామాయణం శంకర శాస్త్రి వద్ద సంస్కృతం నేర్చుకున్నాడు. సంప్రదాయ పద్ధతిలో కర్నూలు, ప్రొద్దుటూరులలో సంస్కృత కావ్య నాటక అలంకారాలను, తర్క శాస్త్రాన్ని అభ్యసించాడు. మద్రాసు విశ్వ విద్యాలయం నుండి సంస్కృతం లో, ఆంధ్రంలోనూ విద్వాన్ పట్టా పుచ్చుకున్నాడు. అనంతపురంలో చిలుకూరు నారాయణ రావు వద్ద శిష్యరికం చేశాడు. కాశీ విశ్వ విద్యాలయంలో పరిశోధన చేస్తూ అనారోగ్యం వలన పూర్తి చేయలేక పోయాడు. కాశీ నుండి అనంతపురం తిరిగి రాగానే తరిమెల నాగిరెడ్డితో కలిసి రాజకీయ కార్యకలాపాలు ప్రారంభించాడు. ప్రజలను చైతన్య పరచటానికి గ్రంథ ప్రచురణ అవసరమని భావించి నవ్య సాహిత్యమాల అనే ప్రచురణ సంస్థ ఏర్పాటు చేసి నవ్యసాహితి అనే పత్రికకు సంపాదకత్వం వహించాడు. ఫాసిజం మొదలైన అంశాలపై పుస్తకాలను ప్రచురించాడు. దానితో బ్రిటీషు ప్రభుత్వం రాజద్రోహం క్రింద తరిమెల నాగిరెడ్డిని, విద్వాన్ విశాన్ని అరెస్టు చేసి మొదట బళ్ళారిలోని అల్లీపూర్ జైల్లోనూ ఆ తర్వాత తిరుచిరాపల్లి జైలు లోనూ నిర్బంధించింది. తిరుచిరాపల్లి జైలులో విశ్వం బెజవాడ గోపాలరెడ్డి వద్ద బెంగాలీ నేర్చుకున్నాడు. ఈ జైలులో రాజాజీ, టంగుటూరి ప్రకాశం వంటి నాయకుల సాహచర్యం లభించింది. ఈయన అనంతపురం జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యదర్శిగా, రాయలసీమ కాంగ్రెస్ కమిటీ కార్యాలయ కార్యదర్శిగా, అనంతపురం జిల్లా జాతీయ సభకు, జిల్లా లోక జన సంఘానికి, మండల క్షామ నివారణ సభకు, జిల్లా ఆంధ్ర మహాసభకు ప్రధాన కార్యదర్శిగా,జిల్లా రైతు మహాసభకు ఉపాధ్యక్షుడుగా పనిచేశాడు. ఉద్యమం, ఉపన్యాసం మాత్రమే కాకుండా మరింత లోతుగా రాజకీయాలు శాస్త్ర పద్ధతిలో వివరించడానికి పత్రికారంగం వైపు దృష్టి సారించాడు. అడవి బాపిరాజు ఆహ్వానించడంతో మీజాన్ పత్రికలో 1945లో అసిస్టెంట్ ఎడిటర్గా చేరి కొంతకాలం పనిచేశాడు. తరువాత విజయవాడలో ప్రజాశక్తి దినపత్రికలో అసిస్టెంట్ ఎడిటర్గా సుమారు మూడు సంవత్సరాలు పనిచేశాడు. "మీజాన్" పత్రికలో రచనా వ్యాసంగం, "ప్రజాశక్తి"లో సంపాదకత్వం పాండితీ భాషలోనే సులభ శైలిని సాధించ గలిగినా, పరిపాలనా యంత్రాంగపు నిర్బంధాలకు గురయ్యాడు. తర్వాత మద్రాసుకు తరలి వెళ్ళి అక్కడ బాల భారత్ విద్యాలయంలో సంపాదకుడిగా కొన్నాళ్ళు పనిచేశాడు. 1952 ఆగష్టు 15న ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక ప్రారంభమైనపుడు దానిలో ఎడిటర్ ఇన్చార్జ్గా చేరి 1959 వరకు పనిచేశాడు. 1959లో ఆంధ్రపత్రిక దినపత్రికలో అసిస్టెంట్ ఎడిటర్గా కొంతకాలం పనిచేసి 1960లో విజయవాడకు వచ్చి ఆంధ్రజ్యోతి దినపత్రికలో అసోసియేట్ ఎడిటర్గా పని చేశాడు. మళ్ళీ 1963లో ఆంధ్రప్రభ దినపత్రికకు అసోసియేట్ ఎడిటర్ చేరాడు. 1967లో ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రికకు సంపాదకుడిగా మారాడు. ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రికలో పదవీ విరమణ చేసిన తరువాత 1981నుండి తిరుమల తిరుపతి దేవస్థానం ప్రచురణల విభాగానికి ప్రధాన సంపాదకునిగా వ్యవహరించాడు. ఈ సమయంలో విశ్వం కథా సరిత్సాగరాన్ని 12 సంపుటాలుగా తెనుగించాడు. "చందమామ"లో ద్విపద కావ్యం రూపంలో వ్రాసిన పంచతంత్ర కథలను బాపు బొమ్మలతో తి.తి.దే.ప్రచురణగా వెలువరించాడు. బ్రహ్మసూత్రాలు శంకరభాష్యం నాలుగు సంపుటాలను, అధర్వణ వేదాన్ని అనువాదం చేసి ప్రచురించాడు. శ్రీసాధన పత్రిక 1938–1939లో "విశ్వభావన"బీ ఆంధ్రప్రభ వారపత్రిక 1952–1959లో తెలుపు – నలుపుబీ ఆంధ్రపత్రిక దినపత్రిక 1958–1959లో "అవీ – ఇవీ"బీ ఆంధ్రజ్యోతి దినపత్రిక 1960–1962లో "ఇవ్వాళ"బీ ఆంధ్రజ్యోతి దినపత్రికలో టీకా–టిప్పణిబీ ఆంధ్రప్రభ దినపత్రిక 1962–1966, ఆంధ్రప్రభ వారపత్రిక 1967–1987లో మాణిక్య వీణ తదితర శీర్షికలను నిర్వహించారు. 1987 అక్టోబర్ 19వతేదీన తుది శ్వాస వదిలాడు. పత్రికారంగంలో ఉన్నత విలువలు నిలబెట్టిన విశిష్ట పాత్రికేయులుగా నేటి తరం పాత్రికేయులకు విద్వాన్ విశ్వం ఆదర్శప్రాయుడు. విశ్వం గురించి ప్రముఖుల అభిప్రాయాలు దాశరథి...మనస్సు విప్పి మాట్లాడి సాటి రచయితలను తన వాళ్ళుగా భావించి సాటివారి శ్రేయస్సుని కోరేవారు అరుదు. ఆ సద్గుణం మేము విశ్వంగారిలో చూశాము. డాక్టర్ సి. నా. రె...కన్నీటి సుడులెన్నో కూర్చి 'పెన్నేటి పాట'గా తీర్చి రాళ్ళలో మేల్కొల్పినావు రసదిగ్ధ భావామృతార్చి 'మాణిక్యవీణ'పై నీవు మత్యంగుళులు సాచినావుపదునైన లోకవృత్తాలు అదునెరిగి పలికించినావు! మిక్కిలినేని.... విశ్వం నిండుకుండ. తొణకరు, బెణకరు. భావాల్లో అతివాది. మాటల్లో మితవాది. నిగర్వి. మందహాసంతో అందర్నీ హుందాగా పలకరించే విశాలతత్వం. మెరమెచ్చుల కోసం ఎవర్నీ ఆకాశానికెత్తి పొగడరు. తాను నమ్మిన సత్యాన్ని నమ్రతగా అందలమెక్కిస్తారు.

## దాల్ సరస్సుపై తేలియాడే సబ్జీ బజార్

భారతదేశంలోని అతిపెద్ద పర్యాటక ఆకర్షణలలో ఒకటి కాశ్మీర్లో ఉన్న దాల్ సరస్సు. 18–22 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో విస్తరించి ఉన్న ఈ సరస్సు హౌస్బోట్లు, చెక్క బాల్కనీలు మరియు పిర్ పంజాల్ పర్వతాల పొగమంచు శిఖరాలను ప్రతిబింబిస్తుంది. మొఘల్ కాలంలో లేక్ షోర్ మొఘల్ చక్రవర్తుల వేసవి విడిదిగా గుర్తింపు పొందింది. లేక్ ఆఫ్ ఫ్లవర్స్గా కూడా పిలువబడే ఈ సుందరమైన సరస్సు తేలియాడే కూరగాయల మార్కెట్కు ప్రసిద్ధి చెందింది. ఈ దాల్ సరస్సుపై తేలియాడే మార్కెట్ ప్రత్యేకలు తెలుసుకుందాం. ఈ దాల్ సరస్సుపై తేలియాడే సబ్జీ బజార్ (కూరగాయల మార్కెట్ అని అర్థం) కాశ్మీర్ లోయలలో పర్యాటకులకు ప్రధాన ఆకర్షణ. ఇక్కడ మార్కెట్లో స్థానిక వ్యాపారులు పగటిపూట సరస్సు మధ్యలో గుమిగూడి, సూర్యరశ్మి నీటిని తాకుతున్న సమయానికి మాయమైనట్లు తమ వ్యాపారాన్ని ముగించేస్తారు. ఇది ప్రపంచంలో రెండవ అతిపెద్ద హోల్సేల్ మార్కెట్. వియత్నాంలోని మెకాంగ్ డెల్టాలో మొదటి తేలియాడే మార్కెట్ ఉంది. ఈ ఫ్లోటింగ్ మార్కెట్ ఫోటోను 1960లో జపాన్లో ప్రచురించబడిన ఒక టూరిస్ట్ గైడ్లో ఒక జపనీస్ ఫోటోగ్రాఫర్ ప్రదర్శించడంతో అంతర్జాతీయ దృష్టిని ఆకర్షించింది. ఇక్కడ విక్రయించే ఉత్పత్తులన్నీ ఇదే సరస్సులో ఉన్న ఫ్లోటింగ్ గార్డెన్స్లో ఉత్పత్తి చేయబడతాయి.

కటక్ చండీ ఆలయం: కటక చండీ ఆలయాన్ని కటక్ ఆలయం అని కూడా పిలుస్తారు. ఇది హిందూ దేవత చండికకు అంకితం చేయబడింది. మహానది ఒడ్డున ఉన్న ఈ దేవాలయం గజపతి వంశ నిర్మాణ శైలికి అద్భుతమైన ఉదాహరణ. దుర్గాపూజ, కాళీపూజ మరియు దసరా పండుగల సమయంలో ఆలయాన్ని సందర్శించడానికి సుదూర ప్రాంతాలనుంచి సందర్శకులు ఎక్కువ సంఖ్యలో వస్తుంటారు. ఈ ఆలయం ఉత్కళ బ్రాహ్మణుల పూజారులచే నిర్వహించబడుతుంది. ఎప్పటికప్పుడు నవీకరించబడుతోన్న ఈ పురాతన ఆలయం నిత్యం సందర్శకులతో రద్దీగా దర్శనమిస్తుంది.భిటార్కనికా వన్యప్రాణుల అభయారణ్యం:కటక్ సమీపంలోని అత్యంత ప్రసిద్ధ ఆకర్షణలలో ఒకటి భిటార్కనికా వన్యప్రాణుల అభయారణ్యం. మొత్తం 672 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో విస్తరించి ఉన్న ఈ అభయారణ్యం అంతరించిపోతున్న ఎన్నో అరుదైన జీవజాతులకు ఆవాసంగా నిలుస్తోంది. ముఖ్యంగా భారీ ఉప్పునీటి మొసలి, తెల్ల మొసలి, ఇండియన్ పైథాన్, వాటర్ మానిటర్ లిజార్డ్స్, బ్లాక్ ఐబిస్, ది స్పెక్లాల్డ్ కోబ్రా, ఆలివ్ రిడ్లీ తాబేళ్లు మరియు చితాల్ మొదలైన వాటికి నిలయంగా ప్రసిద్ధిగాంచింది. అంతేకాదు, ఈ అభయారణ్యం వలస పక్షుల విడిది కేంద్రంగా కూడా నిలుస్తోంది. శీతాకాలంలో సందర్శించడానికి ఇది అనువైన పర్యాటక ప్రాంతం.ఖదమ్ ఇ రసూల్ మసీదు: 18వ శతాబ్దంలో స్థాపించబడిన కదమ్ రసూల్ మసీదులో మహమ్మద్ ప్రవక్త పాదముద్ర ఉంది. 57 ఎకరాల విస్తీర్ణంలో విస్తరించి ఉన్న ఈ నిర్మాణం ఒడిశాలోని మొఘల్ వాస్తుశిల్పానికి ఓ ముఖ్యమైన నమూనాగా చెప్పుకోవచ్చు. దీని ప్రాంగణంలో అనేక దర్గాలు, మసీదులు, శాసనాలు ఉన్నాయి. దేశవ్యాప్తంగా ఉన్న ముస్లింలకు ఈ మసీదు అత్యంత పవిత్రమైన ప్రదేశం మరియు ప్రతి సంవత్సరం అనేక మంది పర్యాటకులు ఈ మసీదును సందర్శిస్తారు. ఈ మసీదు ఇండో–పర్షియన్ నిర్మాణ శైలికి అద్భుతమైన ఉదాహరణ. దీనిని హిందూ రాజు నిర్మించినట్లు చెబుతారు.నేతాజీ జన్మస్థలం మ్యూజియం: గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జన్మస్థలం కటక్గా చెబుతారు. బోస్ పూర్వీకుల ఇల్లు 2007లో పూర్తిగా పునరుద్ధరణ చేసిన తర్వాత ఇప్పుడు మ్యూజియంగా మారింది. ఒకప్పుడు బోస్ కుటుంబానికి నివాసంగా ఉన్న ఈ భవనం పూర్తిగా గ్యాలరీలతో ఇప్పుడు బోస్ ఉపయోగించిన పురాతన వస్తువులు మరియు ఫర్నిచర్తో నిండి ఉంటుంది. అంతేకాదు, అనేక అరుదైన ఫోటోలు ఇక్కడ పొందుపరచబడ్డాయి. ఈ మార్కెట్ యొక్క సరఫరాదారులు తమ దినచర్యను తెల్లవారుజామున నాలుగు గంటలకు ప్రారంభిస్తారు. వారి పంటను కోయడానికి వారి ఫ్లోటింగ్ గార్డెన్లకు వెళతారు. దాల్ సరస్సు మధ్యలో ఉన్న సబ్జీ బజార్కు తాజాగా సేకరించిన కూరగాయలను తీసుకువెళతారు. సరస్సుపై శాశ్వత దుకాణాలు ఉండవు. స్థానిక వ్యాపారులు తమ బోట్ల సహాయంతో ఈ ఫ్లోటింగ్ మార్కెట్లో తమ రోజువారీ వ్యాపారాన్ని నిర్వహిస్తారు. వారు పొడవాటి స్వెటర్లను ఉపయోగించి బయట చలి నుండి తమను తాము రక్షించుకుంటూ తమ పడవల ముందు భాగంలో కూర్చొని నీటి గుండా ప్రయాణం చేస్తారు.వస్తుమార్పిడి విధానం..: ఈ బజార్ (మార్కెట్) భారతదేశంలో ఇప్పటికీ వస్తుమార్పిడి విధానం అమలులో ఉన్న కొన్ని ప్రదేశాలలో ఒకటిగా ప్రసిద్ధి పొందింది. అంతేకాదు, స్థానిక వ్యాపారులతో సంప్రదాయ మార్పిడి వ్యవస్థను పాక్షికంగా అవలంబిస్తూ, పర్యాటకులు మరియు విక్రేతల కోసం ఆధునిక కరెన్సీని కూడా అంగీకరిస్తారు. ఈ మార్కెట్లో వ్యాపారులు టోకు అమ్మకంపై దృష్టి పెడతారు. అమ్మకానికి ఉన్న ఉత్పత్తులలో టమోటాలు, క్యారెట్లు, టర్నిప్లు, ఉంటాయి. ఈ ఉత్పత్తులన్నీ ఇక్కడి చిత్తడి నేలలోని గొప్ప పర్యావరణ వ్యవస్థలో పండించబడినవే. ప్రసిద్ధ కాశ్మీర్ పువ్వులు కూడా ఈ మార్కెట్లో ఉత్పత్తి చేయబడతాయి మరియు అమ్మబడతాయి.అదృశ్యమయ్యే రద్దీ.: ప్రతిరోజూ వేకువజామున అమ్మకందారులు, కొనుగోలుదారులతో రద్దీగా కనపించే ఈ ఫ్లోటింగ్ మార్కెట్లో ఉదయం ఏడు గంటలయ్యే సరికే రద్దీ అదృశ్యమవుతుంది. మార్కెట్ అస్సలు ఎప్పుడూ లేనట్లుగా ఆ ప్రాంతమంతా నిశ్శబ్దంగా మారిపోతుంది. బేరసారాలు, మార్పిడి ప్రక్రియ తర్వాత మిగిలిపోయిన ఏవైనా కూరగాయలను వీధి మార్కెట్లకు తీసుకువెళతారు. సందర్శకులు స్థానిక కాశ్మీరీల ప్రామాణికమైన జీవనశైలిని అనుభవించడానికి షికారా (పడవ) కంటే మెరుగైన మార్గం మరొకటి లేదు. తేలియాడే మార్కెట్కి ఉదయాన్నే రైడ్ని బుక్ చేసుకోవచ్చు.

## బాత్రూంలో ఈ ఒక్క మార్పు చేస్తే...

చాలామంది ఇంటి పరిశుభ్రత గురించి ఎక్కువ ఆలోచిస్తూ ఉంటారు కానీ ఇంటి లోపల బయట ఉండే బాత్రూం గురించి అంతగా పట్టించుకోరు. అయితే చాలామందికి తెలియని విషయం ఏమిటంటే, బాత్రూం అన్నిటికంటే ఎక్కువగా ప్రతికూలతలు సృష్టిస్తుంది. దీంతో భారీగా ఆర్థిక నష్టాలు వస్తాయి. కాబట్టి బాత్రూం విషయంలో కూడా కొన్ని రకాల వాస్తు చిట్కాలను పాటించడం వల్ల వాస్తు ప్రకారం గా ఉండే దోషం తొలగించుకోవచ్చు. వాస్తు ప్రకారంగా బాత్రూంలో బ్లూ కలర్ అనగా నీలం రంగు బకెట్ మాత్రమే ఉపయోగించాలి. ఈ కలర్ బకెట్ తప్ప మరే ఇతర బకెట్లను ఉపయోగించకూడదు.బ్లూ కలర్ ఎందుకు అని అంటే..నీలం రంగు ఉపయోగించడం వల్ల పాజిటివ్ ఎనర్జీ పెంచే సామర్థ్యం ఈ బ్లూ కలర్ కి ఉంటుంది. అలాగే మనం ఆకాశాన్ని చూసినప్పుడు ఎప్పుడు మనకు మనసుకు ఆహ్లాదకరంగా అనిపిస్తుంది. ఇందుకు గల కారణం ఆకాశం నీలి రంగులో ఉంటుంది. కాబట్టి బాత్రూంలో బ్లూ కలర్ బకెట్ పెట్టడం వల్ల పాజిటివ్ ఎనర్జీ పెరగడం మాత్రమే కాకుండా ఆనందం కలిగి మనశ్శాంతిని లభిస్తుంది. అంతేకాకుండా మంచి నిర్ణయాలు తీసుకుంటారని ఫలితంగా మనకు రావాల్సిన డబ్బు కూడా సమయానికి చేతికి అందుతుంది అని నిపుణులు చెబుతున్నారు. బ్లూ కలర్ బకెట్ ను ఉపయోగించడంతోపాటు బాత్రూం ఎప్పుడూ శుభ్రంగా ఉండేలా చూసుకోవాలి. బాత్రూంలో ఎంతసేపు ఉన్నా కూడా మనసుకు ఆనందంగానే అనిపించాలి. మరొక ముఖ్యమైన విషయం ఏమిటంటే బాత్రూం డోర్ ని ఎప్పుడు తెరిచి ఉంచకూడదు. ఎందుకంటే బాత్రూం ఎనర్జీ బెడ్ రూమ్ లో ఎనర్జీ రెండు పూర్తిగా వ్యతిరేకమైనవి. ఈ రెండు కలిసిపోతే జీవితం అల్లకల్లోలం గంగా గోరంగా మారుతుంది అని వాస్తు శాస్త్ర నిపుణులు చెబుతున్నారు. అలాగే స్నానం చేసిన తర్వాత ఎప్పుడు బకెట్ ని కాళీగా ఉంచకూడదు. బకెట్ ను ఎప్పుడు మంచి నీటితో నింపాలి. స్నానం చేసిన తర్వాత నీరు ఉండకూడదు అనుకుంటే బకెట్ను బోర్లించాలి. ఇలా చేయడం వల్ల వాస్తు దోషాల సమస్య ఉండదు.ఈ సినిమా సీక్వెల్ గురించి నిఖిల్ మాట్లాడుతూ తాను ఎక్కడికి వెళ్లిన అందరూ ఈ సినిమా గురించి అడుగుతున్నారని తాను సీక్వెల్ చేసే వరకు తనని వదిలేలా లేరని చెప్పుకొచ్చారు. అయితే కార్తికేయ –3 ఏ అంశం పైన ముందుకు వెళ్తుంది అనే విషయంపై అందరిలోనూ ఆసక్తిగా మారింది ఈ విషయంపై అనేక రకాల ఊహాగానాలు వార్తలు వినిపిస్తున్నాయి.. కార్తికేయసినిమా సుబ్రహ్మణ్యం స్వామి ఆలయం నేపథ్యంలో రాగ కార్తికేయ–2 ద్వారక నేపథ్యంలో తెరకెక్కించగా కార్తికేయ–3 కథ కూడా అంతా అయోధ్యని నేపథ్యంలో ఉంటుందని వార్తలు వినిపిస్తున్నాయి అయితే ఈసారి కథ శ్రీరాముడికి సంబంధించిన రహస్యాలతో నడుస్తుందని వార్తలు వినిపిస్తున్నాయి. మరి ఈ విషయంపై చిత్ర బృందం అధికారికంగా క్లారిటీ ఇస్తే బాగుంటుందని సమాచారం.ఆ సినిమా ట్రైలర్, పోస్టర్లో నేను సీరియస్గా కనిపిస్తే అందరూ కాస్త సర్ప్రైజ్ అయ్యారు. ఒక వ్యక్తి చనిపోయిన తర్వాత తన పరిస్థితి ఎలా ఉంటుందో చూపించే కథ అది. అందరూ నవ్వి, నవ్వి వంద రోజులు చూశారు. ఈ సినిమా కూడా అంత పెద్ద విజయాన్ని అందుకుంటుంది. కరోనా సమయంలో మనసుని హత్తుకునే కథలు చాలా జరిగాయి. కరోనా సమయంలో ప్రాణానికి ప్రాణమైన ఇద్దరు స్నేహితులు మధ్య జరిగే అద్భుతమైన కథ. ఒరిస్సా నుండి రాజమండ్రి వరకు జరిగే ఒక 'అనుకోని ప్రయాణం' ఇందులో అద్భుతం. ఇది బాధలు చూపించే సినిమా కాదు. గోలగోల చేసే సినిమా. ప్రేక్షకులు కూడా కచ్చితంగా సినిమాని ఎంజాయ్ చేస్తారు. నరసింహ రాజు ఈ కథలో నటించడమే ఒక విజయం.

## పెళ్లి పీటలెక్కనున్న హన్సిక..!

చైల్డ్ ఆర్టిస్టుగా అరంగేట్రం చేసి, పదహారేళ్ళకే హీరోయిన్గా ఎంట్రీ ఇచ్చి, సౌత్ లో స్టార్ హీరోయిన్ గా ఎదిగిన వారిలో హన్సిక మొత్వాని ఒకరు. 'దేశముదురు', 'మస్కా', 'బిల్లా', 'కందిరీగ' వంటి పలు చిత్రాలలో నటించిన హన్సికకు సంబంధించి ఓ వార్త ఇప్పుడు సోషల్ మీడియాలో హల్చల్ చేస్తుంది. ఈ అందాల తార త్వరలో పెళ్లిపీటలెక్కబోతుందంటూ వార్తలు వినిపిస్తున్నాయి. చైల్డ్ ఆర్టిస్టుగా అరంగేట్రం చేసి, పదహారేళ్ళకే హీరోయిన్గా ఎంట్రీ ఇచ్చి, సౌత్ లో స్టార్ హీరోయిన్ గా ఎదిగిన వారిలో హన్సిక మొత్వాని ఒకరు. 'దేశముదురు', 'మస్కా', 'బిల్లా', 'కందిరీగ' వంటి పలు చిత్రాలలో నటించి హన్సిక తెలుగు ఇండస్ట్రీలోనూ తనకంటూ మంచి ఫాలోయింగ్ ఏర్పరచుకుంది. ఇదిలా ఉంటే ఈ ముద్దుగుమ్మకు సంబంధించి ఓ వార్త ఇప్పుడు సోషల్ మీడియాలో హల్చల్ చేస్తుంది. ఈ అందాల తార త్వరలో పెళ్లిపీటలెక్కబోతుందంటూ వార్తలు వినిపిస్తున్నాయి. అందాల భామ హన్సిక మొత్వాని త్వరలో పెళ్ళి పీటలెక్కనుంది. ఈ ఏడాది డిసెంబర్ చివర్లో ఈమె పెళ్ళి చేసుకోబోతున్నట్లు తెలుస్తుంది. అయితే వరుడు ఎవరు అన్నది హన్సిక కుటుంబీకులు సీక్రెట్గా ఉంచారు. జైపూర్లోని ముందోటా ఫోర్ట్ అండ్ ప్యాలెస్లో హన్సిక ఘనంగా పెళ్లి చేసుకోబోతుందని వార్తలు వినిపిస్తున్నాయి. ఇప్పటికే గెస్ట్ల కోసం రూమ్లను అలంకరణ చేస్తున్నట్లు సమాచారం. టాలీవుడ్ ప్రముఖులు కూడా ఈ వివాహానికి హాజరుకాబోతున్నట్టు టాక్. ఇకపోతే హన్సిక ఇటీవలే నటించిన 'మహా' సినిమా రిలీజై బాక్సాఫీస్ దగ్గర ఫేయిల్యూర్గా మిగిలింది.

## నటి సంచలన వ్యాఖ్యలు వైరల్!

ప్రముఖ టాలీవుడ్ నటి తులసి గురించి ప్రత్యేకంగా పరిచయం చేయాల్సిన అవసరం లేదు. ఈ మధ్య కాలంలో తులసి హీరోల తల్లి పాత్రల్లో నటిస్తూ అంతకంతకూ క్రేజ్ పెంచుకుంటున్నారు. తాజాగా తులసి ఒక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ ఆసక్తికర విషయాలను వెల్లడించారు. తెలుగులో తులసి 700కు పైగా సినిమాలలో నటించి విజయాలను సొంతం చేసుకున్నారు. తెలుగుతో పాటు ఇతర భాషల్లో కూడా తులసి నటించారు. ఒక సినిమా ప్రమోషన్లో తులసి మాట్లాడుతూ దర్శకుడు శివమణితో వన్ డే మ్యాచ్ లా నా పెళ్లి అయిపోయిందని తులసి వెల్లడించారు. బెంగళూరులో మా తాతగారు కట్టిన సాయిబాబా గుడిలో పెళ్లి జరిగిందని తులసి అన్నారు. నిజం చెప్పాలంటే నేను బీదవాడిని పెళ్లి చేసుకున్నానని ఆమె కామెంట్లు చేశారు. ఆ సమయంలో మా అత్తగారు పాచి పనులు చేసేవారని తులసి చెప్పుకొచ్చారు.

నేను ఆ ఇంటికి కోడలిగా అడుగు పెట్టిన తర్వాత ఆ ఇంటికి ఆస్తి కలిసొచ్చిందని తులసి తెలిపారు. అయితే ఆస్తి వచ్చినా మా ఆయన హీరోగా సినిమాలు చేయడం వల్ల అప్పులపాలు కావాల్సి వచ్చిందని తులసి వెల్లడించారు. నేను మిణుగు తార అనే మూవీ రాశానని ఆ సినిమా సక్సెస్ సాధిస్తే గుడి లోపల ప్రభావళి చేస్తానని మా ఆయన మొక్కుకున్నారని అనుకున్న విధంగానే సినిమా సూపర్ హిట్ అయిందని తులసి అన్నారు.ఆ సినిమాకు 13 కోట్ల రూపాయల లాభం వచ్చిందని అయినా మొక్కు తీర్చకపోవడంతో వచ్చింది వచ్చినట్టు పోయిందని తులసి పేర్కొన్నారు. ఒకరోజు సాయిబాబా నా కలలోకి వచ్చి ఏడు జన్మలకు నువ్వే నా తల్లి అని చెప్పారని ఆరేళ్ల తర్వాత కడుపులో పుడతానని చెప్పారని తులసి చెప్పుకొచ్చారు. ఆరేళ్ల తర్వాత నాకు కొడుకు పుట్టగా సాయి అని పేరు పెట్టానని తులసి కామెంట్లు చేశారు.

## కార్తికేయ-3 ఆ రహస్యంతో రాబోతోందా..?

నిఖిల్ హీరోగా నటించిన కార్తికేయ –2 చిత్రం అనుకోని విధంగా ఎంత పెద్ద సక్సెస్ అయ్యిందో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ఈ చిత్రాన్ని డైరెక్టర్ చందు మండేటి దర్శకత్వం వహించారు. ఇక ఈ చిత్రం ద్వాపర యుగం నాటి ఒక రహస్యానికి చెందిన కథ అంశంతో తెరకెక్కించారు. ఇందులో హీరోయిన్ అనుపమ పరమేశ్వర నటించింది. బాలీవుడ్నీరో అనుపమ ఖేర్ కూడా ముఖ్యమై పాత్రలో నటించారు. ఈ సినిమా కథ కూడా అంత శ్రీకృష్ణుడి ద్వారక మధుర గోవర్ధనగిరి వంటి క్షేత్రాల చుట్టూ తిరుగుతూ ఉంటుంది. ఈ చిత్రం విడుదలై తెలుగు రాష్ట్రాలతో పాటు నార్త్ నుంచి కూడా ఈ సినిమాకి మంచి స్పందన లభించింది.ప్రపంచవ్యాప్తంగా ఈ సినిమా 30 రోజులలో దాదాపుగా రూ. 100 కోట్లకు పైగా కలెక్షన్లను రాబట్టింది. ముఖ్యంగా హీరో నిఖిల్ కెరియర్ లోని ఈ సినిమా అతిపెద్ద బ్లాక్ బస్టర్ హిట్టుగా నిలిచింది. ఈ నేపథ్యంలో ఈ సినిమా సీక్వెల్ కి రంగం సిద్ధమవుతోంది అంటే చివర్లో సీక్వెల్ కూడా ఉండేలా ఒక హెల్త్ ఇవ్వడం జరిగింది ఇప్పుడు దీంతో అందరి దృష్టి కార్తికేయ –3 సినిమా పైన పడింది.

## సోషల్ మీడియాలో రామ్ చరణ్ సరికొత్త రికార్డ్..!!

టాలీవుడ్ సీన్ ఇండస్ట్రీ దిగ్గజ దర్శకుడు రాజమౌళి తెరకెక్కించిన ఆర్.ఆర్.ఆర్మూవీ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు.ఇకపోతే ఈ సినిమాతో ప్రపంచ వ్యాప్తంగా క్రేజ్ సంపాదించుకున్న హీరోటాలీవుడ్ స్టార్ మెగా పవర్స్టార్ రామ్చరణ్.అయితే సినిమాలతో పాటు సోషల్ మీడియాలో కూడా ప్రపంచ వ్యాప్తంగా క్రేజ్ సంపాదించుకున్న హీరోటాలీవుడ్ స్టార్ మెగా పవర్స్టార్ రామ్చరణ్ చాలా యాక్టివ్గా ఉంటాడు అన్న సంగతి అందరికీ తెలిసిందే.ఇదిలావుంటే ఇక ఈ నేపథ్యంలో ఇన్స్టాగ్రామ్లోకి అడుగు పెట్టిన తర్వాత అతి తక్కువ సమయంలోనే 9 మిలియన్ ఫాలోవర్స్ ఉన్న హీరోగా ప్రపంచ వ్యాప్తంగా క్రేజ్ సంపాదించుకున్న ప్రపంచ వ్యాప్తంగా క్రేజ్ సంపాదించుకున్న హీరోటాలీవుడ్ స్టార్ మెగా పవర్స్టార్ రామ్చరణ్ నిలిచాడు. అయితే ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా క్రేజ్ సంపాదించుకున్న హీరోటాలీవుడ్ స్టార్ మెగా పవర్స్టార్ రామ్చరణ్ శంకర్ దర్శకత్వంలో ఓ సినిమా చేస్తున్నాడు. ఇకపోతే ఆర్.ఆర్.ఆర్ మూవీతో అమాంతం పెరిగిన ప్రపంచ వ్యాప్తంగా క్రేజ్ సంపాదించుకున్న హీరోటాలీవుడ్ స్టార్ మెగా పవర్స్టార్ రామ్చరణ్క్రేజ్ శంకర్ మూవీతో మరో స్థాయికి చేరుతుందని మెగా అభిమానులు ఆకాంక్షిస్తున్నారు. అయితే ఈ మూవీ వచ్చే ఏడాది విడుదల కానుంది.ఇక ఇన్స్టాగ్రామ్ ఫాలోవర్లకు సంబంధించి టాలీవుడ్ హీరోలలో ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ టాప్లో కొనసాగుతున్నాడు. అయితే అతడి ఖాతాలో 19.6 మిలియన్ ఫాలోవర్లు ఉన్నారు.ఇక పుష్ప సినిమా సక్సెస్ తర్వాత బన్నీకి ఫాలోవర్ల సంఖ్య పెరిగినట్లు తెలుస్తోంది. కాగా ఈ జాబితాలో రెండో స్థానంలో విజయ్ దేవరకొండ ఉన్నాడు.అయితే అతడి ఖాతాలో 17.7 మిలియన్ ఫాలోవర్లు ఉన్నారు.అంతేకాదు మూడో స్థానంలో నిలిచిన మహేష్బాబు ఖాతాలో 8.9 మిలియన్ ఫాలోవర్లు ఉన్నారు. ఇక పాన్ ఇండియాహీరోప్రభాస్ ఖాతాలో 8.9 మిలియన్ ఫాలోవర్లు, యంగ్ టైగర్ జూనియర్ ఎన్టీఆర్ ఖాతాలో 4.7 మిలియన్ ఫాలోవర్లు ఉన్నారు..!!

# భారతీయ హస్తకళలను ఆదరిద్దాం



ప్రముఖ సంఘ సంస్కర్త, స్వాతంత్ర్య సమర యోధురాలు, మహాత్మాగాంధీ ప్రియ శిష్యురాలైన స్వర్గీయ శ్రీమతి కమలా చటోపాధ్యాయ భారతీయ చేనేత హస్తకళల పట్ల చూపిన ఆదరణ, అంకితభావాలను గుర్తుచేసుకుంటూ ప్రతి ఏట డిసెంబర్ 08-14 తేదీల్లో "అఖిల భారత హస్తకళల వారోత్యవాలు" పెద్ద ఎత్తున నిర్వహించుట ఆనవాయితీగా మారింది. చేనేత, హస్తకళల పట్ల ప్రజలకు ఆదరణ, అవగాహన, ప్రోత్సాహం, చేయూత, బహుళ ప్రచారం, కళాకారులను ప్రోత్సహించడం లాంటి కార్యక్రమాలను ఈ వారోత్సవాల వేదికగా నిర్వహించుట జరుగుతున్నది. భారతీయ హస్తకళల ఉత్పత్తులకు విదేశాల్లో కూడా మంచి ఆదరణ లభిస్తున్న కారణంగా దాదాపు 67,000ల ఎగుమతి కేంద్రాలను ప్రభుత్వాలు ఏర్పాటు చేశాయి. హస్తకళల వారోత్సవాలలో భాగంగా మహానగరాలు, పట్టణాలు, మండల కేంద్రాల్లో హస్తకళా ప్రదర్శనలు నిర్వహించడం, నైపుణ్యం కలిగిన కళాకారుల్ని గుర్తించడం, ఉత్పత్తులను కొనడం, ఉత్సాహపరచడం లాంటి చర్యలు తీసుకుంటున్నారు. హస్తకళల కళాకారులలో ఉచిత నైపుణ్య శిక్షణలు, ఉత్పత్తుల మార్కెటింగ్, ఆర్థిక చేయూత, సాంకేతిక వనరుల కల్పన, కళాకారుల ఉత్పత్తులకు సరైన ధరలను కలిపించడం లాంటి చర్యలు తీసుకోవడానికి 1952లో "అఖిల భారత హస్తకళల బోర్డు"ను కూడా ఏర్పాటు చేశారు.

హస్త కళలకు నైపుణ్య రంగులు:

అనాదిగా భారత దేశంలో అసంఘటిత హస్తకళల రంగాన్ని సమస్యలు వెంటాడుతున్నాయి. ఆధునిక నైపుణ్య శిక్షణలు అందుబాటులోకి లేకపోవడం, మార్కెటింగ్ వసతులు కల్పించక పోవడం, సరైన ధరలు పలకక పోవడం, గిరాకీ లేకపోవడం లాంటి పలు సమస్యలు ఈ రంగాన్ని పట్టి పీడిస్తున్నాయి. దేశ హస్త కళారంగంలో 7 మిలియన్ల శ్రామికులు, కళాకారులు పని చేస్తున్నారు. ఈ హస్తకళా నిపుణుల్లో 56 శాతం మహిళలు, 44 శాతం పురుషులు, అందులో 21 శాతం యస్‌సిలు, 8 శాతం యస్‌టీలు, 52 శాతం ఓబిసీలు దేశవ్యాప్తంగా విస్తరించబడి ఉన్నారు. హస్తకళల్లో చేనేత వస్త్రాలు, లెదర్, కలప, లోహాలు, బంక మట్టి, ఎముకలు, కొమ్ములు, గవ్వలు, గాజులు, శిల్పాలు, కార్పెట్లు, జరీ ఉత్పత్తులు, పేయింటింగ్‌లు, నార వస్తువులు, వెదురు, కేక్ డెకరేషన్, కొవ్వొత్తులు, పేపర్, వ్యర్థ పదార్థాలు లాంటి వస్తువుల మాధ్యమంగా కళాత్మక కళాఖండాల అద్భుతాలు ఆవిష్కరించబడతాయి. అధిక హస్తకళల ఉత్పత్తుల ఎగుమతులు కలిగిన దేశాల జాబితాలో భారతం కూడా ఉండడం ముదావహం. 2019-20 ఏడాది హస్తకళల ఎగుమతులు 3.35 శాతం తగ్గాయి. గత సంవత్సరం 26,213 కోట్ల రూపాయల విలువైన హస్తకళల వ్యాపారం జరుగగా, రూ: 13,412 కోట్ల ఎగుమతులు అయ్యాయి. కోవిడ్-19 కల్లోలాన్ని అధిగమించి 2020-21లో రూ: 24,000 కోట్ల వ్యాపారం జరిగిందని అంచనా. 2021-22లో 25.7 శాతం వృద్ధితో 4.35 బిలియన్ డాలర్ల హస్తకళల ఉత్పత్తుల ఎగుమతులు జరిగాయి.

విదేశీ గిరాకీ:

ప్రపంచ హస్తకళల వ్యాపారంలో ఇండియా 1.2 శాతం మాత్రమే ఉండడం విచారకరం. మన దేశ కర్ర, ఎంబ్రాయిడరీ, చేనేత, ఇమిటేషన్ ఆభరణాలు, లోహ కళాఖండాలకు అమెరికా, యుకె, యూఏఈ, జర్మనీ, కెనడా, ఆస్ట్రేలియా, ఫ్రాన్స్, నెదర్లాండ్ లాంటి పలు దేశాల్లో మంచి ఆదరణ ఉండటం హర్షదాయకం. దేశ విభిన్న సంస్కృతులు, భిన్నత్వంలో ఏకత్వం, జీవన వైవిధ్యం నెలవుగా ఉన్నందున భారతీయ హస్తకళల్లో అద్వితీయ విలక్షణత కనిపిస్తుంది. దేశీయ మార్కెట్‌లో తీవ్రమైన పోటీ, డిమాండ్-సప్లై వ్యత్యాసం, నాణ్యతలో విదేశీ వస్తువులతో పోటీ, ఈ-ప్రభంజనాన్ని తట్టుకోలేక పోవడం, విదేశీ ఆధునిక సాంకేతికను సత్వరమే అందిపుచ్చుకోలేక పోవడం లాంటి సమస్యలు మన హస్తకళల రంగాన్ని వెంటాడుతున్నాయి. విదేశీ యంత్ర ఉత్పత్తుల కన్న భారత హస్తకళలకు మంచి గిరాకీ ఉండడం కొంత ఉపశమనాన్ని కలిగిస్తున్నది. బ్రాండ్ ఇమేజింగ్ కలిపించడం, క్రాఫ్ట్ ఫెస్టివల్స్/రోడ్డు షోల నిర్వహణ, పబ్లిసిటీ, ఆకర్షణీయ ప్యాకేజింగ్, ప్రభుత్వాలు, స్వచ్ఛంద సంస్థల సమన్వయం, ఆధునిక సాంకేతిక శిక్షణ ఇవ్వడం, సృజనను ప్రోత్సహించడం, ప్రధాన కూడళ్లలో దుకాణాలు తెరవడం లాంటి చర్యలు హస్తకళల కళాకారుల కళ్ళల్లో ఆనందాన్ని నింపుతాయి.

ఒక జిల్లా, ఒక ఉత్పత్తి, ఒక ఎగుమతి కేంద్రం:

ఆత్మనిర్భర్ భారత్‌లో భాగంగా గ్రామీణ కళలకు ఊతం ఇవ్వడానికి కేంద్ర ప్రభుత్వ టెక్స్‌టైల్స్ మంత్రిత్వ శాఖ రూపొందించిన "వన్ డిస్ట్రిక్ వన్ ప్రొడక్ట్"తో పాటు "జిల్లాను ఎక్స్‌పోర్ట్ హబ్"గా మార్చే పథకాల ద్వారా ప్రతి జిల్లాలోని తమవైన స్థానిక ఉత్పత్తులను తయారు చేయడం, ఉద్యోగ ఉపాధులు కల్పించడం, ఆర్థిక-సామాజిక-సంస్కృతిక చైతన్యం తీసుకురావడం లాంటి లక్ష్యాలను అధిగమించనున్నాయి. పర్యావరణ హిత ఉత్పత్తులను తయారు చేయడం, వ్యర్థాలు లేకుండా చూడడం, శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవడం, విదేశీ ఉత్పత్తుల ఖరీదును తట్టుకోవడం, ఉత్పత్తిదారులకు ఆర్థిక చేయూత ఇవ్వడం, ముడి సరుకులను అందించడం లాంటి సమస్యల నడుమ మన హస్తకళల పోషకులను ఆదుకోవలసి ఉంది. ఈ పోటీ ప్రపంచ మార్కెట్లో భారతీయులు మనవైన సుందరమైన హస్తకళల ఉత్పత్తులను ఆదరిస్తూ, కళాకారులు/శ్రామికవర్గాల ఇంట్లో నవ్వుల పువ్వులు వికసించేలా చూద్దాం. హస్తకళల అందాలను ఆశీర్వదిద్దాం.

## ప్రెగ్నెన్సీకి రైట్ టైమ్.. తుది నిర్ణయం అమ్మాయిదేనా ?

సెలబ్రిటీ కపుల్ ఆలియా-రణబీర్ ప్రెగ్నెన్సీ న్యూస్‌పై మిక్సడ్ కామెంట్స్ వినిపించాయి. ఆనందం, ఆశ్చర్యం, అవిశ్వాసం, షాక్.. ఇలా ఒక్కొక్కరు ఒక్కోలా స్పందించారు. ఏంటి! పెళ్లయ్యి రెండు నెలలు కూడా కాలేదు. అప్పుడే గర్భం ఎలా వచ్చింది? పెళ్లికి ముందే శృంగారంలో పాల్గొన్నారా ఏంటి? ఇది నిజమేనా లేక మూవీ ప్రమోషనల్ స్టంట్ ఏమైనా ప్లాన్ చేశారా? ఇలాంటి ఎన్నో ప్రశ్నలు వ్యక్తమయ్యాయి. ఇక మనవడి కోసం తహతహలాడుతున్న అత్తమామల భావోద్వేగాల గురించి చెప్పక్కర్లేదు. ఇదిలా ఉంటే.. యువ జంటలు పిల్లలకు తల్లిదండ్రులుగా మారకుండా పెట్స్, ప్లాంట్స్‌కు పేరెంట్స్‌గా మిగిలిపోతున్న పరిస్థితులపైనా బోలెడన్ని సెటైర్స్ పేలాయి. అయితే, ఇదంతా కాస్త ఫన్నీగా అనిపించినా.. 'గర్భం' అనేది ఏదో ఒకవిధంగా ఇతరులకు ఎంటర్‌టైన్మెంట్‌గా మారుతుంది. అంతేకాదు 'ప్రెగ్నెన్సీ' పూర్తిగా ఆ జంట చాయిస్ కాగా.. ఈ విషయంపై బయటి ప్రపంచం ఎలాంటి డిస్కషన్ పెడుతుంది? ఎలా కించపరుస్తుంది? అనే విషయాలు చూద్దాం.

మనం ఒక వింత ప్రపంచంలో నివసిస్తున్నాం. కనీసం అబార్షన్ చేసుకునే హక్కును కోల్పోయిన ప్రాంతాలు గల భూమిపై బతుకుతున్నాం. ఇక ఆలియా-రణబీర్ పేరెంట్స్ కాబోతున్నారన్న వార్త తెలిశాక.. కొందరు రణబీర్‌ను సూపర్ హీరోతో పోలుస్తూ కామెంట్ చేశారు. 'క్విక్ డెలివరీ' మీమ్స్‌తో రచ్చరచ్చ చేశారు. ఇక ప్రముఖ కండోమ్ బ్రాండ్ అయితే ఈ మ్యాటర్‌ను నెక్స్ట్ లెవెల్‌కు తీసుకెళ్లింది. ప్రణాళిక లేని గర్భాలను నిరోధించేందుకు తమను ఫాలో అయితే బాగుండేదని ప్రచారం చేసుకుంది. ఓ వైపు మీడియా గందరగోళానికి గురైతే.. మరోవైపు ఇండస్ట్రీ ప్రముఖులు ఎలా రియాక్ట్ కావాలో తేల్చుకోలేకపోయారు. ఇక టాలీవుడ్ టాప్ ప్రొడ్యూసర్ దిల్ రాజు విషయానికొస్తే.. '50 ఏళ్ల వయసులో తండ్రి అయ్యాడు.. తాత అయిన తర్వాత నాన్నగా మారాడు.. మనవడికి పోటీగా కొడుకును దింపాడు' అంటూ పిచ్చి రాతలు రాశారు. మరో ఆసక్తికరమైన విషయం ఏంటంటే.. తమ ఏకైక కుమారుడికి వివాహమై ఆరేళ్లయినా ఇంకా తమకు మనవడిని ఇవ్వలేదంటూ దావా వేసిన ఒక వ్యక్తి తల్లిదండ్రులు అతని నుంచి రూ. 50 మిలియన్ డాలర్లు డిమాండ్ చేశారు. ఇదంతా చూస్తుంటే.. కపుల్స్ తీసుకునే ప్రైవసీ డెసిషన్ అనేది ఇతరుల బిజినెస్‌గా మారిపోతున్నట్లు స్పష్టమవుతోంది.

ఈ విషయంలో మహిళకు స్వేచ్ఛ ఇవ్వాలి. ఒక స్త్రీ తన సొంత శరీరంపై పూర్తి హక్కు కలిగి ఉండాలి. గర్భం దాల్చడం, పేరెంట్‌హుడ్‌ను ఆలస్యం చేయాలనుకోవడం, కుటుంబ నిర్ణయానికి కట్టుబడకపోవడం, మెడికల్ రీజన్స్‌తో వాయిదా వేయాలనుకోవడం, ఆర్థిక లేదా చుట్టూఉన్న పరిస్థితుల కారణంగా ప్రెగ్నెన్సీకి దూరంగా ఉండటం అనేది 'పూర్తిగా ఆమె చాయిస్' అని చెబుతున్నారు నిపుణులు. కానీ 'గర్భధారణకు సరైన సమయం ఏంటి?' అనే చర్చ ఎప్పుడూ జరుగుతూనే ఉంటుంది. ఒక అమ్మాయి నిర్ణీత సంఖ్యలో అండాలను ఉత్పత్తి చేస్తుంది. కొంత కాలం తర్వాత ఈ సంఖ్య క్రమంగా తగ్గుతుంటుంది. ఇక స్త్రీ సంతానోత్పత్తి సామర్థ్యం 20 ఏళ్ల వయసులో అత్యధికంగా ఉండి, 35 ఏళ్ల తర్వాత క్షీణించడం ప్రారంభమవుతుంది. వయసు పెరుగుతుంటే అండాల సంఖ్య తగ్గిపోతుందనే భయం, బాధతోనే పెద్దలు ఈ చర్చపై రచ్చ చేస్తుండగా.. వృద్ధాప్య ప్రక్రియను వేగవంతం చేయడంలో లేదా తగ్గించడంలో జీవనశైలి, ఆహారం కూడా ముఖ్యమైన పాత్ర పోషిస్తాయని నిపుణులు చెబుతున్నారు.

ఒక మహిళ గర్భం ధరించి ఆరోగ్యకరమైన శిశువుకు జన్మనిచ్చే ఉత్తమ అవకాశాలు ఇరవై ప్రారంభంలో ఎక్కువ. ఈ సమయంలో డెలివరీ అయినవారి శరీరం 30 లేదా 40 ఏళ్ల వ్యక్తులతో పోలిస్తే.. మునుపటి ఆకృతిని సులభంగా తిరిగి పొందుతుంది. అయితే ఉద్యోగ జీవితాల్లో బిజీ అయిపోతున్న యువతులకు 'ఎగ్ ఫ్రీజింగ్' వంటి వైద్యపరమైన పురోగతులు ఎప్పుడైనా గర్భధారణను ప్లాన్ చేసుకునే అవకాశం కల్పించాయి. అందుకే ఈ విషయంలో ప్రియారిటీ లెవల్స్ ఒకరి నుంచి మరొకరికి మారుతూ ఉంటాయి. ఇక ఆలియా-రణబీర్ విషయానికొస్తే ప్రెగ్నెన్సీ కన్‌ఫర్మ్ అయింది కదా.. ఆలియా హాలీవుడ్ డెబ్యూ ఆగిపోయినట్లేనా? అనే చర్చ కూడా జరిగింది. దీనిపై బేఫిట్టింగ్ రిప్లయ్ ఇచ్చిన హీరోయిన్.. 'మనం 2022లో ఉన్నాం. ఇంకా పురాతన ఆలోచనలు మానరా? నేను మహిళను, పార్సిల్‌ను కాదు. షాట్ రెడీ అయింది నేను వెళ్తున్నా. అర్థం చేసుకోండి' అని మొహమాటం లేకుండా సమాధానం ఇచ్చింది. దాదాపు అందరు అమ్మాయిల పరిస్థితి ఇదే కాగా.. ఈ విషయంలో ఆలియా వారందరికీ ప్రాతినిథ్యం వహించినట్లుగా అనిపిస్తోంది.

ముందు చెప్పినట్లుగానే ప్రెగ్నెన్సీ అనేది పూర్తిగా కపుల్స్ చాయిస్. ముఖ్యంగా స్త్రీ స్వేచ్ఛ. ఫ్రీడమ్ కోరుకునే అమ్మాయి బిడ్డను కనేందుకు ఇష్టపడదు. మరో అమ్మాయి పెళ్లయిన నెలలోపే గర్భం దాల్చింది. ప్రతిరోజూ తన బిడ్డతో సెలబ్రేషన్స్ చేసుకుంటోంది. ఇంకో అమ్మాయి భర్త గురించి పూర్తిగా తెలియక ముందే తనతో కలిసి బిడ్డకు జన్మనిచ్చింది. ఆ బిడ్డను ప్రేమించడం ద్వారా భర్త ప్రేమను కూడా కనుగొంది. ఇక మరొక మోడ్రన్ ఉమన్ కెరీర్ పీక్‌లో ఉన్నప్పుడు బిడ్డకు వెల్‌కమ్ చెప్పింది. పర్సనల్ అండ్ ప్రొఫెషనల్ వరల్డ్స్‌ను మునుపెన్నడూ లేనంత మెరుగ్గా బ్యాలెన్స్ చేస్తోంది. అంటే.. 'ప్రెగ్నెన్సీకి సరైన సమయాన్ని ఎవరు నిర్ణయిస్తారు? ఏది కరెక్ట్ టైమ్?' అంటే సమాధానం లేదు. అతిగా ఆలోచించడం కంటే పరిస్థితులను బట్టి నిర్ణయం తీసుకోవడం మంచిదనేది ఎక్స్‌పర్ట్స్ మాట. అయితే ఏ వయసులో లేదా ఏ దశలో అయినా సరే.. తల్లయ్యాక మీ పరిపూర్ణత అవసరం నుంచి అసంపూర్ణతలను స్వీకరించడం వరకు ఎలా ఎదుగుతారో తప్పక గ్రహిస్తారు. దాన్ని సంతోషంగా స్వీకరిస్తారు.

## కళాత్మక వస్తువుల భాండాగారం.. సాలార్ జంగ్ మ్యూజియం

అలనాటి రాచరికపు చారిత్రక నేపథ్యాన్ని కళ్లారా చూడాలని ఎవరికి ఉండదు చెప్పండి. అవకాశం దొరికితే ఆ మదురానుభూతిని పెందుందుకు ఉత్సుకత చూపేవారికి కొదవే ఉండదు. అలాంటివారి గమ్యస్థానం హైదరాబాద్‌లోని సాలార్ జంగ్ మ్యూజియం అని చెప్పొచ్చు. గజిబిజి నగరంలో నిక్షిప్తమైన ఈ మ్యూజియం చరిత్రప్రేమికులకు కేరఫ్ అడ్రస్‌గా నిలుస్తోందనడంలో సందేహమే లేదు. మరెందుకు ఆలస్యం.. ఎప్పటికప్పుడు కొత్తదనాన్ని సంతరించుకుంటోన్న భాగ్యనగరపు మణిహారం సారార్ జింగ్ మ్యూజియం విశేషాలను తెలుసుకుందాం రండి! ప్రపంచంలోని విభిన్న యూరోపియన్, ఆసియా, దూర ప్రాశ్చ్య దేశాల కళాత్మక వస్తువుల భాండాగారం సాలార్ జంగ్ మ్యూజియం. భాగ్యనగరం హైదరాబాద్‌లో కొలువై ఉన్న ఈ సాలార్ జంగ్ మ్యూజియం భారతదేశంలో మూడో అతిపెద్దదిగా పేరుగాంచింది. ఈ మ్యూజియం ప్రపంచంలోని విభిన్న యూరోపియన్, ఆసియా, దూర ప్రాచ్య దేశాలకు కెందిన కళాత్మక వస్తువుల భాండాగారం. ప్రపంచం నలుమూలల నుండి సేకరించిన విలువైన వస్తువులు, అరుదైన కలాఖండాలు ఇక్కడ కొలువు దీరాయి. ముఖ్యంగా ఈ మ్యూజియంలో గంటల గడియారం ఒక పెద్ద ఆకర్షణ. ఇంకా మేలిముసుగు రెబెక్కా, స్త్రీ-పురుష శిల్పం, ప్రధానంగా చెప్పు కోవచ్చు.అకట్టుకునే భిన్నమైన ఆకృతులుఈ సేకరణలో అగ్రభాగం మూడవ సాలార్ జంగ్ సేకరించారు. 1914లో సాలార్ జంగ్ తర్వాత హెచ్‌ఈహెచ్ ప్రధాన మంత్రి నిజాం ఏడవ నవాబు మీర్ ఉస్మాన్ అలీఖాన్ సేకరించారు. దేశవిదేశాలలో పర్యటించి, అద్భుతమైన కళాఖండాలను సేకరించి ఈ ప్యాలెస్ ఉంచారు. ప్రధానంగా ఇక్కడి మ్యూజియంలో నాణేల సేకరణ గ్యాలరీ సందర్శకులను ఆకర్షిస్తుంది. డిస్‌ప్లేలో నాణేలను ముద్రించిన రాజుల చరిత్రతో కూడిన పూర్తి వివరాలు ఇక్కడ పొందుపరచారు. అలాగే, దీనిని ఆనుకుని ఉండే ఫర్నీచర్ గ్యాలరీ చూపరుల మనసును కట్టిపడేస్తుంది. పూర్తిగా చెక్కతో చేయబడిన ఫర్నీచర్‌ను ఇక్కడ ప్రదర్శనకు ఉంచుతారు. వీటి తయారీతోపాటు అకట్టుకునే భిన్నమైన ఆకృతులు సందర్శకులను ఎంతగానో ఆకర్షిస్తాయి.అలనాటి అపురూప కళాఖండాలుఇంకా అలనాటి అపురూప కళాఖండాలు, ఏనుగు దంతాల కళాకృతులు, పాలరాతి శిల్పాలు, బొమ్మలు, వస్త్రాలు, చేతివ్రాతలు, సెరామిక్స్, లోహ కళాఖండాలు, తివాచీలు, గడియారాలు, చెస్ బోర్డులు ఇలా చాలానే ఉన్నాయి. మరి ఇంకెందుకు ఆలస్యం.. భాగ్యనగరంలో దాగిన అపురూప చారిత్రక బాండాగారం సాలార్ జంగ్ మ్యూజియంను కనులారా వీక్షించేందుకు సిద్ధమవ్వండి.ఎలా చేరుకోవాలి

సాలార్ జంగ్ మ్యూజియం హైదరాబాద్ సెంట్రల్ బస్ స్టేషన్‌కు చాలా సమీపంలో ఉంది. సాలార్ జంగ్ మ్యూజియం బస్టాండ్‌కు చేరుకోవడానికి ఐదు నిమిషాల సమయం పట్టే హైదరాబాద్ బస్ స్టాండ్ నుండి ఉప్పుగూడ వైపు బస్సులు అందుబాటులో ఉంటాయి. అక్కడ నుండి మ్యూజియంకు కేవలం రెండు నిమిషాల నడక దూరంలో ఉంది. సొంతవాహనంలో అయితే, హైదరాబాద్ బస్ స్టాండ్ నుండి మ్యూజియంకు కేవలం రెండు నిమిషాలు పడుతుంది. నడకను ఇష్టపడేవారు హైదరాబాద్ బస్ స్టేషన్ నుండి మ్యూజియం చేరుకోవడానికి 15 నిమిషాలు పడుతుంది.

## పిల్లలు కాదు పిడుగులు

ఇప్పటి పిల్లలను నియంత్రించడం కష్టం. ఈమాట ఎన్నిసార్లు వినుంటామో కదా... మూడేండ్లు నిండకుండానే ఫోన్‌ను వాడుతుండటం.. ఆరిందల్లా బోలెడు విషయాల్ని చెప్పేస్తుండటం.. ఎన్ని చూస్తున్నాం. 'పిల్లలు కాదు పిడుగులు' అంటూ ఆశ్చర్యపోతుంటాం. మరి.. వాళ్లకు తగ్గట్టుగా మన పెంపకమూ ఉండాలి కదా..?ఒకప్పుడు తరాల మధ్య అంతరం పదేండ్లుగా ఉండేది.

## పక్కా కమర్షియల్‌లో అతి పెద్ద మైనస్ ఇదే?

పక్కా కమర్షియల్ అంటూ ప్రేక్షకుల ముందుకు వచ్చాడు ఆరడుగుల బుల్లెట్ గోపిచంద్. మారుతి దర్శకత్వంలో వస్తున్న ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా నేడు రిలీజ్ అయింది.రాశీ ఖన్నా హీరోయిన్. సత్యరాజ్, అనసూయ, రావు రమేశ్ తదితరులు కీలక పాత్రలో నటించారు.. సినిమా ట్రైలర్, టీజర్, పాటలు చూస్తే కూడా అదే అనిపిస్తోంది.అడ్వాన్స బుకింగ్స్ లో పక్కా కమర్షియల్ సినిమా రికార్డులు క్రియేట్ చేసింది. గీతా ఆర్ట్స్, యూవీ క్రియేషన్స్ సంయుక్తంగా ఈ సినిమాను తెరకెక్కించారు. సినిమా నిడివి 152 నిమిషాల 8 సెకన్లు ఉండనుంది. ఈ సినిమాలో గోపిచంద్ తో పాటు హీరోయిన్ రాశిఖన్నా కూడా లాయర్ గా కనిపించనుంది. మారుతీ తనకంటూ ఒక స్టైల్ ని ఏర్పరుచుకున్నారు, ఎందుకంటే అతని అతిపెద్ద వెన్నెముక అతని కామెడీ అని మనందరికీ తెలుసు, అతను ఏ జానర్‌లో అయినా కామెడీని బాగా మిళితం చేసాడు, కానీ పక్కా కమర్షియల్‌లో కామెడీ ఉన్నప్పటికీ మారుతీ చిత్రంలా అనిపించలేదు,' అయితే మనం ఇంతవరకు మారుతీ సినిమాల్లో యాక్షన్ చూడలేదు కానీ పక్కా కమర్షియల్‌లో చాలా యాక్షన్ ఉంది.రామ్‌చంద్‌గా గోపీచంద్ బాగానే చేసాడు, ఫుల్ లెంగ్త్ కామెడీలో కనిపించి చాలా రోజులైంది, అయితే లౌక్యం తరహా బాడీ లాంగ్వేజ్, కామెడీ టైమింగ్‌ని గుర్తుకు తెచ్చినా కామెడీ సన్నివేశాలు చేస్తున్నప్పుడు మాత్రం బాగానే చేసాడు. ఝాన్సీగా రాశి కన్న ఫర్వాలేదు, ప్రతి రోజు పండగేలో ఇదే టెంప్లేట్‌తో ఆమెను మనం చూశాము, కానీ ఆమె తన పాత్రలో చాలా బాగా చేసింది మరియు రావు రమేష్ ఎప్పటిలాగే, తన ప్రత్యేకమైన కామెడీ టైమింగ్‌తో అద్భుతంగా చేసాడు, సత్యరాజ్. అతని పాత్ర మేరకు బాగానే చేసాడు మరియు మిగిలిన నటీనటులు తమ వంతు కృషి చేసారు. టెక్నికల్‌గా పక్కా కమర్షియల్ మారుతీ కెరీర్‌లో బెస్ట్ ఫిల్మ్‌గా నిలిచింది, ఎందుకంటే కర్మ్ చావ్లా సినిమాటోగ్రఫీ అత్యున్నత స్థాయిలో ఉంటుంది జేక్స్ బిజోయ్ పాటలు సరైన స్థాయిలో లేవు.అంతే కాదు బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ బాగుంది.సినిమాకు మ్యుజిక్ మంచి హిట్ టాక్ ను అందుకుంది. మిగిలిన సాంకేతిక విభాగాలు బాగా చేసాయి.ఓవర్ ఆల్ గా సినిమా బాగుంది.

## వర్మపై నెటిజన్స్ షాకింగ్ కామెంట్స్..

కాంట్రవర్సీకి కేరాఫ్ అడ్రస్ గా రెడ్డి మిగిలిన రాంగోపాల్ వర్మ గురించి పరిచయం పెద్దగా అవసరం లేదు.సినీ ఇండస్ట్రీలో వర్మ ఏం చేసినా చాలా ప్రత్యేకత ఉంటుంది అని అందరూ అంటూ ఉంటారు. ఇక తాజాగా కొండ సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈయన.. సినిమా విడుదలైన తర్వాత 1,2 రోజులకే మినహాయించి ఈ సినిమా గురించి చర్చించుకున్న దాఖలాలూ లేవు. ముందుగా కొండ సినిమా గురించి వచ్చే ఫలితాన్ని కూడా ప్రేక్షకులు ముందుగానే ఊహించారు. కాబట్టి థియేటర్లో వై పే వెళ్లడం మానేశారు. ఈ సినిమా విడుదలకు ముందు వర్మ చేసిన హడావిడి అంతా ఇంతా కాదు. కానీ విడుదల తర్వాత ఈయన అడ్రస్ లేకుండా పోయాడని చెప్పవచ్చు. ఇకపోతే వివాదాలకు కేరాఫ్ అడ్రస్ గా మిగిలిన రాంగోపాల్ వర్మ ఈమధ్య కాలంలో బూతు సినిమాలు చేసి వాటిని ప్రమోట్ చేస్తున్న విషయం తెలిసిందే.. ముఖ్యంగా అమ్మాయిలను వారి అందాన్ని ,ఫిజిక్ ను ఆకాశానికి ఎత్తేస్తూ మాట్లాడుతూ అమ్మాయిల గురించి అందరూ మాట్లాడుకునేలా చేస్తూ ఉంటాడు. ఇటీవల వర్మ సినిమాల ద్వారా తెలుగు తెరకు పరిచయమైన హీరోయిన్ అప్సరరాణి.. ఇక ఈమెతో వరుసగా రెండు మూడు ప్రాజెక్టులను చేసిన వర్మ ఆమె అందం గురించి ఎక్కువగా పొగుడుతూ ఆమెను సినిమాలలో బాగా ఎక్స్పోజ్ చేయించి చూపిస్తూ ఉంటాడు. అంతేకాదు ఇంత అందం నేను ఇన్నాళ్లు ఎందుకు చూడలేదు అంటూ ఆమెను తెగ పోసిడేసాడు. కానీ ఇది విన్న నెటిజెన్లు మాత్రం బాబోయ్ కాస్త ఓవర్ అయింది వర్మ తగ్గిస్తే బాగుంటుంది అంటూ వివిధ రకాల మీమ్స్ ఆయనపై ట్రోల్ అయ్యాయి. ఈ దాడి ఘటనను ఖండించిన సిపిఎం నేతలు.. నిరసనలు చేపట్టారు. ప్రతిపక్ష కాంగ్రెస్ పనేనని నేతలు విమర్శించారు. కార్యకర్తలు సంయమనం పాటించాలని ఎల్‌డిఎఫ్ కన్వీనర్, సిపిఎం నేత ఇపి జయరాజన్ విజ్ఞప్తి చేశారు. కాగా, ఎకె గోపాలన్ సెంటర్ కార్యాలయంపై దాడి జరగడం ఇది మూడోసారి.

## వాట్సాప్ గ్రూప్ నుంచి 'సైలెంట్ ఎగ్జిట్'

పాపులర్ ఇన్‌స్టంట్ మెసేజింగ్ యాప్ వాట్సాప్‌లో కొత్తగా ఇంట్రెస్టింగ్ ఫీచర్ రాబోతుంది. ఇది యూజర్ల వాట్సాప్ అకౌంట్‌లోని లెక్కకు మించిన గ్రూపుల నుంచి సైలెంట్‌గా ఎగ్జిట్ అయ్యే అవకాశాన్ని అందించనుంది.నిజానికి చాలావరకు గ్రూప్స్‌లో యూజర్లు తమ ప్రమేయం లేకుండానే యాడ్ చేయబడతారు. మొహమాటానికో లేదా ఎగ్జిట్ అయితే గ్రూప్ మొత్తం తెలిసిపోతుందన్న కారణంతోనో అందులోనే ఉండిపోతారు. దీనికి పరిష్కారంగానే వాట్సాప్ ఈ కొత్త ఫీచర్‌ను తీసుకొస్తోంది. ఈ ఫీచర్ ద్వారా యూజర్ ఏదైనా వాట్సాప్ గ్రూప్ నుంచి ఎగ్జిట్ అయితే ఆ విషయం తనకు, గ్రూపు అడ్మిన్‌కు మాత్రమే తెలిసే వీలుంటుంది. అంటే గ్రూప్ నుంచి సైలెంట్‌గా ఎగ్జిట్ అయిపోవచ్చన్న మాట. వాట్సాప్ ఫ్యూచర్ అప్‌డేట్‌లో ఈ ఫీచర్‌ను ప్రవేశపెట్టనున్నట్లు ఔఎమ్ఖుఅటశీ తెలిపింది. ప్రస్తుతం ఆ కొత్త ఫీచర్ డెవలప్‌మెంట్ స్టేజ్‌లో ఉందని నివేదించింది. ఇంకా బీటా టెస్టర్‌లకు అందుబాటులో రాలేదు. కాగా దీనితో పాటు మరికొన్ని ఇంట్రెస్టింగ్ ఫీచర్స్ కూడా రాబోతున్నట్లు పేర్కొంది. ఎవరి అకౌంట్‌నైనా వాట్సాప్ నిషేధిస్తే, యూజర్లు కొన్ని వివరాలను సమర్పిస్తూ ప్లాట్‌ఫామ్‌కు అప్పీల్ చేయొచ్చు. సదరు వివరాలను ప్లాట్‌ఫామ్ ద్వారా క్రాస్ చెక్ చేస్తారు. ఒకరి ఖాతాను బ్యాన్ చేయడానికి వాట్సాప్ చట్టబద్ధమైన కారణాన్ని కనుగొనకపోతే ఖాతా పునరుద్ధరించే అవకాశాలు ఉన్నాయి. ఈ ఏడాది మార్చి నుంచి డెవలప్‌మెంట్ స్టేజ్‌లో ఉన్న మరో ఫీచర్ కోసం యూజర్లు ఆసక్తి చూపిస్తున్నారు. ఈ న్యూ ఫీచర్‌లో భాగంగా గ్రూప్ వీడియోల కోసం అవతార్స్‌ను అనుమతించవచ్చు. ఈ అవతార్స్ మెమోజీ లేదా బిట్‌మోజీలా ఉండే అవకాశాలున్నాయి.

## వరి ఊకతో 'వుడ్' ఉత్పత్తి.. 20 వేల చెట్లకు లాభం!

చెన్నయ్‌కి చెందిన 'ఇండోవుడ్ ఎన్ఎఫ్‌సీ' వెంచర్.. వరి ఊకను ఉపయోగించి పర్యావరణానుకూల కలపను రూపొందిస్తోంది. పేరుకుపోయిన ఊక నిల్వలను కాల్చే సమస్యను పరిష్కరించడమే కాకుండా ఫర్నిచర్ తయారీ కోసం చెట్లు నరికివేతకు గురవకుండా కాపాడుతోంది.పర్యావరణ ప్రేమికుడైన చెన్నయ్ వ్యాపారవేత్త బీఎల్ బెంగానీ.. వాతావరణ మార్పుల గురించి ఆందోళన పడేవాడు. తన వంతుగా ప్రకృతికి ఏదైనా చేయాలని నిత్యం తపించేవాడు. ఈ క్రమంలోనే చెట్ల నరికివేత సమస్యను కొంతలో కొంతైనా తగ్గించేందుకు ఒక కొత్త ఆలోచనతో ముందుకొచ్చాడు. ప్లైవుడ్ స్థానంలో వరి ఊకతో తయారు చేసిన జీరో-వుడ్ బోర్డును అభివృద్ధి చేసేందుకు లక్షలు రూపాయలతో పాటు రెండేళ్ల సమయాన్ని వెచ్చించాడు. ఈ మేరకు 2019లో ఇండోవుడ్ చీఖీజ (నేచురల్ ఫైబర్ కాంపోజిట్ బోర్డ్)ని ప్రారంభించాడు. ఈ ఉత్పత్తి టెర్మైట్ ప్రూఫ్, వాటర్‌ప్రూఫ్, ఫ్లేమ్ రిటార్డెంట్, 100% రీసైకిల్ చేయగలదని.. ఏ పద్ధతిలోనైనా ఆకృతులు చేయొచ్చని ఆయన చెప్పారు. ఇది కలపను వరి పొట్టుతో పాటు ఖనిజాలు, పీవీసీ రెసిన్, ఇతర భాగాలతో భర్తీ చేస్తుంది. జపాన్, దక్షిణ కొరియా నుంచి పీవీసీ రెసిన్ దిగుమతి అవుతుంది. బెంగాని కెరీర్ 80వ దశకంలో ఓ ప్లైవుడ్ దుకాణంలో మొదలైంది. ఆ తర్వాత కొద్దిరోజుల్లోనే ఆయన 'యూనిప్లై ఇండస్ట్రీస్' పేరుతో ఓ కంపెనీ ప్రారంభించగా అది స్టార్ హీరోలకి పోటీగా అభిమానులని సంపాదించుకుంది. ఇక ఇప్పుడు ఇండస్ట్రీలో అమ్మడు ఓ లేడీ పవర్ స్టార్. మహేష్ బాబు,పవన్ కళ్యాణ్ లాంటి వాళ్లు సినీ ఇండస్ట్రీలో కేవలం కొన్నేళ్లు ఉండి యూత్ లో అలాంటి క్రేజ్ ను తెచ్చుకున్నారు.అలాగే సాయి పల్లవి కూడా వారి లాగే అతి కొద్ది టైంలోనే ఇలా స్దానాన్ని సంపాదించుకోవడం నిజంగా గ్రేట్ అనే చెప్పాలి.ఇక సాయి పల్లవి ని జనాలు చాలా ఇష్టపడడానికి ప్రధాన కారణం ఆమె స్ట్రైట్ ఫార్వాడ్ మాటలు.ఆమె ఉన్నది ఉన్నట్లే మాట్లాడుతుంది.

# అర్హులైన లబ్ధిదారులకు రెండు పడక గదుల ఇండ్లు :

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ :

మంచిర్యాల ఏప్రిల్ 28, సత్యం స్టాఫ్ రిపోర్టర్ ( ఇంద్రప్రభ న్యూస్ ): అర్హులైన లబ్ధిదారులకు రెండు పడక గదుల ఇండ్లు అందించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని బెల్లంపల్లి మండల కేంద్రంలో గల రెండు పడక గదుల ఇండ్లను అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నిరుపేదలకు గూడు కనిపించే ఉద్దేశంతో చేపట్టిన రెండు పడక గదుల పథకంలో అర్హులైన లబ్ధిదారులకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అనంతరం మన కేంద్రంలోని సబ్ కలెక్టర్ కార్యాలయాన్ని సందర్శించి సబ్ కలెక్టర్ మనోజ్ తో కలిసి కార్యాలయ రికార్డులు, దరఖాస్తుల ప్రక్రియను పరిశీలించారు. వివిధ భూ సమస్యలపై భూభారతి రెవెన్యూ సదస్సులలో అందిన దరఖాస్తులను రికార్డులతో సరిచూసి క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# గ్రీన్ ఇండియా ఛాలెంజ్ హరిత సేవలో పాల్గొని మొక్క నాటిన మేడిపల్లి ఉమ్మడి భీమారం మాజీ మండల జడ్పీటీసి నెల్లుట్ల పూర్ణిమ ప్రభాకర్



ఇంద్రప్రభ న్యూస్ ఏప్రిల్ 28 జగిత్యాల జిల్లా మేడిపల్లి ఉమ్మడి భీమారం మండల కేంద్రంలో ఈరోజు పెళ్లిరోజు పురస్కరించుకొని గ్రీన్ ఇండియా ఛాలెంజ్ హరిత సేనలో పాల్గొని, భీమారం పాఠశాల ఆవరణలో, మొక్క నాటిన, మేడిపల్లి ఉమ్మడి భీమారం మండల మాజీ జడ్పీటీసీ నెల్లుట్ల పూర్ణిమ ప్రభాకర్.మాజీ రాజ్యసభ సభ్యులు జోగినిపల్లి సంతోష్ కుమార్, చేపట్టిన గ్రీన్ ఇండియా ఛాలెంజ్ హరిత సేనలో భాగంగా, పెళ్లి రోజు సందర్భంగా, బీఆర్ఎస్ పార్టీ మాజీ జెడ్పీటీసీ నెల్లుట్ల పూర్ణిమ ప్రభాకర్ల, వివాహ వార్షికోత్సవాన్ని కేవలం వేడుకలకో, విందులకో పరిమితం చేయకుండా, పచ్చని ప్రకృతికి అంకితం చేస్తూ, పూర్ణిమ ప్రభాకర్, చేసిన పని ఇప్పుడు అందరి ప్రశంసలు అందుకుంటోంది.? మాజీ రాజ్యసభ సభ్యులు జోగినపల్లి సంతోష్ కుమార్, చేపట్టిన 'గ్రీన్ ఇండియా చాలెంజ్' నుంచి స్ఫూర్తి పొందిన పూర్ణిమ ప్రభాకర్, ఈ ప్రత్యేక రోజున బాదం మొక్కను నాటారు.? "ఆభరణాలు, బహుమతుల కంటే.. మనం భవిష్యత్తు తరాలకు ఇచ్చే స్వచ్ఛమైన గాలి, పచ్చని పర్యావరణమే, అత్యంత విలువైనవి" అని ప్రతి ఒక్కరు కనీసం ఒక్క మొక్క నాటి దాన్ని సంరక్షించాలని ఈ సందర్భంగా సందేశాన్ని ఇచ్చారు.? ఈ పచ్చని కార్యక్రమంలో, గ్రీన్ ఇండియా చాలెంజ్ జిల్లా అధ్యక్షులు గోపి గారు, కోఆర్డినేటర్ నందు, పాల్గొని మొక్క నాటిన దంపతులను అభినందించారు. వీరితో పాటు బీఆర్ఎస్ నాయకులు దిలీప్ రావు, రాజు, శేఖర్, తిరుమల్ రాజు, నర్సయ్య, భూమయ్య, తదితరులు పాల్గొని పర్యావరణ పరిరక్షణలో తమ వంతు బాధ్యతను చాటుకున్నారు.

# వేధింపులపై వెంటనే ఫిర్యాదు చేయండి - - సైబర్ మోసాలపై విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలి ఎస్.ఐ. హైమ

## నర్సింగ్ విద్యార్థులకు 'షీ టీమ్స్', లింగ సమానత్వం, బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన



మంచిర్యాల ఏప్రిల్ 28, సత్యం స్టాఫ్ రిపోర్టర్ ( ఇంద్రప్రభ న్యూస్ ) : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల కార్యాచరణ ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళికలో భాగంగా ఉమెన్ సేఫ్టీ వింగ్ ఆధ్వర్యంలో నేటి నుండి ఆరు రోజుల పాటు జిల్లా వ్యాప్తంగా మహిళలు, పిల్లల భద్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి.ఈ కార్యక్రమంలో భాగంగా నేడు మంగళవారం రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీ అంబర్ కిషోర్ ఝా గారి ఆదేశాల మేరకు, మంచిర్యాల డీసీపీ శ్రీ భాస్కర్ గారి పర్యవేక్షణలో మంచిర్యాల జిల్లా షీ టీమ్ ఇన్‌చార్జ్ ఎస్.ఐ. హైమ గారు ముఖ్య అతిథిగా పాల్గొని, మంచిర్యాల ప్రభుత్వ నర్సింగ్ కళాశాల విద్యార్థులకు మహిళలు,పిల్లల భద్రత,లింగ సమానత్వం మరియు బాల్య వివాహాల నిర్మూలనపై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా మహిళలు మరియు విద్యార్థుల రక్షణ కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వివరించారు.అలాగే పిల్లల భద్రతకు సంబంధించిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు.పని ప్రదేశాల్లో గానీ, బహిరంగ ప్రదేశాల్లో గానీ మహిళలు వేధింపులకు గురైతే వెంటనే డయల్ 100 కు లేదా షీ టీమ్స్ వాట్సాప్ నంబర్ 6303923700 కు సమాచారం ఇవ్వాలని సూచించారు.ఫిర్యాదు చేసిన వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని, బాధితులు ఎలాంటి భయం లేకుండా ముందుకు రావాలని ఎస్.ఐ.హైమ గారు హామీ ఇచ్చారు. స్మార్ట్‌ఫోన్ల వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో సోషల్ మీడియా ద్వారా జరిగే మోసాల పట్ల మహిళలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు.ఆన్‌లైన్ మోసాలకు గురైనట్లయితే వెంటనే సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ నంబర్ 1930 కు ఫిర్యాదు చేయాలని తెలిపారు.సమాజ అభివృద్ధికి లింగ సమానత్వం కీలకమని పేర్కొన్నారు. మహిళలు మరియు పురుషులు సమాన హక్కులు, అవకాశాలు పొందేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. బాలికలకు విద్య, ఆరోగ్యం,భద్రత కల్పించడం ద్వారా సమానత్వం సాధ్యమవుతుందని తెలిపారు.బాల్య వివాహాలు పిల్లల భవిష్యత్తును దెబ్బతీసే సామాజిక సమస్య అని పేర్కొన్నారు.ఇవి ఆరోగ్య సమస్యలు, విద్యలో అంతరాయం మరియు ఆర్థిక ఇబ్బందులకు దారితీస్తాయని తెలిపారు. చట్టపరంగా బాల్య వివాహాలు నిషేధించబడినవని స్పష్టం చేశారు.కాబట్టి 18 సంవత్సరాల లోపు బాలికల వివాహాలు జరగకుండా సమాజం అప్రమత్తంగా ఉండాలని సూచించారు.బాల్య వివాహాలపై సమాచారం తెలిసిన వెంటనే సంబంధిత అధికారులకు లేదా హెల్ప్‌లైన్ నంబర్ 1098 కు సమాచారం అందించడం ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొన్నారు.భవిష్యత్తులో నర్సింగ్ వృత్తిలో చేరి సమాజానికి సేవ చేయబోయే విద్యార్థినులు తమ వృత్తి జీవితంలో కూడా ఇటువంటి భద్రతా నియమాలను పాటించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా షీ టీమ్ ఇన్‌చార్జ్ ఎస్.ఐ. హైమ గారు, కళాశాల ప్రిన్సిపాల్ సుజాత గారు, అసిస్టెంట్ ప్రొఫెసర్ వనజ గారు, అధ్యాపక బృందం, మంచిర్యాల షీ టీమ్ సిబ్బంది కానిస్టేబుళ్లు సతీష్, జ్యోతి మరియు విద్యార్థినులు పాల్గొన్నారు.

# నాణ్యమైన పశుగ్రాస జొన్న గింజలు రైతులు కొనుగోలు చేసుకోండి

ఇంద్ర ప్రభ పెగడపల్లి ఏప్రిల్ 28 జగిత్యాల జిల్లా పెగడపల్లి మండల పశువైద్యశాలలో పశు గ్రాస జొన్న గింజల బస్తాలు109 రూపాయల రాయితీ దరకే లభిస్తున్నాయి కావాల్సిన రైతులుకొనుగోలు చేసుకోవచ్చని పశు వైద్య అధికారి డాక్టర్ హేమలత తెలిపారు

# కొత్త వాల్య తండాలో ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి పర్యటన:

## రోడ్డు పనులకు శంకుస్థాపన

## తండాల అభివృద్ధి బీఆర్ఎస్ హయాంలోనే సాధ్యం : దుబ్బాక ఎమ్మెల్యే



చేగుంట ఏప్రిల్ 28 (ఇంద్రప్రభ) మెదక్ జిల్లా, దుబ్బాక నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా చేగుంట మండలం కొత్త వాల్య తండాలో చేపట్టనున్న రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా గ్రామంలో ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ.. తండాలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించడమే కాకుండా, వాటిని సర్వతోముఖాభివృద్ధి చేయడమే లక్ష్యంగా తాము పనిచేస్తున్నామని తెలిపారు. శంకుస్థాపన అనంతరం ఎమ్మెల్యే గ్రామస్తులతో ఆత్మీయంగా ముచ్చటించారు. తండాలో నెలకొన్న పలు సమస్యలను ప్రజలు ఆయన దృష్టికి తీసుకురాగా, వాటిని పరిష్కరించాలని అక్కడికక్కడే అధికారులకు సూచించారు. ముఖ్యంగా గ్రామంలో కొనసాగుతున్న డ్రైనేజీ పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే తండాలకు గ్రామ పంచాయతీ హోదా దక్కిందని, అప్పటి నుండి గ్రామీణ ప్రాంతాల పురోగతికి నిరంతరం కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. రోడ్లు, డ్రైనేజీలు, తాగునీరు, విద్యుత్ వంటి మౌలిక వసతుల కల్పన ద్వారానే గ్రామాల రూపురేఖలు మారుతాయని ఆయన అన్నారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకొని పరిష్కరించడమే ప్రజాప్రతినిధుల బాధ్యత అని, తండా అభివృద్ధికి తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, వివిధ శాఖల అధికారులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉపాధి హామీ కూలీలకు

## మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ



ఇంద్ర ప్రభ పెగడపల్లి ఏప్రిల్ 28 జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలంలోని మద్దులపల్లి గ్రామంలో ఉపాధి హామీ కూలీలకు ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని సర్పంచ్ వెల్మ బలరాంరెడ్డి మజ్జిగ ఓఆర్ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేశారు ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున ఉపాధి హామీ కూలీలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు తరచూ నీళ్లు మజ్జిగ తీసుకుంటూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని తెలిపారు ఇట్టి కార్యక్రమంలోఉప సర్పంచ్ పెంటల తిరుపతి పంచాయతీ సెక్రటరీ శ్రీకాంత్ ఏఎన్ఎం లు కేతలక్ష్మి రజిత ఆశవర్కర్లు ఫీల్డ్ అసిస్టెంట్ రజిత తదితరులు పాల్గొన్నారు

# రైతన్నలకు అలర్ట్.. నెల రోజులే గడువు..

## ఆ ఐడీ ఉంటేనే పథకాలు వర్తింపు!



ఆదిలాబాద్ - ఇంద్రప్రభ ప్రతినిధి :ఆధార్ కార్డు మాదిరిగానే ప్రతి రైతుకు 11 అంకెలతో కూడిన ఒక విశిష్ట సంఖ్యను(ఫార్మర్ యూనిక్యూఐడి )కేటాయించేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు వేగవంతం చేసింది.ఇందుకోసం 'ఫార్మర్ రిజిస్ట్రీ'ని అందుబాటులోకి తీసుకువచ్చింది. భూమి ఉన్న ప్రతి రైతు తన భూయాజమాన్య వివరాలను తన గుర్తింపు కార్డుతో అనుసంధానం చేయడం ద్వారా ఈ ఐడీని పొందవచ్చు. 2026-27 ఆర్థిక సంవత్సరం నుండి కేంద్ర ప్రభుత్వం అమలు చేసే కిసాన్ సమ్మాన్ నిధి, ఫసల్ బీమా యోజన, విత్తన, యంత్ర పరికరాల సబ్సిడీ వంటి అన్ని రకాల సంక్షేమ పథకాలు అందాలంటే ఈ యూనిక్ ఐడీ తప్పనిసరి.ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఈ రిజిస్ట్రేషన్ ప్రక్రియ కొనసాగుతోంది. రాష్ట్రంలోని 32 జిల్లాల్లో ఉన్న మొత్తం 73.82 లక్షల మంది రైతుల్లో, ఇప్పటివరకు 48.97 లక్షల మంది (సుమారు 66.34 శాతం) రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకున్నారు. ఈ ప్రక్రియలో 79.54 శాతంతో పెద్దపల్లి జిల్లా రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలవగా, ఖమ్మం జిల్లా రెండో స్థానంలో ఉంది. అయితే, మేడ్చల్ (46.37 శాతం), రంగారెడ్డి (51.60 శాతం) జిల్లాలు ఈ జాబితాలో చివరి స్థానాల్లో నిలిచాయి. ఆదాయపు పన్ను చెల్లించే ఉద్యోగులు మరియు అవగాహన లేని కొందరు చిన్న రైతులు ఈ రిజిస్ట్రేషన్‌పై ఆసక్తి చూపకపోవడమే దీనికి ప్రధాన కారణంగాకనిపిస్తోంది.భవిష్యత్తులో ఎరువుల కొనుగోలు, పంటల అమ్మకాలు మరియు ఇతర ప్రభుత్వ ప్రయోజనాల కోసం కూడా ఈ ఐడీని ప్రామాణికంగా తీసుకునే అవకాశం ఉందని అధికారులు స్పష్టం చేస్తున్నారు. ఈ రిజిస్ట్రేషన్ పూర్తి చేసు కోవడానికి కేవలం నెల రోజులే గడువు ఉన్నందున, రైతులందరూ మీ-సేవ కేంద్రాల ద్వారా లేదా సంబంధిత అధికారుల సహాయంతో త్వరగా రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. లేనిపక్షంలో భవిష్యత్తులో కేంద్ర ప్రభుత్వ పథకాలకు దూరమయ్యే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు.

# రూపాయలు.2 లక్షల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుఅందజేసిన నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి

ఆదిలాబాద్ - ఇంద్రప్రభ ప్రతినిధి :ఉమ్మడి ఆదిలాబాద్ నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండలం ఆలూర్ గ్రామానికి చెందిన క్యాతమ్ పెద్ద పర్వన్నకు అనారోగ్య కారణంగా హైదరాబాద్లోని నిమ్స్ ఆసుపత్రిలోమెరుగైన చికిత్సని మిత్తం రూపాయలు.2 లక్షల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును బీజేఎల్పీ నేత, నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి మంగళవారం సదరు కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈసందర్భంగా ఆ బాధితులు ఎమ్మెల్యేకు ధన్యవాదములు తెలిపారు.



# బాలల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

## జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



పెద్దపల్లి, ఏప్రిల్-28, ఇంద్రప్రభ : బాలల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాలల సంరక్షణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ..... బాలల సంరక్షణలో ప్రతి ఒక్కరి బాధ్యత ఉందని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న మిషన్ వాత్సలయ్, అంగన్వాడీ సేవలు, ప్రీ-ప్రైమరీ విద్య, బాలల సదనాల ద్వారా పిల్లల సమగ్ర అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రతి బాలుడికి నాణ్యమైన విద్య, సముచిత పోషకాహారం, సురక్షిత వాతావరణం పొందే హక్కు ఉందని స్పష్టం చేశారు. ఏ చిన్నారికి అయినా సమస్యలు ఎదురైతే వెంటనే 1098 చైల్డ్ హెల్ప్‌లైన్‌కు సమాచారం ఇవ్వాలని సూచించారు. పెద్దపల్లి జిల్లాలో విద్యా రంగంలో మౌలిక సదుపాయాల అభివృద్ధితో పాటు నాణ్యత పెంపుపై దృష్టి సారిస్తున్నామని తెలిపారు. విద్యార్థుల చదివే సామర్థ్యం, పఠన అవగాహన వంటి సూచికల్లో గణనీయమైన మెరుగుదల నమోదైందన్నారు.అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నపిల్లలకు సమతుల్య పోషకాహారం అందిస్తూ, వారి ఎదుగుదలను నిరంతరం పర్యవేక్షిస్తున్నామని చెప్పారు. ఆర్.బీ.ఎస్.కే కార్యక్రమం ద్వారా పిల్లలకు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తూ, ఏ ఆరోగ్య సమస్య ఉన్నా తక్షణ చికిత్స అందిస్తున్నామని, అవసరమైతే శస్త్రచికిత్సలను కూడా ఉచితంగా నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు.అనంతరం బాల్యవివాహాల రహిత గ్రామంగా ఎంపికైన పెద్దపల్లి మండలం బ్రాహ్మణపల్లి గ్రామ సర్పంచ్ కు జిల్లా కలెక్టర్ సర్టిఫికెట్‌ను అందజేశారు. బాల్యవివాహాల నిర్మూలనలో గ్రామ ప్రజలు చూపిన చైతన్యం అభినందనీయమని కలెక్టర్ ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారి వేణుగోపాల్ రావు,జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కాళిందిని, అదనపు గ్రామీణ అభివృద్ధి అధికారి రవీందర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మే 6న మెగా జాబ్ డ్రైవ్ నిర్వహణ

## జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష



పెద్దపల్లి స్టాఫ్ రిపోర్టర్ , ఏప్రిల్-28, ఇంద్రప్రభ :పెద్దపల్లి జిల్లా యువతకు ఉపాధి అవకాశాలను మరింత విస్తరించేందుకు జిల్లా పరిపాలన యంత్రాంగం, టాస్క్ మరియు డీట్ సంయుక్తంగా మే 6న మెగా జాబ్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ జాబ్ డ్రైవ్‌లో మొత్తం 57 సంస్థలు పాల్గొంటుండగా, సుమారు 1799 ఉద్యోగ అవకాశాలు లభ్యమవుతున్నాయని తెలిపారు. టెలికాం ఢ కమ్యూనికేషన్, కస్టమర్ సపోర్ట్ ఢ బీపీవో , సేల్స్ ఢ మార్కెటింగ్, డిజిటల్ సర్వీసెస్, ఫీల్డ్ ఆపరేషన్స్ వంటి విభిన్న రంగాల్లో ఈ అవకాశాలు లభించనున్నాయని పేర్కొన్నారు. జిల్లాలోని యువతను పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా సిద్ధం చేయడం, వారికి నేరుగా ఉపాధి అవకాశాలు కల్పించడం ప్రధాన లక్ష్యమని కలెక్టర్ తెలిపారు. టాస్క్ మరియు డీట్ ద్వారా ఇప్పటికే శిక్షణ పొందిన పలువురు యువత ఈ తరహా జాబ్ డ్రైవ్‌ల ద్వారా ఉద్యోగాలు సాధించి మంచి స్థాయికి చేరుకున్న విషయం సంతోషకరమని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ఎస్ఎస్సి , ఇంటర్, ఇటిఐ , డిప్లొమా, డిగ్రీ, ఫార్మసీ, ఇంజనీరింగ్, ఎంబీఏ తదితర అర్హత కలిగిన ప్రతి యువకుడు, యువతి ఈ మెగా జాబ్ డ్రైవ్‌ను ఒక మంచి అవకాశంగా తీసుకుని తప్పనిసరిగా పాల్గొనాలని సూచించారు. అభ్యర్థులు తమ రెజ్యూమ్‌లతో హాజరుకావడంతో పాటు, డీట్ పోర్టల్‌లో నమోదు చేసుకుని అప్లై చేయాలని సూచించారు.జిల్లా యువత ఉపాధి పొందడం ద్వారా వారి కుటుంబాల ఆర్థిక స్థితి మెరుగుపడటమే కాకుండా, జిల్లా సమగ్ర అభివృద్ధికి కూడా దోహదపడుతుందని తెలిపారు. ఈ దిశగా జిల్లా పరిపాలన యంత్రాంగం పూర్తి మద్దతు అందిస్తుందని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.

# ఇటిక్యాల హిందూ సమ్మేళన సమితి అధ్యక్షప్రధాన కార్యదర్శులు గా బద్దం మహేందర్ రెడ్డి, బయ్యని అంజి...

ఇంద్ర ప్రభ రాయికల్ ఏప్రిల్ 27 రాయికల్ మండలంలోని ఇటిక్యాల గ్రామంలో గ్రామంలో గల గ్రామ అభివృద్ధి కమిటి, హిందూ బంధువుల అభీష్టం మేరకు వచ్చే నెల-5 న మంగళవారం నిర్వహించాలని నిర్ణయించినట్లు గ్రామ సర్పంచ్ నీరటి శ్రీనివాస్, ఉపసర్పంచ్
నాగిరెడ్డి సాయిరెడ్డి, గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ అనుపురం లింబాద్రిగౌడ్ లు తెలిపారు. ఆదివారం కార్యక్రమ నిర్వహణ గూర్చి సర్పంచ్ నీరటి శ్రీనివాస్ అధ్యక్షతన పంచాయితీ కార్యాలయంలో చర్చ సమావేశం జరిగినది. ఈ సందర్భంగా హిందూ సమ్మేళన ఆధ్యాత్మిక కార్యక్రమ కమిటీ అధ్యక్షులుగా బద్దం మహేందర్ రెడ్డి, ప్రధానకార్యదర్శి బయ్యని అంజి, కోశాధికారిగా చౌడారపు సంతోష్, మహిళాప్రతినిధులు, ఉపాధ్యక్షులు, సంయుక్త కార్యదర్శులు, కార్యనిర్వాహ సభ్యులు, ప్రతినిధులు గా మరో 25 మందితో కమిటీ ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. హిందూ సమ్మేళన ఆధ్యాత్మిక కార్యక్రమంలో గ్రామ ప్రజలు, మహిళామూర్తులు, హిందూ బంధువులు అందరు పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమం లోవార్డు మెంబర్ నేతుల రాజేందర్, విడిసి ఉపాధ్యక్షులు ఓరుగంటి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# రైతులను అష్టకష్టాల పాలు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

- పలు గ్రామాల్లో ప్రారంభానికి నోచుకోని కొనుగోలు కేంద్రాలు
- ప్రారంభమైన కేంద్రాల్లో తూకంలో జాప్యం
- బిజెపి నాయకులు మామిడిపల్లి ప్రసాద్



ఇంద్ర ప్రభ రాయికల్ ఏప్రిల్ 28 తెలంగాణ రాష్ట్రం లో మోసపూరిత వాగ్దానాలు చేసి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను అష్ట కష్టాల పాలు చేస్తుందని బిజెపి నాయకులు మామిడిపల్లి ప్రసాద్ ఓ ప్రకటనలో ఆరోపించారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి రోజులు గడుస్తున్న తూకం వేయడంలో జాప్యం చేస్తున్నారని, ఇంకా కొన్ని గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలు ప్రారంభానికే నోచుకోలేదని వాపోయారు. రైతు సంక్షేమ ప్రభుత్వమని బీరాలు పలికే కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంట అమ్ముకోవడానికి ప్రజా పాలనలో నానా యాతలు పడుతున్నారని వ్యాఖ్యానించారు. రైతు రుణమాఫీ రైతు బీమా రైతు భరోసాలను సక్రమంగా అందించడం లేదని పేర్కొన్నారు. కేంద్రాల్లో ఆరబోసిన వరి ధాన్యం సకాలంలో తూకం వేయకపోవడంతో అకాల వర్షాలు కురిసినట్లయితే రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి కొనుగోలు కేంద్రాల్లో యుద్ధ ప్రాతిపదికన తూకం ప్రారంభించి, రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

# సంకెపల్లి గ్రామం బాధితుల గోస.. ఏళ్లు గడుస్తున్నా అందని పరిహారం! సర్పంచ్ రెడ్డీవేణి పర్శరాము ఆధ్వర్యంలో.... కలెక్టర్ కు వినతి పత్రం



రాజన్నసిరిసిల్ల జిల్లా, ఏప్రిల్ 28,ఇంద్రప్రభ : ప్రభుత్వాలు మారుతున్నా, నాయకులు వాగ్దానాలు చేస్తున్నా... తమ తలరాతలు మాత్రం మారడం లేదని వేములవాడ అర్బన్ మండలం,సంకెపల్లి గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలోని సుమారు 45 ఇళ్లకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న నష్టపరిహారం, అలాగే 18 ఏళ్లు నిండిన యువతులకు అందాల్సిన 2 లక్షల రూపాయల ప్యాకేజీని వెంటనే విడుదల చేయాలని కోరుతూ, గ్రామ సర్పంచ్ రెడ్డవేణి పర్శరాము ఆధ్వర్యంలో.... సోమవారం రోజున జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. గ్రామంలో 45 ఇళ్లకు సంబంధించి నష్టపరిహారం చెల్లిస్తామని గతంలో అధికారులు, రాజకీయ నాయకులు హామీలు ఇచ్చారని, ఇందుకు సంబంధించి అవార్డు ప్రక్రియ కూడా పూర్తయిందని గ్రామస్తులు తెలిపారు. అయితే చాలా రోజులు గడుస్తున్నా, నేటికీ తమ ఖాతాల్లో నగదు జమ కాలేదని వారు వాపోయారు. పరిహారం అందక, ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. తమకు న్యాయం చేయాలని ఇప్పటికే పలుమార్లు స్థానిక ఎమ్మెల్యేను కలిసి మొరపెట్టుకున్నామని, ఆయన కేవలం చేద్దాం,చూద్దాం అంటూ కాలయాపన చేస్తున్నారని గ్రామస్తులు విమర్శించారు. నాయకుల చుట్టూ తిరిగి విసిగిపోయామని, ఇక తమకు జిల్లా కలెక్టరే దిక్కని వారు చెప్పారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ ఈ విషయంలో ప్రత్యేక చొరవ చూపి, పెండింగ్‌లో ఉన్న పరిహారాన్ని తక్షణమే ఇప్పించి, తమకు న్యాయం చేయాలని సంకెపల్లి గ్రామ సర్పంచ్, గ్రామస్తులు డిమాండ్ చేశారు.

# అంబేద్కర్,పూలే ఇంటర్నేషనల్ అవార్డు మరియు గౌరవ డాక్టరేట్ అవార్డు కోసం దరఖాస్తుల ఆహ్వానం డా.కాయితి శంకర్ తెలంగాణ, ఆంధ్ర కో ఆర్డినేటర్



ఇంద్ర ప్రభ రాయికల్ ఏప్రిల్ 26: డాక్టర్ బి ఆర్ అంబేద్కర్,జ్యోతిరావు పూలే మరియు గౌరవ డాక్టరేట్ అవార్డుల కోసం తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రా ల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు లూసియానా యూనివర్సిటీ (అమెరికా) తెలంగాణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రా ల కో ఆర్డినేటర్ డాక్టర్ కాయితి శంకర్ ఆదివారం పత్రిక ప్రకటనలో తెలిపారు వివిధ రంగాలలో విశిష్ట సేవలు అందించిన వారికి సామాజిక సేవలు చేసిన వారికి గౌరవ డాక్టరేట్ అవార్డు మరియు జనరల్ ఇంటర్నేషనల్ అవార్డులు మే 19 వ తేదిన దేశ రాజధాని ఢిల్లీలో అందించనున్నట్లు తెలిపారు దరఖాస్తు చేసుకునే వారు 9491322556 నెంబర్ ను సంప్రదించాలని కోరారు

# జగిత్యాల జిల్లా కేంద్రంలో మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ గారి విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి



ఇంద్ర ప్రభ రాయికల్ ఏప్రిల్ 28 జగిత్యాల జిల్లా కేంద్రంలో మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ గారి విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని అడిషనల్ కలెక్టర్ శ్రీమతి బిఎస్ లతా గారిని కలిసి వినతి పత్రం ఇచ్చిన అంబేద్కర్ సంఘాల నాయకులు ఈ సందర్భంగా దేశ మాజీ ఉప ప్రధాని, సమతావాది బాబు జగ్జీవన్ రామ్ గారి విగ్రహాన్ని జగిత్యాల జిల్లా కేంద్రంలో ప్రతిష్ఠించాలని కోరుతూ వినతి పత్రం సమర్పించారు. ఇప్పటికే ఈ అంశాన్ని జిల్లా కలెక్టర్ గారికి మరియు మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గారికి తెలియజేసినట్లు వారు పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలో తగిన స్థలాన్ని కేటాయించి, బాబు జగ్జీవన్ రామ్ గారి 12 అడుగుల కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని వినతి పత్రంలో కోరారు. ఈ విగ్రహం ద్వారా ఆయన సామాజిక న్యాయం, సమానత్వం కోసం చేసిన కృషిని తదుపరి తరాలకు చాటిచెప్పే అవకాశం ఉంటుందని వారు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘాల జిల్లా నాయకులు బంగారు దీపక్, దాసరి సతీష్ కుమార్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం" కొనుగోలు కేంద్రం ప్రారంభం



ఇంద్ర ప్రభ రాయికల్ ఏప్రిల్ 27 రాయికల్ సింగిల్ విండో ఆధ్వర్యంలో మైతాపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన "వరి ధాన్యం" కొనుగోలు కేంద్రాన్ని గ్రామ సర్పంచ్ శ్రీమతి తలారి నాగమణి ప్రారంభించారు.. ఈ కార్యక్రమం లో ఉప సర్పంచ్ దొంగ ప్రణయ్ రెడ్డి,రాయికల్ సింగిల్ విండో ఇంచార్జి సాయి,సీఈఓ రవి కుమార్,మాజీ ఎంపీటీసీ గోపి రాజరెడ్డి, మాజీ సర్పంచ్ గన్నే రాజరెడ్డి,వార్డ్ సభ్యులు బూస గంగమల్లయ్య లింగంపల్లి లక్ష్మణ్,మాజీ సింగిల్ విండో డైరెక్టర్ కొల్ల నారాయణ, గ్రామ నాయకులు తలారి రాజేష్, దొంగ లింగారెడ్డి, ఎలిపెద్ది లింగారెడ్డి, సూరత్ సింగిల్ విండో అధికారులు జగదీశ్, భూమేష్, ప్రశాంత్ మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు

# ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ

ఇంద్ర ప్రభ పెగడపల్లి ఏప్రిల్ 28 జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలంలోని రాముల పల్లె గ్రామంలోని ఉపాధి హామీ కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేసిన గ్రామ సర్పంచ్ అమెరిశెట్టి లక్ష్మీనారాయణ ఇట్టి కార్యక్రమంలో ఉప సర్పంచ్ మధుకర్ కార్యదర్శి శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు



# గో సంరక్షణ చట్టాన్ని తేవాలి



ఇంద్ర ప్రభ రాయికల్ ఏప్రిల్ 28 రాయికల్ గో సమ్మాన్ అభియాన్ రాయికల్ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ రామకృష్ణ కు వినతి పత్రం సమర్పించారు ఇట్టి సందర్భంగా వారు మాట్లాడుతు తెలంగాణ ప్రజల ఆత్మగా, గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు మూలస్తంభంగా నిలిచిన 'దేశీయ గోవుల జాతి' సంప్రదాయాల నిరంతర ప్రవాహం, మన గొప్ప సాంస్కృతిక వారసత్వ పోషణ ఎల్లప్పుడూ గోవుల సామీప్యంలోనే వర్ధిల్లింది. తెలంగాణ గొప్ప జానపద సంస్కృతి, దాని చారిత్రక పండుగలు, వ్యవసాయ ఆధారిత జీవనవిధానం గోమాత లేకుండా అసాధ్యం.అలాంటి గోమాతలను అన్యాయంగా కళేబరాలకు తరలిస్తూ గో పశుసంపదన తరుదలకు అనేక రకాలుగా కొందరు పనిచేస్తున్నారని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే గో రక్షణ చట్టాన్ని ప్రవేశ పెట్టి చట్టం తేవాలని డిమాండ్ చేసారు ఈ మాజీ సర్పంచ్‌రితురగ రాజారెడ్డి ,సామల సతిష్ ఎనగందుల రమేష్ ,కాయితి గంగాధర్ శంకర్ జి శైలంధర్ తదితరులు పాల్గొన్నారు

# పదవ తరగతి పరీక్షల ఫలితాలు!




రాజన్నసిరిసిల్ల జిల్లా, ఏప్రిల్ 28,ఇంద్రప్రభ : తెలంగాణలోని లక్షలాది మంది విద్యార్థులు ఎంతో ఉత్కంఠతో ఎదురుచూస్తున్న పదో తరగతి పరీక్షా ఫలితాల విడుదలకు ముహూర్తం దాదాపు ఖరారైంది. బుధవారం రోజు మధ్యాహ్నం ఈ ఫలితాలను వెల్లడించేందుకు ప్రభుత్వ పరీక్షల విభాగం అధికారులు సర్వం సిద్ధం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా మార్చి 14న ప్రారంభమైన పదో తరగతి ప్రధాన పరీక్షలు.. ఈ నెల 13వ తేదీతో విజయవంతంగా ముగిశాయి. సుమారు 5.15 లక్షల మంది రెగ్యులర్ విద్యార్థులు ఈ పరీక్షలకు హాజరయ్యారు.పరీక్షలు ముగిసిన వెంటనే, విద్యా శాఖ యుద్ధప్రాతిపదికన మూల్యాంకన ప్రక్రియను చేపట్టింది. ఏప్రిల్ 23వ తేదీ నాటికే జవాబు పత్రాల మూల్యాంకనం పూర్తి కావడంతో.. ఫలితాలను అనుకున్న సమయం కంటే ముందే విడుదల చేయాలని అధికారులు నిర్ణయించారు. వాస్తవానికి మే మొదటి వారంలో ఫలితాలు విడుదల చేయాలని భావించినప్పటికీ, విద్యార్థులపై ఒత్తిడి తగ్గించేందుకు, పై చదువుల ప్రవేశాలకు వీలుగా ఏప్రిల్ 29నే ఫలితాలను విడుదల చేసేందుకు రంగం సిద్ధ మైంది. దీనికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం నుండి కూడా సానుకూల స్పందన లభించినట్లు సమాచారం. ఈ ఏడాది ఫలితాలను రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు కె.కేశవరావు అధికారి కంగా విడుదల చేయనున్నారు. ఇప్పటికే మార్కుల నమోదు, సాంకేతిక తనిఖీలు పూర్తి కావచ్చాయని, విద్యార్థులు తమ ఫలితాలను అధికారిక వెబ్‌సైట్లలో చూసుకునేలా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని విద్యాశాఖ తెలిపింది.

# డ్రగ్స్‌కు బానిసలు కాకుండా యువతను కాపాడుకుందాం వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్



ఇంద్రప్రభ మడి వరంగల్ జిల్లా బ్యూరో చీఫ్ డ్రగ్స్‌కు బానిసలుగా మారకుండా యువతను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై వుందని వరంగల్ పోలీస్ కమిషనర్ అధికారులకు తెలియజేసారు. నెలవారి నేర సమీక్షా సమావేశాన్ని మంగళవారం వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయములోని సమావేశ ప్రాంగణంలో నిర్వహించారు. ఈ సమావేశంలో ముందుగా పోలీస్ కమిషనర్ పరిధిలోని పెండింగ్ కేసులు, నిందితుల అరెస్టు, కేసుల దర్యాప్తు, నేర నియంత్రణ కోసం సంబంధిత పోలీస్ అధికారులు తీసుకుంటున్న చర్యలపై పోలీస్ కమీషనర్ సంబంధిత స్టేషన్ అధికారులను అడిగి తెలుకోవడంతో పాటు, పెండింగ్ కేసుల, కేసుల పురోగతికై తీసుకోవాల్సిన చర్యలపై పోలీస్ కమిషనర్ అధికారులు సూచనలు, సలహాలను అందజేసారు. అనంతరం అధికారులను ఉద్యేశిస్తూ పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ మూగ జీవాల అక్రమ రవాణాపై అధికారులు అప్రమత్తంగా వుండాలని, ముఖ్యంగా ఇతర ప్రాంతాలను వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో రాకుండా అలాగే ఇక్కడి ఇతర ప్రతి ప్రాంతాలకు మూగ జీవాలను తరలించకుండా జాగ్రత్త పడాలని, ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో నిర్ణీత సమాయాల్లో షాపులు మూసి వేసే విధంగా స్టేషన్ అధికారులు తగు చర్యలు తీసుకోవాలని, సమయ పాలన పాటించని షాపుల యజమానులను కేసులను నమోదు చేయడంతో పాటు వారి డిసిపి స్థాయి పోలీస్ అధికారుల ఏదుట బైండోవర్ చేయాల్సి వుంటుందని, అలాగే పెట్రోల్, డిజిల్ కోరతపై తప్పుడు ప్రచారం కారణంగా పెట్రోల్ బంకులకు తరలివస్తున్న రద్దీని దృష్టిలో వుంచుకోని ఎలాంటి శాంతి భద్రత సమస్యలు రాకుండా స్థానిక పోలీసులు ముందస్తూ చర్యలు చేపట్టాలని. మత్తు పదార్థాల నియంత్రణలో భాగంగా ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ముమ్మరంగా విద్యా సంస్థలతో పాటు, గ్రామాల్లో, ప్రధాన కూడళ్ళల్లో మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా విద్యార్థులు, ప్రజలకు అవగాహన కల్పించాలని, ముఖ్యంగా విద్యాసంస్థలకు వంద మీటర్ల పరిధిలోని ఎలాంటి పోగాకు ఉత్పత్తులకు సంబంధించి విక్రయాలు జరగకుండా తగు చర్యలు చర్యలు తీసుకోవాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అధికారులను అదేశించారు. అనంతరం పోలీస్ మత్తు పదార్థాల నియంత్రణతో పాటు, పోక్సో కేసుల్లో నిందితులకు శిక్షలు ఖరారు కావడంలో ను ప్రతిభ కనబరిచిన పోలీస్ అధికారులు, సిబ్బందికి వరంగల్ పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా నగదు రివార్డులతో ప్రశంస పత్రాలను అందుకున్నారు. ఈ సమావేశంలో డిసిపిలు అంకిత్ కుమార్, రాజమహేంద్ర నాయక్, దార కవిత, ట్రైనీ ఐపిఎస్ మనిషా నేహ్రా, అదనపు డిసిపిలు రవి,బాలస్వామి,సురేష్‌కుమార్‌తో పాటు ఏసిపిలు, ఇన్స్‌స్పెక్టర్లు, సబ్-ఇన్స్‌స్పెక్టర్లు పాల్గొన్నారు.

# రాయికల్ మండలంలో ఘనంగా బి. ఆర్.యస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

ఇంద్ర ప్రభ రాయికల్ ఏప్రిల్ 27 బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రాయికల్ మండల బి. ఆర్. యస్ పార్టీ ఆధ్వర్యంలో మండలంలోని అన్ని గ్రామాలలో జెండా ఆవిష్కరణ వేడుకలు ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా మండల పార్టీ అధ్యక్షులు బర్కం మల్లేష్ సింగరావుపేట గ్రామంలో, ప్రధాన కార్యదర్శి కొండపల్కుల రాత్నకర్ రావు అల్లీపూర్ గ్రామంలో పాల్గొన్నారు మరియు వివిధ గ్రామాలలో గ్రామ శాఖ అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొని వేడుకలు ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది..



# ఎల్లమ్మ పట్నాలు

ఇంద్ర ప్రభ రాయికల్ ఏప్రిల్ 28 రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎల్లమ్మ పట్నాలు మరియు బోనాల జాతర మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన బిజెపి రాష్ట్ర నాయకురాలు మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ ఐతీ. బోగ శ్రావణి ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఆకుల మహేష్,సత్యం గౌడ్,శ్రీధర్,రమేష్ రెడ్డి,అంజి,సాయికుమార్,నరేష్, సత్యం,రాజేందర్ మరియు గౌడ కులక్తులు మహిళలు పాల్గొన్నారు.



# పోచమ్మ బోనాలు



ఇంద్ర ప్రభ రాయికల్ ఏప్రిల్ 27రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామంలో ఆదివారం రోజున గౌడ సంఘం ఆధ్వర్యంలో పోచమ్మ బోనాలు అంగరంగ వైభవంగా గౌడ శెట్టి ముత్యంపేట నర్సాగౌడ్ తన బృందం చే ఘనంగా నిర్వహించారు.. మహిళలంతా బోనం వండుకొని నెత్తిపై పెట్టుకుని పురవీధుల గుండా డప్పు చప్పుళ్ల మధ్య ఊరేగుతూ పోచమ్మ అమ్మవారికి తమ పిల్లలను కుటుంబ సభ్యులను చల్లగా చూడాలని మొక్కులను చెల్లించుకున్నారు.. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షులు కార్యవర్గ సభ్యులు, గౌడ సంఘ సభ్యులు, కౌడిన్య యూత్ సభ్యులు, మహిళలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and owned by: BONALA RAMADEVI, Printed at: INDHRA PRABHA Printers, H.No: 5-99, ALGUNOOR, mdl : THIMMAPUR, Dist : KARIMNAGAR,
Published From : 9-9-129/2, Ramnagar, KARIMNAGAR. 505002, (Telangana), APTEL\2011\37901, Editor : BONALA THIRUMAL,Cell: 7386493385, Email : indraprabhaknr@gmail.com,